సాక్షి 24|7

కామారెడ్డి

బుధవారం 30-8-2017

జల కళ..



జిల్లాలోని ప్రాజెక్టులు, చెరువులు జల కళ సంతరించుకుంటు న్నాయి. పోచారం ప్రాజెక్టు పూర్తి స్థాయిలో నిండింది. వరద కొనసా గుతుండడంతో అలుగు పారుతోంది.

- వివరాలు 10లో ▸

సామూహిక సెలవు కోరుతూ కామారెడ్డి ఎంఈవోకు వినతిపత్రం అందజేస్తున్న ఉపాధ్యాయులు (ఫైల్)



ఉమ్మడి జిల్లాలో సీపీఎస్ ఉద్యోగులు	
టీచర్లు	ఇతర ఉద్యోగులు
4,223	3,150

ఘోపీఎస్!

సీపీఎస్‌కు వ్యతిరేకంగా ఆందోళన ఉధృతం


- పాత పెన్షన్ విధానం అమలు కోసం పోరుబాట
- సెప్టెంబర్ 1న ఉపాధ్యాయుల సామూహిక సెలవు
- మద్దతు పలుకుతున్న వివిధ శాఖల ఉద్యోగులు
- జిల్లా వ్యాప్తంగా కొనసాగుతోన్న నిరసనలు

కాంట్రీబ్యూటరీ పెన్షన్ విధానం (సీపీఎస్) రద్దు కోసం ఆందోళన ఉధృతమైంది. ఉపాధ్యాయ, ఉద్యోగ వర్గం పోరుబాటకు సిద్ధమైంది. పాత పెన్షన్ విధానం అమలు చేయాలనే డిమాండ్‌తో ఇప్పటికే నిరసన కార్యక్రమాలు ఊపందు కున్నాయి. ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొచ్చేందుకు ఉపాధ్యాయులు ఆందోళనను తీవ్రం చేశారు. సెప్టెంబర్ 1న సామూహిక సెలవు పెడుతున్నారు. టీచర్ల ఆందోళ నకు వివిధ శాఖల ఉద్యోగులు కూడా మద్దతు ప్రకటించారు. తాము కూడా సామూహిక సెలవు పెడుతున్నట్లు తెలిపారు. ఈ నేపథ్యంలో ఆ రోజు వివిధ శాఖల్లో కార్యకలాపాలు స్తంభించనున్నాయి. ఒకేసారి వేలాదిమంది ఉద్యోగులు సెలవు పెడుతుండడంతో ఈ అంశం జిల్లా వ్యాప్తంగా చర్చనీయాంశమైంది.

- దోమకొండ/కామారెడ్డి

- వివరాలు సీఎస్‌లో ▸

మహిళలు చైతన్యం కావాలె!



కామారెడ్డిలో మహిళలతో మాట్లాడుతున్న మంత్రి జూపల్లి కృష్ణారావు

- మంత్రి జూపల్లి కృష్ణారావు
- ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి
- ఖర్చు తగ్గితే ఆదాయం వచ్చినట్టే కదా
- పిల్లల్ని సర్కారు బడుల్లోనే చదివించండి
- ప్రభుత్వాస్పత్రుల్లో వైద్యం చేయించుకోవాలని హితవు

సాక్షి, కామారెడ్డి: మహిళలు మరింత చైతన్యవంతం కావాలని పంచాయతీరాజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు సూచించారు. మంగళవారం జిల్లాలో పర్యటించిన మంత్రి వివిధ అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభించారు. అనంతరం జిల్లా కేంద్రంలో అధికారులతో సమీక్షించారు. బహిరంగ సభలతో పాటు అధికారుల సమీక్షలో మాట్లాడారు.

- 2లో.. ▸

గొర్ల మృత్యువాత



ఇటీవల దుర్కిలో మృతి చెందిన గొర్రెలు

- చనిపోతున్న సబ్సిడీ గొర్రెలు
- జీవాల తరలింపులో కొన్ని
- అనారోగ్యంతో మరికొన్ని..
- ఆందోళన చెందుతున్న లబ్ధిదారులు

- 2లో ▸

కామారెడ్డి | బుధవారం | ఆగస్టు | 30 | 2017 సాక్షి

గొర్ల మృత్యువాత

బీర్కూర్: సర్కారు సబ్సిడీపై అందిస్తున్న గొర్రెలు మృత్యువాత పడుతున్నాయి. జీవాలను తరలించే క్రమంలో కొన్ని మృతి చెందుతుండగా, లబ్ధిదారుడి చెంతకు చేరిన తర్వాత మరి కొన్ని చనిపోతున్నాయి. సుదూర ప్రాంతాల నుంచి తరలించే క్రమంలో గొర్రెలు అనారోగ్యానికి గురి కావడం, సకాలంలో వైద్యం అందకపోవడంతో అవి మృత్యువాత పడుతున్నాయని లబ్ధిదారులు వాపోతున్నాయి. రవాణా, తదితర కారణాలో జిల్లాలో ఇప్పటివరకు 52 గొర్లు మృతి చెందగా, వందల సంఖ్యలో జీవాలు అనారోగ్యానికి గురయ్యాయి. గొల్ల, కుర్మలు ఆర్థికంగా ఎదగాలనే ప్రభుత్వ లక్ష్యం నీరు గారిపోతుంది.

పరేషాన్‌లో పెంపకం దారులు

గొర్రెల పంపిణీ పథకంలో భాగంగా జిల్లాకు 17,174 యూనిట్లు మంజూరయ్యాయి. ఇందులో తొలి విడతలో 8,640 మంది లబ్ధిదారులకు జీవాలు అందించనున్నారు. ఇప్పటివరకు 3,107 యూనిట్లను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. అయితే, సబ్సిడీ గొర్లను పక్క రాష్ట్రమైన కర్ణాటకలోని హుమ్నాబాద్, బీదర్, మహారాష్ట్రలోని నాందేడ్, పర్భణీల నుంచి తెప్పిస్తున్నారు. ఇదే ఇప్పుడు సమస్యగా మారింది. జీవాల తరలింపులో సరైన చర్యలు తీసుకోకపోవడంతో అవి ప్రయాణంలోనే మృత్యువాత పడుతున్నాయి.

అందుబాటులోకి రాని 1962 సర్వీస్

108 అంబులెన్సు సేవల తరహాలో జీవాలకు సత్వర వైద్యం అందించేందుకు 1962 సర్వీస్‌ను ప్రారంభించనున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. కానీ, సర్వీసు ప్రారంభం కాకపోవడంతో జీవాలకు సత్వర వైద్యం అందడం లేదు.

అధికారికంగా 52 గొర్ల మృత్యువాత

కొనుగోలు చేసిన ప్రాంతం నుంచి లబ్ధిదారుని గ్రామం వరకు సుమారు 150–250 కిలోమీటర్ల వరకు గొర్లను వాహనాల్లో తరలించాల్సి వస్తోంది. అయితే, వాహనాల్లో గొర్లను పరిమితికి మించి ఎక్కిస్తున్నారు. ఇక, వాటికి గంటల తరబడి మేత కాదు కదా కనీసం మంచినీళ్లు కూడా అందించే పరిస్థితి ఉండడం లేదు. దీంతో అవి ఊపిరాడక మృత్యువాత పడున్నాయి. ఈ నెల 23న నస్రుల్లాబాద్ మండలం దుర్కి గ్రామానికి చెందిన ఐదుగురు లబ్ధిదారులకు చెందిన 20 గొర్లు వాహనంలోనే మృతి చెందాయి. రవాణా, రోడ్డ ప్రమాదాల వల్ల ఇప్పటివరకు 52 గొర్లు మృతి చెందినట్లు జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి రమేశ్‌కుమార్ తెలిపారు.





ఇటీవల మృతి చెందిన సబ్సిడీ గొర్రెలు

అందని ఇన్సురెన్సు....

లబ్ధిదారులకు గొర్లను పంపిణీ చేసిన 15 రోజుల్లోపు అవి మృతి చెందితే ఇన్సూరెన్సు క్లెయిమ్ కాదని పశు వైద్యులు పేర్కొంటున్నారు. 15 రోజుల తర్వాత చనిపోతే ఒక్కో గొర్రెకు రూ.5,200 పరిహారం కోసం సిఫార్సు చేస్తామని, ఆ లోపు మృతి చెందిన వాటికి పరిహారం ఇప్పించలేమని చేతులెత్తేస్తున్నారు. దీంతో లబ్ధిదారులు లబోదిబోమంటున్నారు.

అధికారులు వస్తేనే..

ప్రస్తుతం జిల్లాలో జోరుగా వర్షాలు కురుస్తున్నాయి. దీంతో వ్యాధుల బారిన పడిన గొర్లు తేరుకోలేక పోతున్నాయి. అస్వస్థతకు గురైన జీవాలకు సత్వర వైద్యం అందించకుంటే ప్రాణ నష్టం మరింత పెరిగే అవకాశం ఉంది. ఇప్పటికైనా పశుసంవర్ధక శాఖ అధికారులు గొర్ల కొనుగోలుకు కొంత విరామం ఇచ్చి, వెంటనే తిరిగి రావాలని లబ్ధిదారులు కోరుతున్నారు.

అందుబాటులో లేని సిబ్బంది..

ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాన్ని పూర్తి చేయడానికి పశుసంవర్ధక శాఖ అధికారులు పక్క రాష్ట్రాల్లోనే మకాం వేశారు. అక్కడే కొనుగోలు చేసి గొర్లకు ట్యాగ్ వేసి, లబ్ధిదారులకు అందజేస్తున్నారు. స్థానికంగా పశువైద్యులు లేకపోవడంతో అనారోగ్యానికి గురైన జీవాలు చికిత్స అందక మృత్యువాత పడ్తున్నాయి. బీర్కూర్ మండల కేంద్రంలోనే వైద్యం అందక నాలుగు జీవాలు మృతి చెందాయి. అదివారం బీర్కూర్‌కు చెందిన కుర్మ పెద్ద మష్నగొండకు చెందిన ఒక పొట్టేలు, కుర్మ చిన్న మష్నగొండకు చెందిన ఒక గొర్రె చనిపోయాయి. గొర్లు వచ్చి వారం కూడా కాక ముందే గాలికుంటు వ్యాధి బారిన పడుతున్నాయని లబ్ధిదారులు వాపోతున్నారు.

మెరుగైన వైద్యం అందించాలి



ప్రభుత్వం గొల్ల కుర్మ యాదవులకు సబ్సిడీపై అందజేస్తున్న గొర్లు అనారోగ్యానికి గురవుతున్నాయి. సకాలంలో వైద్యం అందక మా గ్రామంలో ఎనిమిది గొర్లు మృతి చెందాయి. జీవాలకు వెంటనే మెరుగైన వైద్యం అందించాలి.

– సాయిగొండ, వీరాపూర్

రెండు గొర్లు మృతి



నాకు ప్రభుత్వం 21 గొర్లు అందజేసింది. వర్షాకాలం కావడంతో పాటు ఇతర ప్రాంతాల నుంచి కొనుగోలు చేసుకుని రావడం వల్ల గొర్లు అనారోగ్యం బారిన పడ్డాయి. మా గ్రామంలో సబ్సిడీపై వచ్చిన 2 పొట్టేల్లు, 2 గొర్లు మృతి చెందాయి. జీవాలకు సరైన వైద్యం అందించాలి.

– సుధాకర్‌యాదవ్, బీర్కూర్

వైద్యం అందిస్తున్నాం..

మండల పశు వైద్యాధికారులు అందుబాటులో లేకున్నా ప్రతి పశు వైద్యశాలలో కాంపౌండర్స్ అందుబాటులో ఉన్నారు. వారు జీవాలకు టీకాలు, డీవార్మింగ్ చేస్తున్నారు. మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేస్తున్నాం.

– రమేశ్‌కుమార్, జిల్లా పశుసంవర్ధకశాఖ అధికారి

వీరాపూర్‌లో సబ్సిడీ గొర్ల మృతి



మృతి చెందిన గొర్లు

బీర్కూర్: మండలంలోని వీరాపూర్ గ్రామంలో గొల్లకుర్మ యాదవులకు సబ్సిడీపై అందజేసిన 8 జీవాలు మృతి చెందాయని లబ్ధిదారులు పేర్కొన్నారు. ఇప్పటికే అనారోగ్యంతో ఐదు గొర్లు మృతి చెందగా, మంగళవారం మరో మూడు జీవాలు మృతి చెందాయని చెప్పారు. సకాలంలో మెరుగైన వైద్యం అందకపోవడంతోశక్కిర్గా అంజవ్వకు చెందిన 3 గొర్లు, సాయిగొండ, మల్లేశ్‌గొండ, బాలేష్‌గొండలకు చెందిన 5 గొర్లు మృత్యువాత పడ్డాయని తెలిపారు.

చనిపోయినవి సబ్సిడీ గొర్రెలు కావు

జిల్లా పశువైద్యాధికారి రమేశ్‌కుమార్

కామారెడ్డి క్రైం(కామారెడ్డి): మద్నూర్‌లో సోమవారం చనిపోయిన గొర్రెలు సబ్సిడీపై అందజేసినవి కావని జిల్లా పశువైద్యాధికారి రమేశ్‌కుమార్ తెలిపారు. మద్నూర్‌లో సోమవారం రెండు సబ్సిడీ గొర్రెలు మృతి చెందాయని కొంత మంది రాస్తారోకో చేసిన ఘటనపై ఆయన మంగళవారం స్పందించారు. మద్నూర్ గ్రామంలో 37 యూనిట్లను పంపిణీ చేశామని, రాస్తారోకో చేసిన వారిలో ఒక్కరు కూడా గొర్రెల యూనిట్లను పొందిన వారు లేరన్నారు. చనిపోయిన గొర్రెలు సైతం సబ్సిడీ గొర్రెలు కావన్నారు. సబ్సిడీ గొర్రెలను కొనుగోలు చేసిన ప్రదేశంలోనే ఇన్సూరెన్స్ ట్యాగ్‌లను వేస్తామని, కానీ చనిపోయిన జీవాలకు ఇన్సూరెన్స్ ట్యాగ్‌లు లేవన్నారు. ప్రభుత్వ పథకాన్ని వక్రీకరించడానికి ఉద్దేశ్యపూర్వకంగానే కొందరు ప్రయత్నిస్తున్నారని అన్నారు. ఆరోగ్యవంతమైన గొర్రెలనే ఇతర రాష్ట్రాల నుంచి కొనుగోలు చేస్తున్నామని స్పష్టం చేశారు. మద్నూర్ మండల గొర్రెల పెంపకందారుల యూనియన్ అధ్యక్షుడు సాయిలు ఇందుకు సంబంధించిన వాంగ్మూలం రాసి ఇచ్చారని పేర్కొన్నారు.

ఫైనాన్స్ వ్యాపారిపై జనహితలో ఫిర్యాదు

కామారెడ్డి క్రైం(కామారెడ్డి): జిల్లా కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయానికి సమీపంలో ఫైనాన్స్, చీటీ వ్యాపారం నిర్వహిస్తున్న ఒకరిపై పట్టణానికి చెందిన వెంకట్ నర్సింహారెడ్డి, విద్యావతి దంపతులు మంగళవారం జనహిత ఫిర్యాదుల కేంద్రంలో ఫిర్యాదు చేశారు. శోభన్‌గౌడ్ అనే వ్యక్తి ఎలాంటి అనుమతి లేకుండా ఫైనాన్స్ నిర్వహిస్తున్నాడని, అందులోనే ప్రతినెలా చీటీ వ్యాపారం చేస్తున్నాడని ఫిర్యాదులో పేర్కొన్నారు. అంతేకాకుండా కొంత మందికి చీటీ సమయం పూర్తయినప్పటికీ డబ్బులు చెల్లించడం లేదని, డబ్బులు అడిగితే బెదిరిస్తున్నారని తెలిపారు. దీనిపై గతంలో పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసినా, ఎలాంటి చర్యలు తీసుకోలేదన్నారు. ఈ విషయంపై సమగ్ర విచారణ జరిపి సదరు ఫైనాన్స్ వ్యాపారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, బాధితులకు న్యాయం చేయాలని కోరారు.

మహిళలు చైతన్యం కావాలె!

- దశాబ్దాల సమస్యలు పరిష్కారం
- పథకాలను పకడ్బందీగా అమలు చేయాలి
- స్వచ్ఛ జిల్లాగా ప్రకటించుకోవాలి
- మంత్రి జూపల్లి కృష్ణారావు

సాక్షి, కామారెడ్డి: 'దగ్గర్లోనే ప్రభుత్వ బడులు ఉండగా, ప్రైవేటు బడులకు పంపుతున్నరు. ఇద్దరు పిల్లల్ని చదివించాలంటే ఏడాదికి యాభై, అరవై వేలు ఖర్చు చేస్తున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివిస్తే ఆ డబ్బులు మిగులుతుంది కదా' అని మంత్రి జూపల్లి కృష్ణారావు పేర్కొన్నారు. జిల్లాలో మంగళవారం పర్యటించిన మంత్రి పలు సభల్లో ప్రసంగించారు. అలాగే, జిల్లాలో జరుగుతున్న అభివృద్ధి పనులపై మంగళవారం కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ఈఎస్ఆర్ గార్డెన్‌లో ఎంపీడీవోలు, ఏపీఎంలు, ఏపీవోలు, పంచాయతీరాజ్ సిబ్బందితో సమీక్షించారు. రూ.వందో, రెండు వందలో పెట్టి పిల్లలకు డిక్షనరీ కొనివ్వరు గని ప్రైవేటు పాఠశాలలకు పంపేందుకు వేలకు వేలు ఖర్చు చేస్తారన్నారు. అట్లనే సర్కారు దవాఖాణాలకు వెళ్లకుండా ప్రైవేటుకు పోయి వేలకు వేలు నష్టపోతున్నరని పేర్కొన్నారు. విద్య, వైద్యం విషయాల్లో ప్రతీ మహిళ చైతన్యం కావాలని, ఖర్చులు తగ్గించుకుంటే ఆర్థికంగా ఎదుగుతారన్నారు.



పాల్గొన్న అధికారులు

దశాబ్దాల సమస్యలు పరిష్కారం..

రాష్ట్రంలో దశాబ్దాలుగా పరిష్కారానికి నోచుకొని సమస్యలు తెలంగాణ సాధించుకున్న తర్వాత సీఎం కేసీఆర్ ఆధ్వర్యంలో పరిష్కారమవుతున్నాయని జూపల్లి పేర్కొన్నారు. ప్రజలు తమ ప్రభుత్వంపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటామని చెప్పారు. ఓడీఎఫ్‌తో పాటు హరితహారంలో మిగతా జిల్లాలతో పోలిస్తే కామారెడ్డి జిల్లా ముందుందన్నారు. ఇంకుడు గుంతల కార్యక్రమంపై ప్రజలకు అవగాహన కల్పించాలని, చుక్కనీరు వృథాగా పోకుండా భూమిలో ఇంకేలా చూడాలని సూచించారు. జిల్లాలో ఉపాధి హామీ పథకం అమలు తీరును సమీక్షించిన మంత్రి జూపల్లి మాచారెడ్డి మండలం ముందుందని తెలిపారు. బాన్సువాడ మండలం వెనుకబడడానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. సంబంధిత ఎంపీడీవో, ఇతర సిబ్బంది తీరుపై మంత్రి అసంతృప్తి వ్యక్తం చేశారు. సంబంధిత సిబ్బందిని రేపటిలోగా సంజాయిషీ కోరాలని కలెక్టర్‌ను ఆదేశించారు. పనులు చేయని వారు, చేయించని వారు ఇకపై జాగ్రత్తగా పనులు చేపట్టాలని సూచించారు. ఉదయం గ్రామాలకు వెళ్లి గ్రామసభలు ఏర్పాటు చేసి, మధ్యాహ్నం కార్యాలయాల పనులకు వెళ్లాలన్నారు.

కామారెడ్డి నియోజకవర్గంలోని పలు సమస్యలను ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్, మంత్రి దృష్టికి తీసుకురాగా, పరిష్కరిస్తామని జూపల్లి హామీ ఇచ్చారు. తన నియోజకవర్గంలోని పలు గ్రామాల రోడ్లకు మరమ్మత్తులు చేయాలని జుక్కల్ ఎమ్మెల్యే హన్మంత్ షిండే కోరగా, చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఎంపీ బీబీపాటిల్, జెడ్పీ చైర్మన్ దఫేదర్ రాజు, కలెక్టర్ సత్యనారాయణ, డీసీఎంఎస్ చైర్మన్ ముజీబొద్దిన్, జేసీ సత్తయ్య, డీఆర్‌డీఏ పీడీ చంద్రమోహన్‌రెడ్డి, డీపీవో రాములు, ఆర్డీవో శ్రీను, మున్సిపల్ చైర్మన్ పిప్పిరి సుష్మ తదితరులు పాల్గొన్నారు.

పాపం పసివాళ్లు..!

- క్షణికావేశంతో తల్లి ఆత్మహత్య
- అత్తింటివారే కారణమని మృతురాలి తల్లి ఫిర్యాదు
- నిందితుల అరెస్టుకు రంగం సిద్ధం!
- ప్రశ్నార్థకంగా పిల్లల ఆలనాపాలన

చిన్న గొడవ నిండు సంసారాన్ని తెగేలా చేసింది. క్షణికావేశం ఓ అబలను ప్రాణం తీసుకునేలా చేసింది. తన కూతురు ప్రాణం పోవడానికి అత్తింటివారి వేధింపులే కారణమని మృతురాలి తల్లి పోలీసులను ఆశ్రయించింది. నిందితులపై కేసు నమోదు చేసిన పోలీసులు వారిని అరెస్టు చేసేందుకు సిద్ధమవుతున్నారు. అదే జరిగితే మృతురాలి కుమారులిద్దరు అనాథలయ్యే పరిస్థితి ఉందన్న ప్రశ్న స్థానికుల్లో వ్యక్తమవుతోంది.


సుమలత కుమారులు

నాగిరెడ్డిపేట(ఎల్లారెడ్డి): భార్యభర్తల మధ్య జరిగిన గొడవతో క్షణికావేశానికి గురైన ఓ వివాహిత ఒంటిపై కిరోసిన్ పోసుకొని ఆత్మహత్యకు పాల్పడింది. తన కూతురు మృతికి అత్తింటివారే కారణమంటూ మృతురాలి తల్లి నాగిరెడ్డిపేట పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. ఈ మేరకు మృతురాలి భర్తతోపాటు అత్త, మామ, మరిది, ఆడపడుచు, మేనమామపై పోలీసులు కేసు నమోదు చేశారు. దీంతో నిందితులను పోలీసులు అరెస్టు చేసే అవకాశం ఉంది. ఫలితంగా మృతురాలి కుమారులిద్దరి ఆలనపాలనా ప్రశ్నార్థకంగా మారనుంది.

చిన్న గొడవే అనర్థానికి కారణం..

మెదక్ జిల్లా పరికిబండకు చెందిన బుర్రి సాయమ్మ తన కూతురు సుమలతను 28 మే, 2011న నాగిరెడ్డిపేట మండలంలోని గోపాల్‌పేటకు చెందిన నాగంపల్లి గోపాల్‌కిచ్చి వివాహం చేసింది. వీరికి ఐదేళ్ల చరణ్‌తేజ, 10నెలల అర్జున్ కుమారులున్నారు. అయితే ఈనెల 27న ఉదయం సుమలత, భర్త గోపాల్ మధ్య గొడవ జరిగింది.

అంతకు మూడు రోజుల క్రితం గోపాల్ సమీప బంధువు చనిపోయారు. దీంతో గోపాల్ బంధువులతోపాటు మృతుడి బంధువులు కూడా గోపాల్ ఇంటికే వచ్చారు. సుమలతను ఉదయాన్నే ఎందుకు నిద్ర లేవలేదని వారించాడు. దీంతో ఆ భార్యభర్తల మధ్య చిన్న వాగ్వాదం జరిగింది. ఆగ్రహానికి గురైన గోపాల్, సుమలతను కొట్టాడు. అనంతరం గోపాల్ పొలానికి వెళ్లాడు. బంధువుల ముందు అవమానించాడన్న మనస్థాపంతో సుమలత అదేరోజు మధ్యాహ్నం ఇంట్లోనే ఒంటిపై కిరోసిన్ పోసుకొని నిప్పంటించుకుంది. తీవ్రంగా గాయపడిన సుమలతను చికిత్స నిమిత్తం మెదక్ ఆస్పత్రికి తరలించగానే ఆమె తుదిశ్వాస విడిచింది.

ఆరుగురిపై ఫిర్యాదు..

సుమలత మృతికి భర్త గోపాల్, అత్త పోచవ్వ, మామ ఎల్లయ్య, మరిది రమేష్, ఆడపడుచు సాయవ్వతోపాటు మేనమామ మల్లేశ్‌లే కారణమని మృతురాలి తల్లి సాయమ్మ పోలీసులకు ఫిర్యాదు చేసింది. దీంతో ఆరుగురిపై సెక్షన్ 498(ఎ), 306కింద కేసు నమోదు చేశారు. ఎల్లారెడ్డి సీఐ సుధాకర్ దీనిపై విచారణ చేపట్టారు. విచారణ పూర్తయిన తర్వాత అత్తింటివారందరినీ పోలీసులు అరెస్ట్ చేస్తే సుమలత కుమారులిద్దరి ఆలనపాలనా ఎవరు చూస్తారనేది ఇప్పుడు ప్రశ్నార్థకంగా మారింది. క్షణికావేశంలో తల్లి చేసిన పనికి అమ్మానాన్నలకు దూరమవ్వాల్సిన దుస్థితి తలెత్తనుందని పలువురు ఆందోళన చెందుతున్నారు.

వివాహిత మృతిపై ఏసీపీ విచారణ

ధర్పల్లి (నిజామాబాద్‌రూరల్): ధర్పల్లి మండలంలోని దుబ్బాకలో సోమవారం తెల్లవారుజామున తాళ్లకడి సింధు అనుమానాస్పద మృతిపై ఏసీపీ ఆనంద్‌కుమార్ మంగళవారం విచారించారు. కాలనీలోని పలువురిని మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. కుటుంబ సభ్యులను ప్రశ్నించారు. మృతి చెందిన గదిలో వస్తువులను పరిశీలించారు. మృతురాలి భర్త ప్రవీణ్‌కు అక్రమ సంబంధంపై విచారించారు. అక్రమ సంబంధంతోనే భార్య సింధు మృతి చెందిందా అనే కోణంలో పలువురిని విచారించారు. ప్రవీణ్‌కు చెందిన పాస్‌పోర్ట్‌ను స్వాధీనం చేసుకున్నారు. ఆయన వెంట డిచ్‌పల్లి సీఐ తిరుపతి, ఎస్‌ఐ సురేశ్ ఉన్నారు.

స్టీరింగ్ తెగి త్రుటిలో తప్పిన ప్రమాదం

జుక్కల్: మండల కేంద్రం నుంచి బిచ్కుంద వెళ్తున్న బస్సు మంగళవారం ప్రమాదానికి గురైంది. బిచ్కుంద– హనేగాం బస్సు ఉదయం 10 గంటలకు బిచ్కుందకు వెళ్తుండగా బస్వాపూర్ కస్తూర్బా విద్యాలయం వద్ద స్టీరింగ్ విరిగి కొద్ది దూరంలో నిలిచింది. డ్రైవర్ చాకచక్యంగా వ్యవహరించడంతో బస్సు రోడ్డు కింది వెళ్లకుండా ఆగిపోయింది. రహదారి విస్తరణ సాగుతుండడంతో బస్సు వేగం కూడా తక్కువగా ఉంది. దీంతో ఎలాంటి ప్రమాదానికి గురికాలేదు. బస్సు వేగంతో పోయి ఉంటే తీవ్ర ప్రమాదం వాటిల్లేదని ప్రయాణికులు వాపోయారు. బస్సు కండిషన్‌లపై సంబంధిత మెకానిక్‌లు పట్టించుకోకపోవడంతో ఈ ప్రమాదాలు జరుగుతున్నాయని డ్రైవర్ వాపోయారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి

నందిపేట(ఆర్మూర్): మండలంలోని కంఠం గ్రామ శివారులో జరిగిన రోడ్డు ప్రమాదంలో అదే గ్రామానికి చెందిన పాస్కల ఆనంద్(23) మృతి చెందాడు. ఎస్‌ఐ జాన్‌రెడ్డి తెలిపిన వివరాలిలా ఉన్నాయి. పాస్కల ఆనంద్ తన తల్లి పాస్కల లక్ష్మిని తీసుకుని గ్రామం నుంచి మండలంలోని అయిలాపూర్ బ్యాంకుకు బైక్‌పై బయలు దేరాడు. బ్యాంకు వద్ద తన తల్లిని దింపి ఇంటికి తిరిగి వెళ్తుండగా కంఠం కమాన్ వద్ద ఎదురుగా వస్తున్న టాటా ఏసీ వాహనం బలంగా ఢీకొట్టింది. దీంతో ఆనంద్ తలకు, చేతులకు తీవ్ర గాయాలయ్యాయి. క్షతగాత్రుడిని జిల్లా ఆస్పత్రికి తరలించే ప్రయత్నించేలోపు మార్గమధ్యలో మృతి చెందాడు. మృతుడి తల్లి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ తెలిపారు.

డీజేను సీజ్ చేసిన సీఐ


పోలీసులు సీజ్ చేసిన డీజే

ఎల్లారెడ్డి: అనుమతి లేకుండా వినియోగిస్తున్న డీజేను సీజ్ చేసినట్లు ఎల్లారెడ్డి సీఐ సుధాకర్ మంగళవారం తెలిపారు. పట్టణ శివారులో నిర్వహిస్తున్న గణేశ్ నిమజ్జన ఉత్సవాల్లో అనుమతి లేకుండా నిర్వహిస్తున్న డీజేను పట్టుకుని సీజ్ చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించినట్లు సీఐ తెలిపారు. నిమజ్జన యాత్రలకు డీజే అనుమతులు లేవని ఎవరైనా డీజేలను వాడితే సీజ్ చేస్తామని అన్నారు.

మిషన్ భగీరథ పనుల్లో క్రేన్ బోల్తా

బాల్కొండ: మండల కేంద్రంలో 44వ జాతీయ రహదారి పక్కన బైపాస్ వద్ద నిర్వహిస్తున్న మిషన్ భగీరథ పనుల్లో పైపును ఎత్తే క్రమంలో క్రేన్ బోల్తా పడింది. ఆపరేటర్ అప్రమత్తమై అందులో నుంచి బయటకు దూకాడు. పక్కన ఎవరూ లేకపోవడంతో ఎలాంటి ప్రమాదం కాలేదు. మిషన్ భగీరథ పనుల్లో రక్షణ లేకుండానే పనులు చేపట్టడంపై ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు.

అడవిపందుల దాడిలో మొక్కజొన్న పంట ధ్వంసం


పంటను పరిశీలిస్తున్న ఏవో యాదగిరి, వీఆర్వో అహ్మద్

గాంధారి (ఎల్లారెడ్డి): మండలంలోని మాధవపల్లి గ్రామ శివారులో సోమవారం రాత్రి మొక్కజొన్న పంటను అడవి పందులు ధ్వంసం చేసినట్లు ఏవో యాదగిరి తెలిపారు. గ్రామానికి చెందిన బాయికాడి రాజేందర్, మధుసూదన్‌రావు మొక్కజొన్న పంటను ధ్వంసం చేశాయన్నారు. అడవి పందుల దాడిలో ధ్వంసమైన మొక్కజొన్న పంటను వీఆర్వో అహ్మద్, బాధిత రైతులతో కలిసి మంగళవారం పరిశీలించామన్నారు. సుమారు ఐదెకరాల మొక్కజొన్న పంట ధ్వంసమైనట్లు గుర్తించామన్నారు.

సోషల్ మీడియాలో నోట్ల రద్దు పుకార్లు



వాట్సాప్‌లో హల్‌చల్ చేస్తున్న బ్రేకింగ్ న్యూస్

రామారెడ్డి(ఎల్లారెడ్డి): పెద్ద నోట్ల రద్దు వ్యవహారం ముగిసినా ప్రజల్లో మాత్రం దీనిపై చర్చ ఆగలేదు. సోషల్ మీడియాను అనుసరిస్తున్న వారి సంఖ్య పెరుగుతూనే ఉంది. ఫేస్‌బుక్, వాట్సాప్ మరింత ప్రాచుర్యం పొందాయి. వీటిలో అనవసర మెసేజ్‌లు సృష్టించి ప్రజలను అయోమయానికి గురి చేస్తున్న పోస్టింగ్‌లు రోజు రోజుకు పెరుగుతున్నాయి. రెండు రోజుల నుంచి వాట్సాప్‌లో రూ.50, 100 నోట్ల ఈరోజు అర్ధరాత్రి రద్దు చేస్తున్నారు.. అంటూ మోదీ ఫొటోతో కూడిన బ్రేకింగ్ న్యూస్ పోస్ట్ చేస్తున్నారు. అయితే గతంలో రద్దు అయిన రూ.500, 1000 నోట్లలోని సున్నాలను తొలగించి తప్పుడు పోస్టింగ్ పెడుతున్నారు. దీంతో ఆందోళనకు గురైన అమాయక ప్రజలు బ్యాంకులకు పరుగులు తీస్తున్నారు. సోషల్ మీడియాలో తప్పుడు పోస్టింగులను పెడుతున్నవారికి పోలీసులు నిఘా పెట్టాలని ప్రజలు కోరుతున్నారు.

పాఠశాలలోని ఆంప్లీఫయర్ చోరీ

పెర్కిట్ (ఆర్మూర్): మండలంలోని కోమన్‌పల్లి జెడ్పీ ఉన్నత పాఠశాల నుంచి గుర్తు తెలియని దుండగులు సోమవారం రాత్రి ఆంప్లీఫయర్‌ను చోరీ చేశారు. ఉదయం పాఠశాలకు చేరుకున్న ఉపాధ్యాయులు పాఠశాల గది తలుపు ధ్వంసం కావడాన్ని గమనించారు. లోపలికి వెళ్లగా రూ.20వేల విలువ గల ఆంప్లీఫయర్ చోరైనట్లు గుర్తించారు. దీంతో ఈ విషయాన్ని ఉపాధ్యాయులు సర్పంచ్ అనురాధకు తెలియజేశారు.

చావుకెళ్లి వచ్చేసరికి ఇల్లు గుల్ల

- సైలాన్‌బాబా కాలనీలో వరుసగా రెండో చోరీ


బీరువాలోని వస్తువులను చిందర వందర చేసిన దృశ్యం

కామారెడ్డి క్రైం: బంధువు చనిపోయారని వెళ్లిన ఓ కుటుంబం ఇల్లును గుల్ల చేశారు దుండగులు. మూడు రోజుల తర్వాత ఇంటికి వచ్చి చూస్తే ఇల్లు గుల్లయిన ఘటన జిల్లా కేంద్రంలో చోటుచేసుకుంది. పట్టణంలోని సైలాన్‌బాబాకాలనీలో ఓ ఇంట్లో మూడురోజుల క్రితం దుండగులు పడి ఇల్లంతా చిందర వందర చేశారు. అదే కాలనీలో మంగళవారం మరో చోరీ ఘటన వెలుగులోకి వచ్చింది. వివరాలు ఇలాఉన్నాయి. ఆటో నడుపుతూ జీవనం సాగించే కాలనీకి చెందిన మహ్మద్ తాహెర్ అతడి కుటుంబ సభ్యులు శనివారం తమ బంధువు చనిపోతే ఇంటికి తాళం వేసి హైదరాబాద్ వెళ్లారు. చావుకెళ్లిన వారు మంగళవారం ఉదయాన్నే ఇంటికి వచ్చారు. ఇంటి తాళం పగులగొట్టి ఉండటాన్ని గుర్తించారు. తాహెర్ అతడి కుమారుడు మరో ఇద్దరు గమనించి పోలీసులకు సమాచారమిచ్చారు. పట్టణ ఎస్‌హెచ్‌వో శ్రీధర్‌కుమార్ సంఘటన స్థలాన్ని పరిశీలించారు. బీరువా తాళాలు పగులగొట్టి ఉన్నాయి. డాగ్ స్క్వాడ్, క్లూస్ టీంలను తెప్పించి విచారించిన అనంతరం వివరాలను వెల్లడిస్తామన్నారు. తొమ్మిది తులాల బంగారం, రూ.85వేల నగదు ఉన్నట్లు తాహెర్ తెలిపాడన్నారు. ఆదివారం రాత్రి ఇదే కాలనీలో వహిద్ అలీ ఇంట్లో చోరీ జరిగింది. రెండు చోరీలు ఒకేరోజు రాత్రి ఉండవచ్చని పోలీసులు అనుమానిస్తున్నారు.

కొడుకును పరాయి దేశానికి సాగనంపి..

రోడ్డు ప్రమాదంలో తల్లి మృతి


గాయపడిన స్వామి

చేగుంట(తూప్రాన్): విధి చిన్నచూపు చూసింది. దుబాయికి వెళ్తున్న కొడుకును విమానం ఎక్కించేందుకు వెళ్లి వస్తూ ఓ తల్లి రోడ్డు ప్రమాదంలో దుర్మరణం పాలైంది. చేగుంట పోలీసులు, మృతురాలి బంధువుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. కామారెడ్డి జిల్లా గుడ్రేటిపల్లికి చెందిన దొండేలు పోచమ్మ కొడుకు శ్రీనివాస్ బతుకుదెరువు కోసం దుబాయికి పయనమయ్యాడు. అతడిని సాగనంపేందుకు సోమవారం రాత్రి కుటుంబీకులు శంషాబాద్ విమానాశ్రయానికి చేరుకున్నారు. మంగళవారం ఉదయం కారులో స్వగ్రామానికి తిరిగి వస్తుండగా చేగుంట మండలం రామంతాపూర్‌వద్దకు రాగానే కారు అదుపు తప్పి బోల్తాపడింది. దీంతో పోచమ్మ(60)అక్కడికక్కడే చనిపోగా, శ్రీను భార్య మల్లవ్వ, పిల్లలు సుమన్, సుప్రియ, బంధువు రాజయ్య, డ్రైవర్ స్వామి గాయపడ్డారు. పోలీసులు వెంటనే అక్కడకు చేరుకుని క్షతగాత్రులను స్థానిక ఆస్పత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్‌ఐ సత్యనారాయణ తెలిపారు.

వాతావరణం

రానున్న 24 గంటల్లో గుజరాత్, కొంకణ్, ముంబైలల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయి. ఉత్తరాఖండ్, కేరళ, కర్ణాటక, ఒడిశా, తూర్పు రాజస్తాన్, ఈశాన్య రాష్ట్రాల్లో ఓ మోస్తరు వర్షపాతం నమోదవుతుంది. దక్షిణ తమిళనాడు, జమ్మూ కశ్మీర్ వాయవ్య ప్రాంతం మినహా దేశంలోని మిగిలిన ప్రాంతాల్లో అక్కడక్కడ చెదురుమదురు వర్షాలు కురుస్తాయి.

గుంటూరు / నిజామాబాద్ వాతావరణం

గరిష్టం కనిష్టం

32.2°/24.6° 28.9°/23.9°

జాతీయం

నగరం	గరిష్ట	కనిష్ట
ఢిల్లీ	35.4	27.0
కోల్‌కతా	32.8	25.6
బెంగళూరు	26.6	20.6
ముంబై	28.2	24.1
చెన్నై	33.8	25.7

పట్టణ వాతావరణం

పట్టణం/జిల్లా	గరిష్ట/కనిష్ట	పట్టణం/జిల్లా	గరిష్ట/కనిష్ట
కర్నూలు	33.7/24.3	రాజమండ్రి	30.9/25.5
ఒంగోలు	33.7/24.3	తాడేపల్లిగూడెం	30.9/25.5
అనంతపురం	33.6/24.7	వరంగల్	30.7/24.5
చిత్తూరు	33.5/25.4	కరీంనగర్	30.6/24.8
తిరుపతి	33.5/25.4	శ్రీకాకుళం	30.5/25.0
నెల్లూరు	33.4/25.0	విజయనగరం	30.5/25.0
కడప	33.2/25.0	ఆదిలాబాద్	30.1/22.1
విజయవాడ	33.0/24.5	విశాఖపట్నం	29.7/24.4
గుంటూరు	32.2/24.6	హైదరాబాద్	29.0/22.1
నల్లగొండ	31.6/23.6	రంగారెడ్డి	29.0/22.1
ఖమ్మం	31.6/21.0	నిజామాబాద్	28.9/23.9
కాకినాడ	31.1/25.0	మెదక్	28.8/21.2
ఏలూరు	30.9/25.5	మహబూబ్‌నగర్	28.7/22.1

బుల్లితెర W

సాక్షి SAKSHI TV


ఉ. 07.00 గంటల నుండి ప్రతి గంటకు సాక్షి న్యూస్ బులెటిన్

ఉ.06.30 నిరీక్షణ
ఉ.07.00 న్యూస్ 360
ఉ.07.30 కేఎస్‌ఆర్ లైవ్ షో
ఉ.08.30 రీజనల్ న్యూస్
ఉ.09.30 మ్యాగజీన్ స్టోరీ
ఉ.10.00 సాక్షి న్యూస్
ఉ.10.30 స్క్రీన్‌ప్లే
మ.02.30 న్యూస్ ఫీచర్
సా.04.30 మార్గం
సా.05.00 స్పీడ్ న్యూస్
సా.05.30 ఉర్దూ న్యూస్
రా.07.30 పొలిటికల్ కారిడార్
రా.08.00 ఫోర్త్ ఎస్టేట్
రా.09.00 న్యూస్ 360
రా.09.30 మ్యాగజీన్ స్టోరీ
రా.10.30 స్క్రీన్‌ప్లే
రా.11.30 న్యూస్ ఫీచర్


టీవీలో ఈరోజు సినిమాలు




జెమిని మూవీస్
ఉ.09.30 కథ
మ.12.00 నాయకుడు
మ.03.00 అమ్మాయి బాగుంది
సా.06.00 నీ స్నేహం
రా.09.00 ఆటాడిస్తా



మూవీస్ నౌ
ఉ.06.15 ఇన్‌టు ద స్టార్మ్
ఉ.08.00 మిస్టర్ నైస్ గై
ఉ.09.50 స్పిసిస్
మ.01.40 డై అనదర్ డే
రా.09.00 వాల్-ఈ




హెచ్‌బీవో
ఉ.07.43 ఎక్స్ ఎక్స్ ఎక్స్
ఉ.11.28 షావోలిన్ సాసర్
మ.03.10 సూసైడ్ స్క్వాడ్
సా.05.15 ద హ్యాంగోవర్-3
రా.09.00 మంకీ ట్రబుల్



సోనీ పిక్స్
ఉ.06.00 స్పైడర్ మ్యాన్
ఉ.08.24 మెన్ ఇన్ బ్లాక్ 3
ఉ.10.35 ద మమ్మీ రిటర్న్స్
సా.05.56 వార్‌క్రాఫ్ట్
రా.11.00 వోల్ఫ్ టొటెమ్



మా మూవీస్
ఉ.07.00 నా బంగారు తల్లి
ఉ.09.00 ఒకటో నంబర్ కుర్రోడు
మ.12.00 రాజేశ్వరి కల్యాణం
మ.03.00 రౌద్రం
సా.05.00 విల్లా



జీ యాక్షన్
ఉ.07.07 స్టైల్
ఉ.11.08 ఇన్సాఫ్
మ.02.04 శివమ్
రా.08.00 ప్లాట్‌ఫామ్
రా.11.05 ఇన్సానియత్

స్టేజ్ డెకరేటర్స్

నిజామాబాద్

పేరు	ఫోన్ నెంబర్
ఆరాధ్య ఈవెంట్స్	90593 66663
బంధన్	94401 40091
బాలాజీ	99488 77791
భారత్ ఫ్లవర్	97041 17574
సతీష్ ఫ్లవర్	77025 79631
4ఎస్	84988 78818
దేవీ	98493 27556
ఇందూర్	98484 72247
ఏక్తా	99482 76856
ఫేమస్	98492 35928
గంగా	98489 09343
జావిద్	98486 66576
కళా	94407 93322
కేజీఎన్	98486 11029
కుష్బు	92469 14240
మానస	99484 80451
గౌస్ ఫ్లవర్	98482 58987
మెగా	92461 11116
మెగా కిశోర్	98859 59837
మిలాన్	94400 07860
ఎంఎన్	98664 23262
ముస్తఫా ఫ్లవర్	90003 03786
నిమిషాంబా	97040 29825
ఎన్ఆర్	97000 75552
నవరంగ్	96761 57835
న్యూ రాయల్	99631 30494
నూతన్	80961 89994
ప్రభాకర్	98490 59327
రాయల్	98491 05715
సద్గురు	99894 63136
సాయితేజ	99124 08197
సాయికృప	97057 54228
సరోజ్ ఈవెంట్స్	94405 33293
సోఫియన్ ఫ్లవర్	84639 95145
శ్రీ ఫ్యాషన్	99856 06327
శ్రీ వాణి	95535 55953
శ్రీజ	94400 20148
శ్రీ సాయి వెంకటేశ్వర	90305 86009
తేజస్విని	99631 30494
తుబా	98492 45931
వెంకటేశ్వర	99496 85430
విజయలక్ష్మి	96033 37111
వైష్ణవి	90593 04148

ఆర్మూర్

రిత్వేజ్ ఫ్లవర్	94402 26622
యాదగిరి	99483 98466
రమేశ్, డెకరేటర్స్	99852 64151
రాజు	90105 45113
తిరుమలేశ్	96660 15456
తుకారం	99120 34511
ధర్మేందర్	98491 86223

కామారెడ్డి

విపుల్	98855 87982
అమ్మమ్మ	91544 22245
శ్రీ సాయి	99494 54172
కల్చర్	95050 00207
హనుమాన్	86863 91010

ఎల్లారెడ్డి

శ్రీనివాస్	99496 85440
గోపాల్	98492 92415
ఇస్మాయిల్	94403 50784
హఫీజ్	97041 18644

వ్యవసాయ సమాచారం

నిజామాబాద్ జిల్లా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్లు, కార్యదర్శుల ఫోన్ నెంబర్లు

వర్ని	గంగారాం	94405 73575
కోటగిరి	ఎస్.శంకర్	93900 67906
కమ్మర్‌పల్లి	డి.నర్సయ్య	98488 83046
వేల్పూర్	పుట్ట లలిత	96426 70750
బోధన్	ముంతాజ్‌బేగం	99899 75195
ఆర్మూర్	వై.కవిత	98480 56210

కార్యదర్శులు

నిజామాబాద్	కె.సంగయ్య	73307 33218
బోధన్	ఎం.సాయిబాబా	73307 33240
వర్ని,కోటగిరి	ఎస్.మధుకర్	73307 33243
ఆర్మూర్, వేల్పూర్, కమ్మర్‌పల్లి	కె.పూర్యా	73307 33245

నిజామాబాద్ జిల్లా హార్టికల్చర్, సెరికల్చర్ అధికారులు

సునందారాణి	డీడీ	83744 49878

క్లస్టర్ లెవల్ అధికారులు

బోధన్	పండరి	83744 49353
ఆర్మూర్	మహిపాల్	83744 49868
నిజామాబాద్	రవీందర్	98666 47855
భీమ్‌గల్	సంధ్యారాణి	83744 49352
డిచ్‌పల్లి	సలీమ్	83744 49876

మార్క్‌ఫెడ్ కామారెడ్డి, నిజామాబాద్ జిల్లాల మేనేజర్

చంద్రశేఖర్ 76809 48064

ఆయిల్‌ఫెడ్ కామారెడ్డి, నిజామాబాద్ జిల్లాల మేనేజర్

సునిల్ 98665 50055

మండల్ లెవల్ ఆఫీసర్స్

విద్యాసాగర్	ఆర్మూర్, బాల్కొండ, మెండోర, ముప్కాల్	83744 49867
శశిరాజ్	భీమ్‌గల్, వేల్పూర్, సిరికొండ	83744 49865
సునీల్	మోర్తాడ్, కమ్మర్‌పల్లి, ఏర్గట్ల	83744 49358
స్నేహ	డిచ్‌పల్లి, మోపాల్, నిజామాబాద్ రూరల్	83744 49360
సుధీర్‌రాజ్	జక్రాన్‌పల్లి, నందిపేట్	83744 49862
వెంకటేష్	ఇందల్వాయి, ధర్పల్లి	83744 49357
సునీత	బోధన్, ఎడపల్లి	83744 49869
అనిల్	నవీపేట్, రెంజల్, మాక్లూర్	83744 49356

నజీర్, వ్యవసాయాధికారి, వర్ని	88866 13142
స్వర్ణలత, ఏఈవో, వర్ని	73964 32521
వ్యవసాయ పరిశోధన కేంద్రం అధిపతి, రుద్రూర్	98482 68672
కృషి విజ్ఞాన కేంద్రం కోఆర్డినేటర్, రుద్రూర్	99896 23830

ఫర్టిలైజర్ సెంటర్లు

రైతు సేవా, పోతంగల్	99481 15706
మన గ్రోమోర్ సెంటర్, కోటగిరి	83744 48693
జనతా ఫర్టిలైజర్, కోటగిరి	93947 02059
గణేశ్ ఫెస్టిసైడ్, కోటగిరి	94922 07121
కల్పన ఫెస్టిసైడ్, కల్లూరు	99638 61338
లక్ష్మినర్సింహ, కోటగిరి	99637 11066
రవీందర్, ఏవో, కోటగిరి	72888 94565
ఉమా, ఏఈవో, కోటగిరి	80196 12988

తిరుమల సమాచారం

తిరుమలలో మంగళవారం భక్తుల రద్దీ తగ్గింది. దర్శనం కోసం భక్తులు వేచి ఉండే వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లో 8 కంపార్టుమెంట్లు నిండాయి.

సాయింత్రం 6 గంటలకు అందిన సమాచారం :

గదుల వివరాలు:

ఉచిత గదులు	–	3 ఖాళీ ఉన్నాయి
రూ.50 గదులు	–	7 ఖాళీ ఉన్నాయి
రూ.100 గదులు	–	25 ఖాళీ ఉన్నాయి
రూ.500 గదులు	–	10 ఖాళీ ఉన్నాయి

సేవలు

సహస్రదీపాలంకరణ సేవ	–	250 ఖాళీ ఉన్నాయి
వసంతోత్సవం	–	200ఖాళీ ఉన్నాయి
ఆర్జిత బ్రహ్మోత్సవం	–	230 ఖాళీ ఉన్నాయి

బుధవారం ప్రత్యేక సేవ : సహస్రకలశాభిషేకం



బాసర ఆలయ సమాచారం

బాసర : అన్నదానం రోజు 12.30 గంటలకు ప్రారంభం

శ్రీసరస్వతీ అమ్మవారి ఆలయంలో నిత్యపూజలు..

దర్శన వేళలు

ఉదయం : 04.00 దేవాలయం తెరుచుట, 07.30 గం॥ వరకు శ్రీ అమ్మవారి అభిషేకం, అలంకరణ, హారతి, ప్రసాదాల వితరణ 07.30–12.30గం వరకు సర్వదర్శనం

మధ్యాహ్నం: 12గం॥–12,30 గ॥ వరకు నివేదన హారతి, 12.30 నుండి 2 వరకు ద్వారబంధనం, 2 గంటల నుంచి 6 గంటల వరకు సర్వదర్శన, ఇతర పూజలు

సాయంత్రం : 6.30నుంచి ప్రదోషపూజ, 10.30 గంటలకు మహా– హారతి తీర్థప్రసాదం, ద్వారబంధనం, ఇతర పూజలు


అమ్మవారి ఆలయంలో ముఖ్య పండుగలు

శ్రీవ్యాసపౌర్ణమి–దసరా నవరాత్రోత్సవాలు

శ్రీ వసంత పంచమి – మహాశివరాత్రి

ఫోన్ నంబర్లు ....

గదుల కొరకు	08752–255503
ఈవో కార్యాలయం	255550
కార్యనిర్వహణాధికారి	255903
రైల్వేస్టేషన్	255504
పోలీస్ స్టేషన్	255120
వైశ్యసత్రం	255521
బ్రాహ్మణ సత్రం	255522



భవిష్యం

మేషం: ముఖ్యమైన కార్యక్రమాలు ముందుకు సాగవు. ధనవ్యయం. ముఖ్య నిర్ణయాలలో మార్పులు. ఆలయాలు సందర్శిస్తారు. వృత్తి, వ్యాపారాలు నిరుత్సాహవంతంగా ఉంటాయి.

వృషభం: పరిస్థితులు అనుకూలిస్తాయి. సంఘంలో గౌరవం. ఆధ్యాత్మిక చింతన. వ్యవహారాలలో విజయం. వ్యాపారాలు ఊపందుకుంటాయి. ఉద్యోగులకు ఉన్నతహోదాలు.



మిథునం: కొత్త వ్యక్తుల పరిచయం. శుభవార్తలు. ఆర్థికాభివృద్ధి. పాత సంఘటనలు గుర్తుకు తెచ్చుకుంటారు. విద్యావకాశాలు. వృత్తి, వ్యాపారాలలో కొత్త ఆశలు.

కర్కాటకం: ఎంత శ్రమ పడ్డా ఫలితం కనిపించదు. భూవివాదాలు. ఆలోచనలు నిలకడగా ఉండవు. ఆధ్యాత్మిక చింతన. అనారోగ్య సూచనలు. వ్యాపార, ఉద్యోగాలలో గందరగోళ పరిస్థితి.

సింహం: పనుల్లో జాప్యం. ఆర్థిక ఇబ్బందులు. దూరప్రయాణాలు. ఆలయాలు సందర్శిస్తారు. బంధువర్గంతో అకారణ వైరం. వ్యాపార, ఉద్యోగాలలో చిక్కులు.

కన్య: అనుకున్న పనులు విజయవంతంగా సాగుతాయి. ఆర్థిక ప్రగతి. వస్తులాభాలు. చిన్ననాటి స్నేహితుల కలయిక. విందువినోదాలు. వృత్తి, వ్యాపారాలు సాఫీగా సాగుతాయి.

తుల: కొత్త రుణాలు చేస్తారు. ఆలోచనలు నిలకడగా ఉండవు. బంధుమిత్రులతో విభేదాలు. ఆరోగ్యభంగం. వ్యాపారాలు నిరాశ కలిగిస్తాయి. ఉద్యోగులకు అదనపు పనిభారం.

వృశ్చికం: కుటుంబంలో శుభకార్యాలు. రాబడి ఆశాజనకంగా ఉంటుంది. సన్నిహితులతో ఉత్సాహంగా గడుపుతారు. కొన్ని వివాదాల నుంచి బయటపడతారు. వృత్తి, వ్యాపారాలలో అనుకూలత.

ధనుస్సు: ఆదాయం అంతగా కనిపించదు. ఆస్తి వివాదాలు. ఆకస్మిక ప్రయాణాలు. అనారోగ్యం. వ్యాపార విస్తరణ యత్నాలు మందగిస్తాయి. ఉద్యోగులకు శ్రమాధిక్యం.

మకరం: నూతన కార్యక్రమాలకు శ్రీకారం. శుభవార్తలు. ఆర్థిక పరిస్థితి మెరుగుపడుతుంది. ఆహ్వానాలు అందుతాయి. ముఖ్య నిర్ణయాలు. వృత్తి, వ్యాపారాలలో పురోగతి.

కుంభం: చిన్ననాటి సంఘటనలు గుర్తుకు వస్తాయి. సభలు, సమావేశాలలో పాల్గొంటారు. పాత బాకీలు వసూలవుతాయి. వ్యాపారాలు, ఉద్యోగాలు సంతృప్తినిస్తాయి.

మీనం: రుణాలు చేస్తారు. ఆకస్మిక ప్రయాణాలు. ఆరోగ్య, కుటుంబసమస్యలు. వ్యయప్రయాసలు. మిత్రుల నుంచి ఒత్తిడులు. వృత్తి, వ్యాపారాలు సాదాసీదాగా ఉంటాయి.

– సింహంభట్ల సుబ్బారావు





కామారెడ్డి రూరల్ : కామారెడ్డి మండలం క్యాంసంపల్లి గ్రామంలో ఎస్‌సి కాలనీలో అంగన్ వాడీ సెంటర్ వద్ద వాటర్ ట్యాంక్ శిథిలావస్థకు చేరింది. పెచ్చులూడి ప్రమాదకరంగా మారింది. పక్కనే ఉన్న అంగన్‌వాడీ కేంద్రం ఉండడంతో ఎప్పుడు కూలుతుందోనని భయాందోళనకు గురవుతున్నారు.

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సాప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నెంబర్ : 94942 60200

లోకనాయకుడా పూజలివిగో..

నియోజకవర్గంలో గణనాథుడికి విశేషంగా పూజలు జరుగుతున్నాయి. అన్ని మండపాల వద్ద నిర్వాహకులు అన్నదానాలు చేశారు. భక్తితో పూజలు చేశారు. మండపాలను అందంగా అలంకరించారు.



పట్టణంలో వినాయకుడి వద్ద పూజలు చేస్తున్న మహిళలు



రామేశ్వర్‌పల్లిలో చైతన్య యూత్ క్లబ్ ఆధ్వర్యంలో అన్నదానం



దోమకొండలో మండపం వద్ద అన్నదానం



భిక్కనూరులో మినీ ఫ్రెండ్స్ యూత్ క్లబ్ గణనాథుడు



వివేకానంద కాలనీలో కొలువుదీరిన వినాయకుడు



రాంమందిర్ రోడ్‌లోని దుర్గాసేవాసదన్ ఆధ్వర్యంలో..



హనుమాన్ మందిర్ రోడ్‌లో సామూహిక కుంకుమార్చనలు



యువజన సమాఖ్య గణేశ్ మండపం వద్ద అన్నదానం

న్యూస్ బాక్స్

టెన్త్, ఇంటర్‌లో అడ్మిషన్లకు దరఖాస్తుల ఆహ్వానం

దోమకొండ: ఓపెన్ పదవ, తరగతి ఇంటర్‌లో అడ్మిషన్ కోసం దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు మండలంలోని ముత్యంపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాల పరీక్షల విభాగం కోఆర్డినేటర్ రాంచంద్రం తెలిపారు. ఆసక్తిగల విద్యార్థులు వచ్చేనెల 9వ తేదీన వరకు దరఖాస్తులను అందించాలని కోరారు. మరిన్ని వివరాలకు సెల్‌నెంబర్ 9441250915, 9949701543 సంప్రదించాలని ఆయన కోరారు.

ఘనంగా తెలుగు భాషా దినోత్సవం



కామారెడ్డి రూరల్ : లయన్స్‌క్లబ్ వివేకానంద ఆధ్వర్యంలో కామారెడ్డి మండలం దేవునిపల్లి ఉన్నత పాఠశాలలో మంగళవారం తెలుగుభాష దినోత్సవం, క్రీడా దినోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షుడు కైలాస్ సంతోష్‌కుమార్ మాట్లాడుతూ గిడుగి రామ్మూర్తి జయంతిని తెలుగుభాషాగా నిర్వహిస్తారని విద్యార్థులకు మాతృభాష ద్వారా విద్యాబోధన ఆవశ్యకతను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం ఆనంద్‌రావు, ఉపాధ్యాయులు గోవర్ధన్, రాజులు తదితరులు పాల్గొన్నారు.

టీ-మాస్ సభను జయప్రదం చేయాలి



కామారెడ్డి క్రైం: జిల్లా కేంద్రంలోని పార్శిరాములు కల్యాణ మండపంలో సెప్టెంబర్ 10న జరుగనున్న టీ-మాస్ మహాసభను జయప్రదం చేయాలని టీ-మాస్ జిల్లా కన్వీనర్ మోతీరాంనాయక్ పిలుపునిచ్చారు. కామారెడ్డి మున్సిపల్ కార్యాలయం ఆవరణలో సభ గోడప్రతులను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో 286 సంఘాలతో టీ-మాస్ ఫోరం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రజా సంఘాల ప్రతినిధులు అనసూయ, గణేష్, భాగయ్య, రాజలింగం, సాయికుమార్, దత్తాత్రి, చంద్ర, సిద్ధిరాములు, మందశ్రీనివాస్, సత్తయ్య ఉన్నారు.

మరిన్ని జోన్ వార్తలు 12వ పేజీలో

మంత్రికి వినతుల వెల్లువ



మంత్రి జూపల్లికి వినతిపత్రం అందజేస్తున్న ప్రభుత్వవిప్

కామారెడ్డి రూరల్: రాష్ట్ర పంచాయతీరాజ్‌శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావుకు పలువురు కామారెడ్డిలో మంగళవారం వినతిపత్రాలు అందజేశారు. నియోజకవర్గ పరిధిలో 3 బ్రిడ్జీల నిర్మాణంకోసం 9 కోట్లు, సీసీ రోడ్ల నిర్మాణం కోసం 10 కోట్లు, 5 బీటీ రోడ్ల నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని వినతి పత్రం అందజేశారు. నిధులు లేక ఉత్సవ విగ్రహాలుగా మారామని ఎంపీటీసీల ఫోరం రాష్ట్ర కార్యదర్శి నిమ్మ విజయ్‌కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో ఎంపీటీసీలు వినతి పత్రం అందజేశారు. గ్రామ పంచాయతీలకు రావాల్సిన టీడీ, ఎస్‌ఎఫ్‌సి నిధులను విడుదల చేయాలని కోరుతూ జిల్లా సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు నిట్టు వెంకట్‌రావు ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. బ్యాంక్ మిత్రలుగా పనిచేసే తమను తమను సెర్ఫ్ ఉద్యోగులుగా గుర్తించి ఉద్యోగ భద్రత కల్పించాలని కోరుతూ బ్యాంక్ మిత్రలు వినతి పత్రం అందజేశారు. గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో పనిచేస్తున్న కారోబార్‌లు, వాటర్‌మెన్‌లు, స్వీపర్లు, ఎలక్ట్రీషియన్‌ల కు ఉద్యోగ భద్రత కల్పించాలని, బిల్ కలెక్టర్‌లకు 15 వేలు, ఇతర సిబ్బందికి 10,500 కనీస వేతనం ప్రభుత్వ గ్రాంటు ద్వారా ఇప్పించాలని కోరుతూ కారోబార్లు శ్రీనివాస్, జగదీ ష్, దుర్గాగౌడ్‌లు వినతి పత్రం అందజేశారు.

భిక్కనూరులో..

భిక్కనూరు: భిక్కనూరు సర్పంచ్ నర్సింహారెడ్డి మండల కేంద్రంలో రూ.50 లక్షల సిమెంట్ రోడ్లను నిర్మించాలని విన్నవించారు. గ్రామపంచాయితీ కార్మిక సంఘం మండల అధ్యక్షుడు నాగభూషణం పంచాయతీ పారిశుధ్య కార్మికుల వేతనాలను పెంచాలని విన్నవించారు. మ్యాదరి మహేంద్ర సంఘం సభ్యులు హరితహారం పథకంలో వెదురు మొక్కలను పెంచాలని మంత్రిని కోరారు. అలాగే కంప్యూటర్ ఆపరేటర్లు కూడా తమను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని మంత్రిని కోరారు.

నిరాశపర్చిన మంత్రి..

భిక్కనూరు మండల కేంద్రంతో పాటు పలు గ్రామాలకు అవసరమైన సిమెంట్ రోడ్లకు, పాఠశాల భవనాలకు పంచాయితీరాజ్ శాఖ ద్వారా నిధులను పంచాయితీరాజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు మంజూరు చేస్తాడని ఆశించిన నేతలకు నిరాశే మిగిలింది. పలువురు మంత్రికి అభివృద్ధి పనుల కోసం నిధులు మంజూరు చేయాలని కోరగా ఉపాధి హామీ పథకాన్ని వందశాతం పూర్తి చేసి అభివృద్ధి చేసుకోవాలని సూచించడం నిరాశకలిగించింది.

లోకల్ వాయిస్

రెవెన్యూ ఉద్యోగులకు పెన్షన్ ఇవ్వాలి



సీపీఎస్ సెప్టెంబర్ 1 2004 నుంచి అమల్లో కి వచ్చింది. రెవెన్యూశాఖలో పనిచేస్తున్న సిబ్బందికి సీపీఎస్‌ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్నే అమలు చేయాలి. రెవెన్యూశాఖలో అనేక మంది నాల్గో తరగతి సిబ్బంది 2005లో నియమించబడ్డారు. వీరందరికి సీపీఎస్‌తో పెన్షన్ లేకుండా పోతుంది. కామారెడ్డి రెవెన్యూ డివిజన్‌లో సదాశివనగర్, తాడ్వాయి, దోమకొండ మండలాల్లో ఖాళీగా ఉన్న అటెండర్ పోస్టులను భర్తీ చే యాలి. రెవెన్యూ శాఖను వ్యవసాయశాఖ లో కలుపవద్దు.

– ముదాం శంకర్, నాల్గో తరగతి ఉద్యోగుల సంఘం డివిజన్ అధ్యక్షుడు

31న రేషన్ బియ్యం వేలం

సిరికొండ(నిజామాబాద్ రూరల్): మండల కేంద్రంలోని తహసీల్ కార్యాలయం వద్ద ఈనెల 31న రేషన్ బియ్యాన్ని వేలం వేయనున్నట్లు తహసీల్దార్ ఎల్.వీర్‌సింగ్ తెలిపారు. సిరికొండలో కొన్ని రోజుల కిందట అక్రమంగా నిల్వ ఉంచిన 20 క్వింటాళ్ల 70 కిలోల బియ్యాన్ని స్వాధీనం చేసుకుని హుస్సేన్‌నగర్ వద్ద గల రైస్‌మిల్లులో భద్రపర్చినట్లు తెలిపారు. వేలం పాటలో పాల్గొనే వారు బియ్యాన్ని పరిశీలించుకోవాలని తెలిపారు. గురువారం ఉదయం 11 గంటలకు వేలం పాట ప్రారంభమవుతుందని తహసీల్దార్ తెలిపారు.

క్రీడలతోనే ఆనందం

- కలెక్టర్ సత్యనారాయణ
- ఉమ్మడి జిల్లాస్థాయి ఇంటర్ కళాశాలల క్రీడలు ప్రారంభం

కామారెడ్డి క్రైం(కామారెడ్డి): క్రీడలతోనే మనిషికి ఆరోగ్యం, ఆనందం లభిస్తుందని కలెక్టర్ సత్యనారాయణ అన్నారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో మంగళవారం ప్రారంభమైన ఉమ్మడి జిల్లాస్థాయి ఇంటర్ కళాశాలల క్రీడా పోటీలను కలెక్టర్ ప్రారంభించారు. మనసు ప్రశాంతంగా ఉండాలన్నా, శారీరకంగా ఆరోగ్యంగా ఉండాలన్నా క్రీడలతోనే సాధ్యమవుతుందన్నారు. చదువుల్లో బిజీగా ఉంటూ క్రీడలను దూరం పెట్టవద్దన్నారు. నేటి కాలంలో ఎంతో మంది చిన్నచిన్న విషయాలకే తీవ్రమైన ఒత్తిడి లోనవుతూ ఆత్మహత్యలు చేసుకుంటున్నారని కలెక్టర్ పేర్కొన్నారు. ఒత్తిడిని అధిగమించడానికి అసలైన మార్గం క్రీడలేనన్నారు. కామారెడ్డి ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానం అభివృద్ధికి మరిన్ని నిధులు కేటాయించి ప్రోత్సాహిస్తామని కలెక్టర్ పేర్కొన్నారు.

క్రీడలతోనే క్రమశిక్షణ..

క్రీడలతోనే విద్యార్థుల్లో క్రమశిక్షణ పెంపొందుతుందని ఎస్‌పి శ్వేతారెడ్డి అన్నారు. ఆరోగ్యవంతమైన జీవితం, చురుకుగా ఉండడం క్రీడాకారులకే సాధ్యపడుతుందన్నారు. అప్పుడే శరీరం, మన స్సు ఏకాగ్రతతో ఉంటాయన్నారు. ప్రతి ఒక్కరూ ఏదో ఒక క్రీడలో భాగస్వామ్యం కావాలని సూచించారు. గెలుపోటములను క్రీడా స్ఫూర్తితో తీసుకోవాలన్నారు.

మూడు రోజుల పాటు పోటీలు..



మాట్లాడుతున్న కలెక్టర్ సత్యనారాయణ

కామారెడ్డిలో మంగళవారం ప్రారంభమైన ఉమ్మడి జిల్లాస్థాయి ఇంటర్ కళాశాలల పోటీలు ఈనెల 31 వరకు జరుగనున్నాయి. వాలీబాల్, కబడ్డీ, ఖోఖో పోటీలు అండర్–19, అండర్ –17 విభాగాల్లో బాలబాలికలకు నిర్వహించనున్నారు. ఉమ్మడి జిల్లాల నుంచి వాలీబాల్ పోటీలకు గాను 52 జట్లు బాలుర విభాగంలో, 34 జట్లు బాలికల విభాగంలో పోటీ పడనున్నాయి. కబడ్డీలో 53 బాలుర జట్లు, 43 బాలికల జట్లు, ఖోఖోలో 49 బాలుర జట్లు, 38 బాలికల జట్లు తలపడనున్నాయి. మంగళవారం వాలీబాల్ పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లాల ఇంటర్ విద్యాధికారి ఒడ్డెన్న, నోడల్ ఆఫీసర్ నాగరాజు, మై విలేజ్ మోడల్ విలేజ్ ఫౌండర్ బాల్‌రాజ్‌గౌడ్, సాందీపని కళాశాల డైరెక్టర్ బాలాజీరావు, కళాశాల ప్రిన్సిపాల్ షేక్ సలామ్, జూనియర్ లెక్చరర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు దామోదర్‌రెడ్డి, ప్రిన్సిపాల్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు రవికుమార్, పీడీ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

100 శాతం ఉత్తీర్ణత సాధించాలి

ఆర్‌జేడీ సుహాసిని



సమావేశంలో మాట్లాడుతున్న సుహాసిని

బోధన్ టౌన్ (బోధన్): గతేడాది వచ్చిన ఉత్తీర్ణత కంటే ఈ సంవత్సరం 100 శాతం ఉత్తీర్ణతను సాధించడానికి ప్రతీ అధ్యాపకులు కృషి చేయాలని ఇంటర్మీడియట్ రిజినల్ జాయింట్ డైరెక్టర్ సుహాసిని సూచించారు. పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అధ్యాపకులుతో మంగళవారం నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆమె మాట్లాడారు. కళాశాల ఉత్తీర్ణత స్థాయిని బట్టి విద్యార్థుల సంఖ్య పెరుగుతుందని, విద్యార్థుల సంఖ్య ప్రతీఏటా పెరగాలంటే నాణ్యమైన బోధన అవసరమన్నారు. కళాశాలలోఅన్ని గ్రూపుల విద్యార్థులను గ్రూపులవారిగా విభజించి చదివించాలని పేర్కొన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 1,116 మంది విద్యార్థులు చేరారంటే ప్రభుత్వ కళాశాలలపై ఉన్న నమ్మకంతోనే అని వివరించారు. ఆ నమ్మకాన్ని పెంచాల్సిన అవసరం ప్రతీ అధ్యాపకుడిపై ఉందన్నారు. మార్చి నెలలో వచ్చిన ఉత్తీర్ణత శాతం మాత్రమే పరిగణలోకి వస్తుందని అడ్వాన్స్ సప్లమెంటరీలో వచ్చిన రిజల్ట్ పరిగణలోకి రాదన్నారు. ప్రవేట్‌కు దీటుగా విద్యాబోధన జరగాలని ఆదేశించారు. అనంతరం కళాశాల ఆవరణలో మొక్కలు నాటారు. సమావేశంలో డీఐఈవో ఒడ్డెన్న, మధుమాలంచ ప్రిన్సిపల్ లత, అధ్యాపకులు ఉన్నారు.

అడవి అలుగు స్వాధీనం





అలుగును స్వాధీనం చేసుకుంటున్న అధికారులు, (ఇన్‌సెట్) లభ్యమైన అలుగు

మాచారెడ్డి(కామారెడ్డి): మాచారెడ్డి మండల కేంద్రంలో గ్రామస్తులు సోమవారం రాత్రి అడవి అలుగును స్వాధీనం చేసుకుని మంగళవారం అటవీశాఖ అధికారులకు అప్పగించారు. మాచారెడ్డి మండల కేంద్రంలోని మసీదు సమీపంలో అక్కడ ఉన్న యువకులకు అడవి అలుగు కనిపించడంతో వారు గ్రామంలోని జీవవైవిధ్య యాజమాన్య కమిటీ చైర్మన్, గ్రామ సర్పంచ్ సరస్వతి, కమిటీ సభ్యుడు అస్లాంకు సమాచారం అందించారు. వీరితోపాటు గ్రామస్తులు అడవి అలుగును ఓ బాక్సులో బంధించి అటవీశాఖ అధికారులు సురేశ్, బద్రి, శంకరప్ప వెళ్లి అడవి అలుగును స్వాధీనం చేసుకుని పోచారం అభయారణ్యంలో వదిలివేశారు.

విద్యార్థులు క్రీడల్లో రాణించాలి

వర్సిటీ సమాచారం



ధ్యాన్‌చంద్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న అత్తర్ సుల్తానా

తెయూ(డిచ్‌పల్లి): విద్యార్థులు చదువుతోపాటు క్రీడా పోటీల్లో రాణించాలని తెలంగాణ యూనివర్సిటీ అర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ప్రిన్సిపల్ అత్తర్ సుల్తానా అన్నారు. మంగళవారం కళాశాల సెమినార్ హాల్‌లో జాతీయ క్రీడా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో ముఖ్య అతిథిగా హా జరైన ప్రిన్సిపల్ మాట్లాడుతూ తాను హైస్కూల్ స్థాయిలో బాలికల జట్టులో కబడ్డీ ఆడానని గుర్తు చేసుకున్నారు. గౌరవ అ తిథిగా హాజరైన టూటా అధ్యక్షుడు మామిడాల ప్రవీణ్ మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి క్రీడల్లో ముందంజలో ఉండాలన్నారు. స్పోర్ట్స్ అండ్ గేమ్స్ డైరెక్టర్ ఎండీజమీల్ అహ్మద్ మాట్లాడు తూ త్వరలోనే యూనివర్సిటీ స్థాయి కబడ్డీ(పురుషులు, మహిళలు) క్రీడా పోటీలను నిర్వహిస్తామని తెలిపారు. ముందుగా హాకీ మాంత్రికుడు ధ్యాన్‌చంద్ చిత్రపటానికి పూలమాల వేసి ని వాళులర్పించారు. అధ్యాపకులు అరుణ, మూసా ఖురేషీ, సంప త్, బాలకిషన్, రాజయ్య, సుజాత, లలిత, సోని పాల్గొన్నారు.

ఇంటర్ యూనివర్సిటీ పోటీల్లో విద్యార్థి ప్రతిభ

దోమకొండ(కామారెడ్డి): హైదరాబాద్‌లో ఇటీవల జరిగిన ఆల్ ఇండియా ఇంటర్ యూనివర్సిటీ నేషనల్ గేమ్స్‌లో దోమకొండకు చెందిన శ్రీధర్ ఆర్చరీలో ప్రతిభ కనబర్చినట్లు కోచ్ ప్రతాప్‌దాస్ మంగళవారం తెలిపారు. ఈ సందర్భంగా తెలంగాణ యూనివర్సిటీలో శ్రీధర్‌ను సన్మానించారని పేర్కొన్నారు.

ప్రవీణాబాయికి మదర్ థెరిస్సా అవార్డు

తెలంగాణ యూనివర్సిటీ ఎన్‌ఎస్‌ఎస్ కో ఆర్డినేటర్ డాక్టర్ ప్రవీణాబాయికి తెలంగాణ సిటిజెన్ కౌన్సిల్ వారిచే మదర్ థెరిస్సా మెమోరియల్ అవార్డ్ లభించింది. ఆగస్ట్ 27న హైదరాబాద్‌లో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో ఆమెకు ఈ అవార్డు అందజేశారు. మంగళవారం తెయూ వీసీ ప్రొఫెసర్ పి.సాంబయ్య తన ఛాంబర్‌లో అవార్డు గ్రహీత ప్రవీణాబాయిని ప్రత్యేకంగా అభినందించారు.

పిల్లల ఆరోగ్యాన్ని రక్షించాలి: సరోజిని రాణా



తల్లిదండ్రుల సమావేశంలో మాట్లాడుతున్న సరోజిని రాణా

రెంజల్(బోధన్): తల్లిదండ్రులు తమ పిల్లల ఆరోగ్యాన్ని సంరక్షించాలని యూనిసెఫ్ రా ష్ట్ర పరిశీలకురాలు సరోజినిరాణా అన్నారు. మండలంలోని కందకుర్తి, నీలా గ్రామాల్లోని ఉర్దూ మీడియం పాఠశాలలో మంగళవారం విద్యార్థుల తల్లిదండ్రులకు నిర్వహించిన సమావేశంలో ఆమె మా ట్లాడారు. ప్రభుత్వం ఒక్కో టీకాపై రూ.4 వేలు ఖర్చు చేసి పిల్లలకు సంక్రమించే తట్టు, రూబెల్లా వ్యాధుల నిర్మూలనకు కృషి చేస్తుందన్నారు. ఉత్తరప్రదేశ్‌కు చెందిన తాను ఇక్కడికి వచ్చి అ వగాహన క ల్పించాల్సిన అవసరం లేదన్నారు. కానీ పిల్లల క్షేమం కోసం వచ్చానన్నారు. గ్రామంలో 9 నెలల నుంచి 15ఏళ్ల పిల్లలు 1350 మంది ఉండగా ఇప్పటి వరకు 145 మంది మాత్రమే ఎంఆర్ వ్యాక్సిన్ వే యించుకునడంపై ఆందోళన వ్యక్తం చేశారు. సమావేశంలో ఎంపీపీ మోబిన్‌ఖాన్, ఎంఈవో గణేశ్‌రావ్, సర్పంచ్ యాదవరావ్ పాల్గొన్నారు.

జోరుగా విద్యుత్ సంస్థ ఎన్నికల ప్రచారం



సభలో మాట్లాడుతున్న శ్రీధర్

నిజామాబాద్ సిటీ(నిజామాబాద్ అర్బన్): విద్యుత్ సంస్థలో ఎన్నికల ప్రచారం జోరుగా సాగుతోంది. మంగళవారం ఖిల్లా పవర్‌హౌస్ వద్ద నిజామాబాద్ ఐఎన్‌టీయూసీ 327 రీజినల్ కార్యవర్గం నిర్వహించిన బహిరంగ సభలో రాష్ట్ర ఎలక్ట్రిసిటీ ఎంప్లాయీస్ యూనియన్ ప్రధాన కార్యదర్శి శ్రీధర్ మాట్లాడుతూ విద్యుత్ సంస్థలో పని చేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులను రెగ్యులరైజ్ చేయించడానికి పోరాడుతామన్నారు. సమావేశంలో కంపెనీ అధ్యక్ష, కార్యదర్శులు శ్రీనివాస్‌రావు, రాజిరెడ్డి, ఐఎన్‌టీయూసీ జిల్లా అధ్యక్షుడు వెంకటేశ్వర్లు, జిల్లా కార్యదర్శి గంగాధర్, జిల్లా అధ్యక్షుడు ఎండీ జకీరా, నాయకులు పాల్గొన్నారు.

నేడు 'డయల్ యువర్ ఆర్‌ఎం'

సుభాష్‌నగర్(నిజామాబాద్ అర్బన్): రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ నిజామాబాద్ రీజియన్ కార్యాలయంలో బుధవారం మధ్యాహ్నం 12 నుంచి ఒంటిగంట వరకు డయల్ యువర్ రీజినల్ మేనేజర్ ప్రోగ్రాంను నిర్వహిస్తున్నట్లు ఆర్‌ఎం ఖుస్రోద్దీన్ ఖాన్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రయాణికులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని, తమ సమస్యలు, సూచనలను తెలియజేయాలని కోరారు. ప్రయాణికులు 99592–26026 నంబర్‌కు ఫోన్ చేయాలని ఆయన పేర్కొన్నారు.

అలుగెల్లిన చెరువులు

ఆనందంలో ఆయకట్టు రైతులు

నిజాంసాగర్(జుక్కల్): పదిహేను రోజులుగా కురుస్తున్న జోరువానలకు చెరువులు, కుంటలు నిండుకుండలుగా మారి అలుగెల్లాయి. అలుగులు పారుతుండటంతో ఆయకట్టు రైతుల్లో ఆనందం వెల్లివిరిసింది. ఎత్తిపోతలతో పాటు వ్యవసాయ బోరుబావులు, చెరువులు, కుంటల కింద ఖరీఫ్, రబీ పంటలకు సాగునీటి ధీమా నెలకొంది.

బాన్సువాడ రెవెన్యూ డివిజన్ పరిధిలోని బాన్సువాడ, బీర్కూర్, నస్రూర్లాబాద్, బిచ్కుంద, జుక్కల్, మద్నూర్, పెద్దకొడప్‌గల్, మద్నూర్, పిట్లం, నిజాంసాగర్ మండలాల్లో అన్నిచోట్లా వర్షాలు కురిశాయి. జుక్కల్ నియోజకవర్గంలో 548 చెరువులు, కుంటలు ఉన్నాయి. ఆయా గ్రామాల్లోని అన్ని చెరువులు, కుంటలు దాదాపు నిండాయి. ముఖ్యంగా నిజాంసాగర్, పిట్లం, బాన్సువాడ, బీర్కూర్, నస్రూర్లాబాద్ మండలాల్లోని వరిసాగు విస్తీర్ణం అధికంగా ఉంది. ఆయా ప్రాంతాల్లో రైతులు సాగు చేసిన వరి పంటలకు వర్షాలు భరోసానిచ్చాయి. మద్నూర్, బిచ్కుంద, జుక్కల్, మండలాల్లోని ఆరుతడి పంటలను ఆదుకున్నాయి. సింగూరు నీటి కోసం ఎదిరిచూస్తున్న రైతులకు వరుణుడు కరుణించడంతో పాటు సింగితం రిజర్వాయర్ అన్నపూర్ణలా ఆదుకుంది. దాంతో ఆయకట్టు వేల ఎకరాల్లో సాగు చేస్తున్న పంటలు గట్టెక్కుతాయని రైతులు ధీమాగా ఉన్నారు.


మహమ్మద్‌నగర్ కొత్తచెరువు మత్తడి నుంచి పొర్లుతున్న నీరు

భారీ వర్షాలు కురిశాయి



వారం రోజుల నుంచి భారీ వర్షాలు కురవడంతో ఆయకట్టు పంటలకు జీవం పోశాయి. వర్షా లు విస్తారంగా కురవడంతో ఆయకట్టు కిందసాగు చేసిన పంటలు గట్టెక్కుతా యి. సింగితం రిజార్వాయర్ పంటలను ఆదుకుంది.

– రౌతు విఠల్, ఆయకట్టుదారు, తున్కిపల్లి

చెరువులు నిండాయి



కోటి ఆశలతో పంటలు సాగు చేశాం. చెరువులు, కుంటలు అలుగెల్లడంతో పంటలు చేతికందుతాయన్న ధీమా ఉంది.

–షేక్. గౌస్, రైతు శేర్‌ఖాన్‌పల్లి

క్రీడల్లో ముందుండాలి


రన్నింగ్ పోటీలో పాల్గొన్న విద్యార్థులు

కామారెడ్డి క్రైం(కామారెడ్డి): చదువుతో పాటు విద్యార్థులు క్రీడల్లోనూ ముందంజలో ఉండాలని డీఈవో మధన్‌మోహన అన్నారు. హాకీ లెజెండ్ మేజర్ ధ్యాన్‌చంద్ జయంతి సందర్భంగా జాతీయ క్రీడా దినోత్సవాన్ని మంగళవారం జిల్లా కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఇందిరాగాంధీ స్టేడియంలో ఒక్కరోజు జిల్లాస్థాయి పాఠశాలల క్రీడా పోటీలు ఏర్పాటు చేశారు. అథ్లెటిక్స్‌లో భాగంగా రన్నింగ్ 100 మీటర్లు, 200 మీటర్లు, షార్ట్ పుట్, లాంగ్‌జంప్, డిస్కస్ త్రో విభాగాల్లో 300 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. హాకీ విభాగంలో 16 జట్లు పోటీ పడ్డాయి. క్రీడాపోటీల అనంతరం బహుమతి ప్రదానోత్సవ కార్యక్రమంలో డీఈవో మాట్లాడారు. అనంతరం విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో జిల్లా యువజన, క్రీడల అధికారి దామోదర్‌రెడ్డి, అథ్లెటిక్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు ఎం.జైపాల్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు షేర్ల రమేశ్, కార్యదర్శి అనిల్‌కుమార్, కోశాధికారి శ్రీనివాస్, జాయింట్ సెక్రటరీ ఎండీ బాబా, ప్రతినిధులు బి.సాయిలు, దివ్య, జిల్లా నోడల్ అధికారి మనోహర్, స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ జిల్లా కార్యదర్శి వెంకటేశ్, తదితరులు పాల్గొన్నారు.

ప్రతిభ చూపిన విద్యార్థినులు

నాగిరెడ్డిపేట(ఎల్లారెడ్డి) : నాగిరెడ్డిపేట కస్తూర్బా పాఠశాలకు చెందిన లత(పదో తరగతి)అండర్–17 విభాగం 100మీటర్ల పరుగు పందెంతో పాటు లాంగ్‌జంప్‌లో ప్రథమస్థానంలో నిలిచింది. ఇదే పాఠశాలకు చెందిన స్రవంతి(తొమ్మిదో తరగతి) అండర్–14 విభాగం 100మీటర్ల పరుగుపందెంతోపాటు షాట్‌పుట్‌లో ప్రథమస్థానంలో నిలిచింది. వీరితో పాటు నాగిరెడ్డిపేట మండలం గోపాల్‌పేట హైస్కూల్‌కు చెందిన పదో తరగతి విద్యార్థిని నందిని అండర్–17విభాగం షాట్‌పుట్‌లో ప్రథమ స్థానంలో, డిస్కస్ త్రో ద్వితీయ బహుమతిని సాధించారు. విద్యార్థినులను ఉపాధ్యాయులు అభినందించారు.

ధర్నాకు తరలి రావాలి

తాడ్వాయి(ఎల్లారెడ్డి): కామారెడ్డి జిల్లా కేంద్రంలో సెప్టెంబర్ 1న పీఆర్‌టీయూ ఆధ్వర్యంలో నిర్వహించే ధర్నా కార్యక్రమానికి భారీ సంఖ్యలో తరలి రావాలని పీఆర్‌టీయూ అసోసియేట్ జిల్లా అధ్యక్షుడు సంగారెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వం సీపీఎస్ విధనాన్ని రద్దు చేసి పాత పద్ధతిని ప్రవేశ పెట్టే వరకు ధర్నా కార్యక్రమాన్ని చేపడుతామన్నారు. అన్ని మండలాలకు చెందిన ఉపాధ్యాయులు, ప్రభుత్వ ఉద్యోగులు తరలి రావాలని పీఆర్‌టీయూ నాయకులు రాంచంద్రారెడ్డి, కృష్ణమోహన్‌చారి కోరారు.

‘నిధుల కోసం ప్రతిపాదనలు’

నాగిరెడ్డిపేట(ఎల్లారెడ్డి): నాగిరెడ్డిపేట మడలంలోని పోచారం ప్రాజెక్టు అభివృద్ధికి నెల రోజుల క్రితం డ్రిప్ కింద రూ.24 కోట్లతో కేంద్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపినట్లు ఇరిగేషన్ ఈఈ బన్సిలాల్ పేర్కొన్నారు. పోచారం ప్రాజెక్టును మంగళవారం ఆయన పరిశీలించారు. దీంతోపాటు ప్రాజెక్టుకు సంబంధించిన వివరాలను ఎల్లారెడ్డి డీఈఈ వెంకటేశ్వర్లును అడిగి ఆయన తెలుసుకున్నారు. ప్రాజెక్టులో పూడికతీతకు రూ.4కోట్లు అవసరమని ప్రతిపాదనల్లో పేర్కొన్నామని ఆయన చెప్పారు. ప్రాజెక్టుకు సంబంధించి రోడ్ల ఏర్పాటు, ప్రాజెక్టు అలుగుపై రెయిలింగ్, శిథిలావస్థకు చేరిన అతిథిగృహానికి మరమ్మత్తులు, గతంలో తెగిపోయిన వంతెన పునరుద్ధరణ పనులతోపాటు కట్ట వెడల్పు పనులకు నిధులు అవసరమని పేర్కొంటూ ప్రతిపాదనలు పంపామన్నారు. మీషన్ కాకతీయ–3 కింద జిల్లాలో 185 చెరువుల్లో పనులు చేసేందుకు రూ.76 కోట్లు మంజూరు చేశారన్నారు. దీనిలో గాంధారి మండలంలోని గుర్జుల్ చెరువు, తాడ్వాయి మండల కేంద్రంలోని చెరువులో పనులు ప్రారంభం కాలేదని ఆయన చెప్పారు. మీషన్ కాకతీయ–2 కింద రూ.122 కోట్లతో 368 చెరువులు మంజూరుకాగా ఇప్పటివరకు 196 చెరువుల్లో మాత్రమే పనులు పూర్తయ్యాయన్నారు. మిషన్ కాకతీయ–2కు సంబంధించిన చెరువుల్లో సెప్టెంబర్ నెలాఖరు, మీషన్ కాకతీయ–3కు సంబంధించిన చెరువుల్లో ఈ యేడు డిసెంబర్ నెలాఖరులోగా పనులు పూర్తి చేసేందుకు గడువు ఉందన్నారు.

విద్యార్థినుల సంఖ్య పెంచాలి

దోమకొండ:

కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాల్లో విద్యార్థినుల సంఖ్య పెంచాలని జిల్లా విద్యాధికారి మధన్‌మోహన్ అన్నారు. మంగళవారం ఆయన మండలంలోని సీతారంపల్లి గ్రామంలో కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థులు, ఉపాధ్యాయుల సంఖ్యను పరిశీలించారు. పాఠశాలలో 170 మంది విద్యార్థినులు ఉన్నారని కచ్చితంగా ప్రతి పాఠశాలలో 200 మంది విద్యార్థినులు ఉండేలా చూడాలని కోరారు. మెనూ ప్రకారం భోజనం అందించాలని వారికి సూచించారు. ‘ప్రతి రోజు కోడిగుడ్లు, అరటిపండ్లు అందిస్తున్నారా’ అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. వచ్చేనెలలో పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెంచేలా చూడాలన్నారు. పదో తరగతి విద్యార్థినులపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. వందశాతం ఉత్తీర్ణత వచ్చేలా ఇప్పటి నుంచే కృషి చేయాలని కోరారు. పాఠశాలలో తాగునీటి సమస్య ఉందని సిబ్బంది ఆయన దృష్టికి తీసుకువచ్చారు. ఆయన వెంట మండల విద్యాధికారి సంజీవ్‌రెడ్డి, కస్తూర్బా విద్యాలయం ఉపాధ్యాయులు లక్ష్మి, వీణ, ఆస్మాబేగం, ప్రత్యుష, సంధ్య తదితరులు ఉన్నారు.


విద్యార్థినులతో మాట్లాడుతున్న డీఈవో మధన్‌మోహన్

‘సెలవు’కు మద్దతు ఇవ్వాలి

కామారెడ్డి క్రైం(కామారెడ్డి): సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ సెప్టెంబర్ 1న చేపడుతున్న సామూహిక సెలవు కార్యక్రమానికి ఉద్యోగులు, ఉపాధ్యాయులు మద్దతు ఇవ్వాలని పీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షుడు దామోదర్‌రెడ్డి కోరారు. జిల్లా కేంద్రంలో మంగళవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సీపీఎస్ విధానం సెప్టెంబర్ 1, 2004 నుంచి అమల్లోకి వచ్చిందన్నారు. ఆ రోజునే సీపీఎస్ విధానానికి వ్యతిరేకంగా నిరసనలు తెలిపేందుకు సామూహిక సెలవు చేపడుతున్నామన్నారు. పీఆర్‌టీయూ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు గోవర్ధన్, జిల్లా కార్యదర్శి కుశాల్, ఉపాధ్యక్షుడు వీరేందర్‌గౌడ్, మండల అధ్యక్షుడు సురేష్, కార్యదర్శి రమణ, గణపతి తదితరులు పాల్గొన్నారు.

పీఆర్‌టీయూ మద్దతు

బాన్సువాడ టౌన్: వచ్చే నెల 1న తలపెట్టిన సామూహిక సెలవుకు పీఆర్‌టీయూ సంపూర్ణ మద్దతు ఇస్తున్నట్లు జిల్లా ప్రధాన కార్యదర్శి కుషాల్ తెలిపారు. మంగళవారం ఆయన సామూహిక సెలవుకు విలేకరులతో మాట్లాడారు. పీఆర్‌టీయూ నాయకులు విఠల్ యాదవ్, వెంకగౌడ్, ప్రవీణ్‌కుమార్, నర్వ శ్రీనివాస్, హన్మండ్లు, రమేష్‌గౌడ్, దేవేందర్ తదితరులు పాల్గొన్నారు. సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలని తలపెట్టిన సాముహిక సెలవుకు జిల్లా ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం మద్దతు తెలుపుతోందని జిల్లా అధ్యక్షుడు లచ్చి రాంనాయక్ తెలిపారు.


మాట్లాడుతున్న దామోదర్‌రెడ్డి

శ్రీ కాలభైరవుడికి పూజలు


ఆలయంలో భక్తులు

రామారెడ్డి(ఎల్లారెడ్డి): ఇసన్నపల్లి(రామారెడ్డి) శ్రీకాలభైరవుడి ఆలయానికి మంగళవారం భక్తులు భారీగా హాజరైన ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం నుంచే భక్తులు స్వామి వారి పుష్కరిణిలో పుణ్య స్నానలను ఆచరించి కుకుమర్చనలు, జలభిషేకాలను నిర్వహించారు. స్వామి వారికి అలంకరించే కరెన్సీ దండకు భక్తులు విరాళాలు అందించారు. ఆలయ చెర్మన్ గంజి సతీష్ గుప్తా, ధర్మకర్తలు బుద్ధ నర్సింలు, మునీం భైరయ్య, కందూరి చిన్న లింబాద్రి, సిబ్బంది సురేందర్ పాల్గొన్నారు.

ఘనంగా తీజ్ ఉత్సవం

ఎల్లారెడ్డిరూరల్(ఎల్లారెడ్డి): మండలంలోని కట్టకింది తండాలో గిరిజన మహిళలు తీజ్ ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. మహిళలు కళశాలతో ఊరేగింపుగా గ్రామ శివారులో గల అమ్మవారి ఆలయానికి తరలివచ్చారు. పంటలు బాగా పండాలని, పిల్లా పాపలు బాగుండాలని అమ్మవారిని వేడుకున్నారు. తండా పెద్దలు ఖాత్రోత్ శంకర్, బాల్యా, గేమ్‌సింగ్, దేవ్‌లా, భామ్లా తదితరులు ఉన్నారు.

హాజీపూర్‌లో..

మండలంలోని హాజీపూర్ తండాలో మంగళవారం భోగ్‌భండార్ కార్యక్రమం నిర్వహించారు. గిరిజనుల ఆరాధ్యదైవం సేవాలాల్ మహరాజ్‌కు నైవేధ్యాన్ని సమర్పించారు. తండా పెద్దలు దుప్యా, దేవిసింగ్, గిరిజన మహిళలు ఉన్నారు.


తీజ్ ఉత్సవంలో పాల్గొన్న మహిళలు



ప్రయోగానికి ఊతం

- ప్రభుత్వ పాఠశాలల్లో ప్రయోగశాలల నిర్వహణకు కేంద్రం నిధులు
- 'అటల్ థింకరింగ్' ద్వారా ఒక్కో పాఠశాలకు రూ.10 లక్షలు
- నీతి ఆయోగ్ పర్యవేక్షణ ◆ దరఖాస్తుకు ఈనెల 31 చివరి తేది

ప్రభుత్వ పాఠశాలల్లో ప్రయోగశాలల నిర్వహణకు నిధులు కేటాయించడం ద్వారా విద్యార్థుల్లో సైన్స్‌పై మక్కువ పెంచేందుకు కేంద్రప్రభుత్వం అటల్ థింకరింగ్ పథకాన్ని ప్రవేశపెట్టింది. ఈ పథకం ద్వారా అర్హత ఉన్న ఉన్నత పాఠశాలలకు రూ.10 లక్షల నిధులు అందజేయనుంది. నీతిఆయోగ్ పర్యవేక్షణలో పాఠశాలల ఎంపిక ఉంటుంది. ప్రయోగశాలల నిర్వహణకు అనువైన వసతులున్న ఉన్నత పాఠశాలలు ఈనెల 31వ తేదీలోగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చు.

బిచ్కుంద(జుక్కల్) : కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన అటల్ థింకరింగ్ ల్యాబ్ పథకం ప్రభుత్వ విద్యార్థులకు వరం కానుంది. ఈ పథకం ద్వారా పాఠశాలల్లో ల్యాబ్‌ల నిర్వహణ కోసం కేంద్రం రూ.10 లక్షల నిధులు మంజూరు చేయనుంది. రాష్ట్ర ప్రభుత్వ పరిధిలోని ఉన్నత పాఠశాలలు ఈ పథకం కోసం ఈనెల 31వ తేదీ లోగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి. గ్రామీణ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు చిన్నప్పటి నుంచే ప్రయోగాలపై ఆసక్తి పెంచాలనే ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం ఈ పథకాన్ని ప్రవేశపెట్టింది. చదువుపై శ్రద్ధ, సైన్స్‌పై మక్కువ, క్రమం తప్పకుండా పాఠశాలకు రావాలనే తపన ఏర్పడేలా విద్యార్థులను తీర్చిదిద్దడానికి ఈ పథకం ఉపయోగపడనుంది. 10 వేల గజాల విస్తీర్ణం కలిగి, అన్ని వసతులున్న పాఠశాలలు ఈ పథకానికి దరఖాస్తు చేసుకోవచ్చు. దరఖాస్తు చేసుకున్న తర్వాత అటల్ థింకరింగ్ ల్యాబ్ పథకం కింద పాఠశాల ఎంపిక కోసం సంబంధిత శాఖా అధికారులు పాఠశాలలను పరిశీలిస్తారు.

ఎంపికైతే రూ.10 లక్షల విలువైన పరికరాలు..

కేంద్రం ప్రభుత్వం సూచించిన నిబంధనల ప్రకారం ఉన్న ప్రభుత్వ ఉన్నత పాఠశాలలకు రూ.10 లక్షల విలువైన ల్యాబ్ పరికరాలు మంజూరు అవుతాయి. 6–10వ తరగతి వరకు సైన్స్ అధ్యయనానికి అవసరమైన ప్రయోగాలను ప్రభుత్వం ఏర్పాటు చేస్తుంది. సొంతంగా ప్రయోగాలు చేయడానికి ప్రయోగశాల పరికరాలు, రసాయనాలు, ముడిసరుకులు అందుబాటులో ఉంటాయి. ఆన్‌లైన్ ద్వారా అందిన దరఖాస్తులను ప్రభుత్వం పరిశీలిస్తుంది. 30 రోజుల్లో కేంద్రం నియమించిన పరిశీలన బృందం పాఠశాలను సందర్శించి ప్రభుత్వం సూచించిన మౌలిక సదుపాయాలు, విశాలమైన పాఠశాల ఆవరణ, సౌకర్యాలను ప్రాథమికంగా పరిశీలిస్తారు. ప్రభుత్వానికి నివేదికలు అందించిన అనంతరం నీతిఆయోగ్ అధికారులు మరోసారి పాఠశాలను పరిశీలించి 20 రోజుల తర్వాత పాఠశాల ఎంపిక సమాచారం అందిస్తారు.

దరఖాస్తు విధానం...

డబ్ల్యూడబ్ల్యూడబ్ల్యూ.ఎన్ఐటీఐ.జీఓవీ.ఇన్ (www.niti.gov.in) అనే వెబ్‌సైట్ ఓపెన్ చేసిన తర్వాత అటల్ ఇన్నోవేషన్ మిషన్ సైట్‌లో అటల్ థింకరింగ్ ల్యాబ్ ఆప్షన్ క్లిక్ చేయాలి. మరో పేజీలో కింది భాగంలో అప్లయ్ ఆన్‌లైన్ అని ఎర్ర రంగులో ఉంటుంది. క్లిక్ చేసిన అనంతరం దరఖాస్తు ఫారం వివరాలు ఉంటాయి. ఈనెల 31వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవడానికి అవకాశం ఉంది.

పథకంపై అవగాహన లేదు..



కేంద్ర ప్రభుత్వం ఇలాంటి ప్రయోగశాలలను ఏర్పాటు చేస్తే పాఠశాలలు బలోపేతంతో పాటు విద్యార్థులకు ప్రయోజనం చేకూరుతుంది. ఈ పథకం ఉన్నట్లు తెలియదు. పై అధికారులు అవగాహన కల్పించలేదు. పాఠశాలలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటే బాగుంటుంది.

– బాబూరావు, ఎంఈవో, బిచ్కుంద

సీపీఎస్ పె టెన్ష

- సీపీఎస్‌ను వ్యతిరేకిస్తున్న ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ
- నిరసన తెలిపేందుకు సెప్టెంబర్ 1న సామూహిక సె
- పాత పెన్షన్ విధానం కోసం డిమాండ్
- మండల కేంద్రాల్లో నిరసన కార్యక్రమాలకు పిలు

"సీపీఎస్ వద్దు.. పాత పెన్షన్ విధానాన్నే కొనసాగించాలి".. అనే
సంఘాలు సామూహిక సెలవు ద్వారా నిరసన తెలిపేందుకు సిద్ధమ
(సీపీఎస్)ను రద్దు చేసి పాత పెన్షన్ విధానం అమలు చేయాలని ఉ
న్నారు. ఈ మేరకు వారి డిమాండ్ సాధనకు సెప్టెంబర్ 1వ తేదీన సా
మాలు చేపట్టేందుకు నిర్ణయించారు. జిల్లాలో ఇప్పటికే ఉద్యోగు
అధికారులకు సెలవుపత్రాలు అందజేశారు. ఒకేసారి వేలాదిమంది
ఈ అంశం ప్రధాన చర్చనీయాంశంగా మారింది. ఈ నేపథ్యంలో
ఎందుకు ఈ విధానాన్ని వ్యతిరేకిస్తున్నారు.. అనే అంశం

దోమకొండ (కామారెడ్డి)/రామారెడ్డి (ఎల్లారెడ్డి)/నిజామాబాద్ అర్బన్ :

ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో సీపీఎస్ ఉద్యోగులు సీపీఎస్ (కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం) రద్దు చేయాలనే డిమాండ్‌తో సెప్టెంబర్ 1వ తేదీన సామూహిక సెలవు తీసుకోవాలని నిర్ణయించారు. దీంతో సీపీఎస్ రద్దుకు మరో ఉద్యమం తెరలేచింది. సీపీఎస్‌ను రద్దుచేసి, పాత పెన్షన్ విధానం అమలు చేయలని వారు కోరుతున్నారు. ఇందులో భాగంగా ఉద్యోగులు, ఉపాధ్యాయులు మూకుమ్మడిగా మాస్ క్యాజ్‌వల్ లీవ్ (సీఎల్) పెట్టి మండల కేంద్రాల్లో నిరసన కార్యక్రమాలు చేపట్టాలని సంఘం నాయకులు సూచించారు. జిల్లాలో ఇప్పటికే పలువురు ఉద్యోగులు, ఉపాధ్యాయులు పై స్థాయి అధికారులకు సెలవు పత్రాలను అందజేయగా, ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలు ఈ ఆందోళనకు మద్దతు పలికాయి.

సీపీఎస్‌తో ఇబ్బంది..



సీపీఎస్ విధానంతో ఉద్యోగులకు ఇబ్బందులు తలెత్తుతాయి. రిటైర్మెంట్ తర్వాత వారికి చాలా సమస్యలు, ఇబ్బందులు ఉంటాయి. నెలనెలా చేతికి డబ్బులు వచ్చే పరిస్థితి ఉండదు.

– సురేష్, సీపీఎస్ ఎంప్లాయీస్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి, కామారెడ్డి

సీపీఎస్‌తో అయోమయం..



సీపీఎస్ విధానం అంతా గందరగోళంగా ఉంది. ఉద్యోగులకు రిటైర్మెంట్ తర్వాత నెలనెలా డబ్బులు రాకుంటే పరిస్థితి కష్టంగా ఉంటుంది.

– దుబాషి మాణిక్యం, వీఆర్‌వోల సంఘం డివిజన్ అధ్యక్షుడు, కామారెడ్డి

రద్దు చేసేవరకు ఆందోళన..



ప్రభుత్వం సీపీఎస్ విధానం రద్దు చేసేవరకు ఆందోళనలు కొనసాగిస్తాం. ఈ విధానంతో ఉద్యోగులకు నష్టం వాటిల్లే అవకాశం ఉంది. పాత పెన్షన్ విధానం అమలు చేయాలి.

– ఎల్లారెడ్డి, సీపీఎస్ ఎంప్లాయీస్ యూనియన్ జిల్లా కార్యదర్శి

సీపీఎస్‌లో శ్రమదోపిడీ..



సీపీఎస్ విధానంలో ఉద్యోగి శ్రమ దోపిడీకి గురవుతున్నాడు. పదవీ విరమణ అనంతరం వృద్ధాప్యంలో భరోసా ఉండదు. పెన్షన్ ప్రతి ఉద్యోగి హక్కు. పాత పెన్షన్ విధానాన్నే కొనసాగించాలి.

– బాల్‌రాజ్, పీఆర్‌టీయూ నాయకుడు, ఎల్లారెడ్డి

పాతవిధానం కొనసాగించాలి..



సీపీఎస్ విధానంలో ఉద్యోగుల భద్రతకు భరోసా ఉండదు. పాత పెన్షన్ విధానంతోనే ఉద్యోగులకు భరోసా ఉంటుంది. పాత విధానాన్నే కొనసాగించాలి.

– బాలయ్య, హెచ్ఎం, ఇసన్నపల్లి

నిరసనకు టీటీజేఏసీ మద్దతు



మాట్లాడుతున్న టీటీజేఏసీ జిల్లా కన్వీనర్ కమలాకర్‌రావు

నిజామాబాద్‌అర్బన్ : సెప్టెంబర్ 1న సీపీఎస్‌కు నిరసనగా ఉద్యోగుల సామూహిక సెలవుకు టీటీజేఏసీ సంపూర్ణ మద్దతు ప్రకటించినట్లు టీటీజేఏసీ జిల్లా కన్వీనర్ బీరెల్లి కమలాకర్‌రావు పేర్కొన్నారు. మంగళవారం పీఆర్‌టీయూ జిల్లా కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సీపీఎస్ అమలులోకి

వచ్చిన సెప్టెంబర్
సమంజసమేనని,
తుందన్నారు. పా
చేశారు. పీఆర్‌టీ
నోపాధ్యాయుల
సింగ్, వినోద్, సా
నాయక్, సురేష్‌రె

నేడు కలెక్టరే

సుభాష్‌నగర్(నిజా
డిమాండ్ చేస్తూ బ
గాణ గెజిటెడ్ అధి
సంఘం జిల్లా అ
తెలిపారు. ఉద్యోగ
డిమాండ్ చేశారు.
ధర్నాకు హాజరై వి

రెండు జేఏసీలుగా ఉపాధ్యాయ సంఘ

నిజామాబాద్ అర్బన్ : సీపీఎస్ నిరసనలో భాగంగా ఉపాధ్యాయ సంఘాలు రెండు జేఏసీలుగా ఏర్పాటయ్యాయి. టీటీజేఏసీలో ప్రధాన సంఘం పీఆర్‌టీయూతో పాటు తపస్, గెజిటెడ్, ఉపాధ్యాయ, పండిత్ పరిషత్, ఎస్సీ, ఎస్టీ సంఘాలతో పాటు 21 యూనియన్లు ఉన్నాయి. జాక్టోలో 13 ఉపాధ్యాయ సంఘాలు ఉన్నాయి. ఆయా జేఏసీలు నిరసనలు కొనసాగిస్తు

న్నాయి. జాక్టో వా
రోజులుగా నిరస
లతో నిరసన తె
మార్చుకొని సామ
వారం ప్రకటించా
ఉండగా, 90 శా

పాత పెన్షన్ విధానం..

పాత పెన్షన్ విధానంలో ఉద్యోగ విరమణ రోజున తీసుకునే వేతనాన్ని పరిగణలోకి తీసుకుని జీవితాంతం పెన్షన్ చెల్లిస్తారు. పెన్షన్ దారుడు మరణిస్తే అతడిపై ఆధారపడిన కుటుంబసభ్యులకు పెన్షన్ చెల్లించే అవకాశం పాత విధానంలో ఉంది. పాత పెన్షన్ విధానంలో ఉద్యోగ విరమణ అనంతనం ఉద్యోగికి గరిష్టంగా రూ.12లక్షల వరకు గ్రాట్యుటీ చెల్లిస్తారు. సీపీఎస్ విధానంలో గ్రాట్యుటీ వర్తించదు. పాత పెన్షన్ విధానంలో ఉన్న ఉద్యోగులకు గృహ నిర్మాణం, వైద్యఖర్చులు, పిల్లల చదువులకు పీఎఫ్ ఖాతా నుంచి మూడింట రెండింతలు తీసుకునే అవకాశం ఉంది. అయితే ఈ విధానంతో ప్రభుత్వానికి ఆర్థికంగా భారమని భావించిన కేంద్ర ప్రభుత్వం సాధారణ పెన్షన్‌కు స్వస్తి పలికి, 2004, సెప్టెంబర్ 1నుంచి సీపీఎస్‌ను తెరపైకి తెచ్చింది. ఉద్యోగులు, ఉపాధ్యాయులు పాత పెన్షన్ విధానాన్నే కొనసాగించాలని డిమాండ్ చేస్తున్నారు.

సీపీఎస్‌పై వ్యతిరేకతకు కారణం..

సీపీఎస్ విధానంలో ఉద్యోగుల జీతం నుంచి ప్రతినెలా పది శాతం కోత విధించి మళ్లీ అంతే మొత్తాన్ని ప్రభుత్వం మ్యాచింగ్ గ్రాంట్‌గా సమకూర్చి ఏడాది చివరలో ఉద్యోగుల సీపీఎస్ ఖాతాల్లో జమచేస్తుంది. ఇలా జమ చేసిన మొత్తం సొమ్ములో 60 శాతం ఉద్యోగ విరమణ అనంతరం చెల్లిస్తారు. మిగిలిన 40 శాతం ఎల్ఐసీ లాంటి బీమా కంపెనీల్లో, ఇతర కార్పొరేట్ సంస్థల్లో జమ చేస్తారు. ఆ సంస్థలు ఈ మొత్తాన్ని షేర్ మార్కెట్‌లో పెట్టుబడి పెట్టి లాభనష్టాలకు అనుగుణంగా ఉద్యోగ విరమణ అనంతరం వాటిని పెన్షన్‌ల రూపంలో ఉద్యోగులకు చెల్లిస్తాయి. కానీ సీపీఎస్ విధానంలో ఉద్యోగి సర్వీస్‌లో చేరగానే అతడికి పర్మినెంట్ అకౌంట్ నెంబర్(పాన్) కేటాయిస్తారు. ఈ ఖాతా నిర్వహణ ముంబయి కేంద్రంగా పనిచేసే ఎస్ఎల్‌డీఎల్ అనే సంస్థ నిర్వహిస్తుంది. అందువల్ల ఉద్యోగులు ఎలాంటి సమస్యలు వచ్చినా ముంబయి వెళ్లి నివృత్తి చేసుకోవాల్సి ఉంటుంది. ఇది ఉద్యోగులకు ఇబ్బందిగా మారుతుంది. అంతేకాకుండా తమ వేతనంలో కోత విధించిన 10శాతం డబ్బులు తమ ఖాతాల్లో జమ అవుతున్నాయా లేదా అనే విషయంపై ఉద్యోగులకు ఎలాంటి సమాచారం అందడం లేదు. దీంతో ఉద్యోగులు సీపీఎస్ విధానంపై అనుమానాలను వ్యక్తం చేస్తున్నారు.

...ధ్యాయులు
...లవులు
...పు

...డిమాండ్‌తో ఉద్యోగ, ఉపాధ్యాయ ...య్యాయి. కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం ...ఉద్యోగులు, ఉపాధ్యాయులు కోరుతు ...మూహిక సెలవు పెట్టి, నిరసన కార్యక్ర ...లు, ఉపాధ్యాయులు తమ పైస్థాయి ... ఉద్యోగులు సెలవు పెడుతుండడంతో ...సీపీఎస్ అంటే ఏమిటి..? ఉద్యోగులు ...పై 'సాక్షి' ప్రత్యేక కథనం..

... 1న టీచర్లందరూ సామూహిక సెలవు పెట్టడం ... టీటీజేఏసీ ఈ నిరసనకు పూర్తి మద్దతు తెలుపు ...తపెన్షన్ విధానం అమలుచేయాలని డిమాండ్ ...యూ జిల్లా ప్రధాన కార్యదర్శి మోహన్‌రెడ్డి, ప్రధా ...సంఘం జిల్లా అధ్యక్షుడు రాజుగంగారెడ్డి, కృపాల్ ...యరెడ్డి, సుదర్శన్, ప్రవీన్‌కుమార్, స్వామి ...డ్డి, అశోక్‌కుమార్, సుశీల్‌కుమార్ పాల్గొన్నారు.

...ట్ వద్ద ధర్నా..

...మాబాద్ అర్బన్): సీపీఎస్‌ను రద్దు చేయాలని ...ుధవారం జిల్లాకేంద్రంలోని కలెక్టరేట్ వద్ద తెలం ...కారుల సంఘం ఆధ్వర్యంలో ధర్నా చేస్తున్నట్లు ...్యక్షుడు బాబూరాం మంగళవారం ఒక ప్రకటనలో ...ులకు పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని ... జిల్లాలోని అన్ని శాఖల గెజిటెడ్ ఉద్యోగులు ...జయవంతం చేయాలని ఆయన కోరారు.

...యాలు..

...రు సామూహిక సెలవులు పెట్టాలని గత నెల ...నలు సాగిస్తే, టీటీ జేఏసీ కూడా నల్లబ్యాడ్జీ ...లపాలని తొలుత భావించారు. ఆ నిర్ణయం ...మూహిక సెలవులు పెడుతామంటూ మంగళ ...రు. జిల్లాలో 6,500 మంది ఉపాధ్యాయులు ...తం మంది సెలవుపై వెళ్లే అవకాశం ఉంది.

సెలవుతో నిరసన..



నిజామాబాద్ అర్బన్ : సీపీఎస్ నిరసనలో భాగంగా సెప్టెంబర్ 1న సామూహిక సెలవులు పెట్టాలని నిర్ణయించాం. ఇదివరకే ఆయా పాఠశాలల్లో ఉపాధ్యాయులతో కలిసి నిరసన తెలిపాం.

– మోహన్‌రెడ్డి, పీఆర్‌టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి

రాష్ట్ర ప్రభుత్వానిదే బాధ్యత



నిజామాబాద్ అర్బన్ : రాష్ట్ర ప్రభుత్వం సీపీఎస్‌ను రద్దు చేయాలి. ఉపాధ్యాయులు, ఉద్యోగులు నిరసనలు చేస్తున్నా ప్రభుత్వాలు స్పందించడం లేదు. సెప్టెంబర్ 1న సామూహిక సెలవు విజయవంతం చేస్తాం.

– సురేష్, టీపీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు

సీపీఎస్‌తో నష్టం..



నిజామాబాద్ అర్బన్ : సీపీఎస్ విధానంతో ఉపాధ్యాయులకు ఎంతో నష్టం కలుగుతుంది. ప్రభుత్వం పునరాలోచించాలి.

– వినోద్‌కుమార్, బీసీ ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షుడు

విఘ్నరాజం.. విభిన్న రూపం..

గణేశ్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా నిజామాబాద్ నగరంలో కొలువుదీరిన గణనాథుడి విగ్రహాలు భక్తులను విశేషంగా ఆకట్టుకుంటున్నాయి. విభిన్న రూపాల్లో కొలువైన లంబోదరుడిని చూసేందుకు జనాలు తరలి వస్తున్నారు. చెట్లను నరకకుండా గణనాథుడు అడ్డుకున్నట్లు, పార్వతి ఒడిలో ఆడుతున్నట్లు, బాహుబలి అవతారంలో, బాల కృష్ణుడి రూపంలో గణనాథుడు భక్తులకు దర్శన మిస్తున్నాడు.

- సాక్షి ఫొటోగ్రాఫర్, నిజామాబాద్



కోటగల్లిలో.. బాహుబలి అవతారంలో..



కసాబ్‌గల్లిలో.. చెట్లను నరకవద్దంటూ..



జెండాగల్లిలో.. తల్లి పార్వతి ఒడిలో ఆడుకుంటూ..

చంద్రశేఖర్ నగర్ కాలనీలో కాణిపాకం గణేశుడి రూపంలో..







పెద్ద రాంమందిర్ వద్ద చిన్ని కృష్ణుడి అవతారంలో..



ముదిరాజ్ వీధిలో.. గొడుగు పట్టుకుని..



గౌతంనగర్‌లో.. కండల వినాయకుడు



వర్ని చౌరస్తాలో కొబ్బరికాయలతో..

2.6 టీఎంసీలకు చేరిన 'సాగర్'

- 1,643 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో
- పెరుగుతున్న నీటిమట్టం


నిజాంసాగర్ ప్రాజెక్టులో పెరిగిన నీటిమట్టం

నిజాంసాగర్ (జుక్కల్): వారం రోజుల నుంచి కురుస్తున్న వర్షాలకు జిల్లా వరప్రదాయని అయిన నిజాంసాగర్ ప్రాజెక్టు నీటిమట్టం మంగళవారం 2.6 టీఎంసీలకు చేరింది. ఎగువ ప్రాంతాల్లో అడపాదడపా వర్షాలు కురవడంతో పాటు క్యాచ్‌మెంట్ ఏరియాల్లో కురుస్తున్న వర్షాలకు ప్రాజెక్టులో నీటి మట్టం క్రమ క్రమంగా పెరుగుతుంది. మెదక్, సంగారెడ్డి జిల్లాలతో పాటు జిల్లాలోని పలు మండలాల్లో కురిసిన వర్షాలకు చెరువులు, కుంటలు పూర్తిస్థాయి నీటితో నిండాయి. అంతేకాకుండా పోచారం ప్రాజెక్టు నీటిమట్టం నిండుకుండలా మారి, నీరు అలుగెల్లడంతో, చుట్టు పక్క ప్రాంతాల నుంచి 1,723 క్యూసెక్కుల చొప్పున నిజాంసాగర్ ప్రాజెక్టు లోకి వరదనీరు ఇన్‌ఫ్లోగా వస్తుంది.

స్వల్పంగా వస్తున్న ఇన్‌ఫ్లో..

నిజామాబాద్, కామారెడ్డి ఉభయ జిల్లాల్లో నిజాంసాగర్ ఆయకట్టు కింద రెండు లక్షల ఎకరాల్లో ఖరీఫ్ పంటలను సాగు చేస్తున్నారు. కోటి ఆశలతో ఆయకట్టు ప్రాంత రైతులు వరి పంటలను పండిస్తున్నారు. మొదటి ఆయకట్టు ప్రాంతంతో పాటు చివరి ఆయకట్టు వరకు సాగు చేస్తున్న పంటలు కళకళలాడుతున్నాయి. కాని ప్రాజెక్టులో నీటిమట్టం చూస్తే ఆయకట్టు ప్రాంత రైతులను నిరాశకు గురి చేస్తోంది. మహారాష్ట్ర, కర్ణాటక సరిహద్దు ప్రాంతాల్లో వర్షాలు పత్తాలేకపోవడంతో అక్రమ ప్రా జెక్టుల నిర్మాణం వల్ల నిజాంసాగర్ ప్రాజెక్టు ఏడారిగా మారింది. స్థానికంగా కురుస్తున్న వర్షాలకు ప్రాజెక్టులోకి ఇన్‌ఫ్లో స్వల్పంగా వస్తుండటంతో ఆయకట్టు ప్రాంత రైతులకు కాస్త ఉపశమనం కల్గించింది. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 1405 అడుగులు, 17.8 టీఎంసీలకు గాను ప్రస్తుతం 1386 అడుగులతో 2.64 టీఎంసీల నీరు నిల్వ ఉంది. ప్రాజెక్టులోకి 1, 723 క్యూసెక్కుల నీరు ఇన్‌ఫ్లో వస్తుంది. మొదటి ఆయకట్టు కింద సాగు చేస్తున్న పంటలను సింగితం రిజర్వాయర్, కళ్యాణి ప్రాజెక్టులు ఆదుకున్నాయి.

గోదావరిలో పెరుగుతున్న వరద

రెంజల్(బోధన్): రెంజల్ మండలం కందకుర్తి వద్ద గోదావరి నదిలో వరద నీటి ప్రవాహం మంగళవారం నుంచి ప్రారంభమైంది. ఎగువన గల మహారాష్ట్రతో పాలు తెలంగాణలో విస్తారంగా వర్షాలు కురవడంతో గోదావరి, మంజీర నదుల నుంచి నీటి ప్రవాహం పరవళ్ళు తొక్కుతుంది. మంగళవారం ఉదయం నెమ్మదిగా ప్రారంభమైన నీటి ప్రవాహం సాయంత్రం వరకు పెరిగింది. కందకుర్తి పుష్కరక్షేత్రంలో గల నదిలోని పురాతన శివాలయం నీట మునిగింది. దిగువకు వరద నీటి ప్రవాహం పరవళ్ళు తొక్కుతుంది.

ఈ-నామ్ అమలు తీరు పరిశీలన

సుభాష్‌నగర్(నిజామాబాద్ అర్బన్): నిజామాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీలో కేంద్రప్రభుత్వం ప్రవేశపెట్టిన జాతీయ వ్యవసాయ మార్కెట్ (ఈ-నామ్) అమలు తీరును మహబూబ్‌నగర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ, మర్చంట్ అసోసియేషన్, వనపర్తి టీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు, కమీషన్ ఏజెంట్లు మంగళవారం పరిశీలించారు. రైతులు మార్కెట్‌కు ధాన్యం, ఇతర పంటలు తీసుకొచ్చినప్పుడు ఇన్ గేట్ వద్ద ఎంట్రీ చేసే విధానంతోపాటు లాట్‌నెంబర్, ధర కోడ్, ఆన్‌లైన్ తూకం, ఈ-పాస్ యంత్రాల వినియోగం, డబ్బులు బ్యాంక్ ఖాతాల్లో జమ చేయడం, తదితర వివరాలను మార్కెటింగ్‌శాఖ జేడీ రవికుమార్ వివరించారు. అనంతరం గోదాములను పరిశీలించి, రైతుబంధు పథకం, మార్కెట్‌లో రైతులకు కల్పిస్తున్న సౌకర్యాలను వారికి తెలియజేశారు. ఆ తర్వాత కిసాన్ మీటింగ్‌హాల్లో అధ్యయన బృందంతో సమావేశం నిర్వహించారు. నామ్ అమలు తీరు, దాని వల్ల ప్రయోజనాలు, తదితర అంశాలను బృందం సభ్యులు నిజామాబాద్ మార్కెట్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. నామ్ అమలు తీరు పట్ల వారు సంతోషం వ్యక్తం చేశారు. నామ్‌ను పరిశీలించిన వారిలో మహబూబ్‌నగర్ వ్యవసాయ మార్కెట్‌కమిటీ అధ్యక్షులు చెరుకుపల్లి రాజేశ్వర్, సభ్యులు బాల్‌రాజ్, కుర్వ శ్రీనివాస్, సుగుణ రాందాస్, ఓం ప్రకాశ్ బాంగడ్, అల్తాఫ్, గ్రేయిన్ అండ్ మర్చంట్ అసోసియేషన్ అధ్యక్షులు కె చంద్రమౌళి, కార్యదర్శి కె చంద్రశేఖర్, కుమారస్వామి, ప్రకాశ్, వనపర్తి జిల్లా టీఆర్ఎస్ అధ్యక్షులు లోక్‌నాథ్ రెడ్డి, కమీషన్ ఏజెంట్లు ఉన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మార్కెటింగ్ అధికారి రియాజ్, నిజామాబాద్ మర్చంట్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీనివాస్ గుప్త, కమల్ కిషోర్ ఇనాని, మార్కెట్ సిబ్బంది పాల్గొన్నారు.

సోయా రైతు చిత్తు!

- కల్తీ విత్తనాలు.. ఆ పై తెగుళ్ల బెడద
- సోయాకు పూయని కాయ
- ఆందోళన చెందుతున్న రైతులు

రెంజల్(బోధన్):

తెలంగాణ సీడ్ కార్పొరేషన్ నిర్లక్ష్యం జిల్లా రైతులకు శాపంగా మారింది. దీనికి తోడు జిల్లాలో సోయాబిన్ పంటలను సాగు చేస్తున్న అన్నదాతకు తెగుళ్ల దిగులు వెంటాడుతోంది. పంట చివరి దశలో అన్నదాతపై కల్తీ విత్తనాలు, చీడపీడలు ముప్పేట దాడి చేస్తున్నాయి. ఈ సీజన్‌లో వాతావరణం అనుకూలించడంతో సోయా రైతు దీమాతో ఉన్నాడు. వారి ఆశలపై రాయితీ విత్తనాలు నీళ్లు చల్లాయి. ఏపుగా పెరిగిన సోయాను చూసి మురిసిపోయిన అన్నదాత కళ్లల్లో నీళ్ల సుడులు తిరుగుతున్నాయి. సోయాకు కాయలు పూయక పోవడంతో పెట్టుబడులు దక్కని పరిస్థితి నెలకొంది. దీనికి తోడు


పంటను పరిశీలిస్తున్న వ్యవసాయాధికారి

ఉన్న కాస్త కాయను కాపాడుకుందామంటే చీడపీడలు వెంటాడుతున్నాయి. ఈ పరిస్థితుల్లో పంట చేలోనే వదిలి వేయాల్సి వస్తుందని అన్నదాత ఆందోళన చెందుతున్నాడు. ఉమ్మడి జిల్లాలో సుమారు లక్షా 25 వేల ఎకరాల్లో సోయా పంటను రైతులు సాగు చేస్తున్నారు. ఒక్కో ఎకరాకు ఇప్పటి వరకు రూ. 15 వేల నుంచి 18 వేల వరకు పెట్టుబడులుపెట్టినట్లు రైతులు వాపోతున్నారు. కౌలు రైతుల పరిస్థితి మరీ ఆగమ్య గోచరంగా మారింది. ఈ సీజన్‌లో ప్రభుత్వం వ్యవసాయ శాఖ ద్వార సారంగపూర్‌లోని విత్తనశుద్ధి కేంద్రం నుంచి రాయితీ పై అందించిన విత్తనాలు సైతం కల్తీవి కావడంతో ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సోయా మొక్కలకు 30 శాతం మాత్రమే కాయలు పూసినట్లు రైతులు పేర్కొంటున్నారు. వర్షాదార పంటలైన సోయా, పత్తి, మినుము, పెసర తదితర ఆరుతడి పంటలతో పాటు వ్యవసాయ బావుల ఆధారంగా వరి పంటలను సాగు చేస్తున్నారు. మినుప పంట కోత దశకు చేరుకోగా వారం రోజులుకు కురుస్తున్న వర్షాలతో చేలలోనే మురిగి పోతున్నట్లు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పత్తికి తెగుళ్ళు సోకుతున్నాయి. అధికారులు న్యాయం చేసి ఆదుకోవాలని సోయా రైతులు కోరుతున్నారు.

కల్తీ విత్తనాలే కారణం



వాతావరణం బాగున్నా ప్రభుత్వం సబ్సిడీపై అందించిన పత్తి కల్తీ విత్తనాలే కారణం. మొక్కలకు 30 శాతం మాత్రమే కాయలు కాస్తున్నాయి. పంటలపై వేల రూపాయల పెట్టిన పెట్టుబడి నష్టపోవాల్సి వస్తుంది. వచ్చే కాస్త పంట దిగుబడులు కూడా పెట్టుబడులకు చాలవు. అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి న్యాయం చేయాలి. – దామోదర్‌రెడ్డి, రైతు

తెగుళ్లు వెంటాడుతున్నాయి



చివరి దశలో ఉన్న పంటలకు చీడపీడలు, తెగుళ్ల వెంటాడుతున్నాయి. నివారణ చర్యలు చేపట్టినా వదలడంలేదు. పురుగు దూరమైతేనే పంటలు దక్కుతాయి. పురుగు మందులకే పెద్ద మొత్తంలో ఖర్చు చేయాల్సి వస్తుంది. ప్రతీ సంవత్సరం పంటలపై పెట్టుబడులు పెరుగుతున్నాయి. – ఖాలిద్‌బేగ్, రైతు

న్యాయం జరిగేలా చూస్తాం

సోయా పంట ఎదిగినా గింజ రాలేదని రైతులు నా దృష్టికి తీసుకవచ్చారు. సీడ్ కార్పొరేషన్ అధికారులను క్షేత్ర స్థాయిలో పంటలను పరిశీలించాల్సి ఉంటుంది. శాస్త్రవేత్తలు అందించే నివేదిక ఆధారంగా చర్యలు తీసుకోవడం జరగుతుంది. కల్తీ విత్తనాలని తేలితే రైతులకు న్యాయం జరిగేలా చూస్తాం. – వాజీద్‌హుస్సేన్, జిల్లా వ్యవసాయాధికారి

పొంగిపొర్లుతున్న 'పోచారం'ప్రాజెక్టు

- ప్రాజెక్టు వద్ద పెరిగిన పర్యాటకుల తాకిడి

నాగిరెడ్డిపేట(ఎల్లారెడ్డి) : నాగిరెడ్డిపేట మండలంలోని పోచారంప్రాజెక్టు మంగళవారం ఉదయం నుంచి పొంగిపొర్లుతుంది. లింగంపేట పెద్దవాగుద్వారా వరదనీరు భారీగా ప్రాజెక్టులోకి వచ్చి చేరడంతో నీటిమట్టం పూర్తిస్థాయికి చేరుకుంది. దీంతోపాటు ప్రాజెక్టు అలుగుపై నుంచి వరదనీరు కిందికి పొంగి పోర్లుతుంది. ప్రస్తుతం ప్రాజెక్టులో 1. 820టీఎంసీల నీరు నిల్వ ఉండగా 0.25 పీట్ల ఎత్తుతో ప్రాజెక్టు అలుగుపై నుంచి నీరు పారుతుందని ఇరిగేషన్ డీఈఈ వెంకటేశ్వర్లు తెలిపారు. లింగంపేట


ప్రాజెక్టు అలుగుపై నుంచి జాలువారుతున్న వరదనీరు


ప్రాజెక్టు వద్ద సెల్ఫీదిగుతున్న యువకులు

పెద్దవాగు ద్వారా ప్రస్తుతం ప్రాజెక్టులోకి 1,019క్యూసెక్కుల నీరు ఇన్‌ఫ్లోగా వస్తుండగా ప్రాజెక్టు అలుగుపై నుండి 742క్యూసెక్కుల నీరు అవుట్‌ఫ్లోగా వెళ్తుందన్నారు. పోచారం ప్రధానకాలువ ద్వారా 277క్యూసెక్కుల నీరు విడుదల అవుతుందని ఆయన చెప్పారు.

ప్రాజెక్టు వద్ద పర్యాటకుల సందడి..

ప్రాజెక్టు పొంగిపోర్లడంతో వివిధ ప్రాంతాల నుంచి పర్యాటకులు తరలివస్తున్నారు. నాగిరెడ్డిపేట మండలంలోని పలుగ్రామాలతోపాటు ఎల్లారెడ్డి, మెదక్, హైద్రాబాద్ తదితర ప్రాతాల నుంచి వచ్చిన సందర్శకులతో ప్రాజెక్టు వద్ద సందడి నెలకొంది. ప్రాజెక్టు అలుగుపై జాలువారుతున్న నీటిలో చిన్నారులు, మహిళలు, యువకులు ఆటలాడుతూ ఉత్సాహంగా గడిపారు.

నిండుకుండలా అలీసాగర్

ఎడపల్లి (బోధన్): ఎడపల్లి మండలంలోని అలీసాగర్ రిజర్వాయర్ నిండుకుండను తలపిస్తుంది. నిజాంసాగర్ కింద ఉన్న కళ్యాణి నిండిపోవడంతో అలీసాగర్‌కు 400 క్యూసెక్కుల నీరు వస్తోంది. గత రెండు రోజుల నుంచి నీరు వదలడంతో సింగీతం నుంచి 600 క్యూసెక్కుల నీరు వచ్చింది.కళ్యాణి, సింగీతం నుంచి ఇప్పటివరకు అలీసాగర్‌కు 1200 క్యూసెక్కుల నీరు వచ్చి చేరింది. అలీసాగర్ లెవల్ పూర్తి స్థాయికి చేరడంతో అలీసాగర్ నుంచి నిజామాబాద్ మాసాని చెరువుకు 400 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నట్లు ఏఈ అజాంషరీఫ్ తెలిపారు. సింగితం ఇన్‌ఫ్లో తగ్గడంతో రాత్రి గేట్లు మూసివేశామన్నారు.ఒక్క కళ్యాణి ప్రాజెక్టు నుంచి 400 క్యూసెక్కుల నీరు అలీసాగర్‌కు చేరుతున్నట్లు ఆయన తెలిపారు.


గేట్ల నుంచి మాసాని చెరువుకు విడుదల చేసిన నీరు

కాకతీయ కాలువ ద్వారా నీటి విడుదల

బాల్కొండ: శ్రీరాంసాగర్ ప్రాజెక్ట్ నుంచి కాకతీయ కాలువ ద్వారా మంగళవారం రాత్రికి ప్రాజెక్ట్ అధికారులు వెయ్యి క్యూసెక్కుల నీటి విడుదలను చేపట్టారు. జగిత్యాల్, కరీంనగర్ జిల్లాలో గణేశ్ నిమజ్జనోత్సవాల కోసం కాకతీయ కాలువ ద్వార నీటి విడుదల చేపట్టాలని ప్రభుత్వం ఆదేశాలను జారీ చేయడంతో నీటి విడుదల చేపట్టినట్లు ప్రాజెక్ట్ అధికారులు తెలిపారు.

పెరుగుతున్న ఎస్సారెస్పీ నీటి మట్టం ..

ఉత్తర తెలంగాణ జిల్లాల వర ప్రదాయిని శ్రీరాంసాగర్ ప్రాజెక్ట్‌లోకి ఎగువ ప్రాంతాల నుంచి వరద నీరు వచ్చి చేరుతుండటంతో ప్రాజెక్ట్ నీటి మట్టం క్రమంగా పెరుగుతుంది. ప్రాజెక్ట్‌లోకి ఎగువ ప్రాంతాల నుంచి ఉదయం 24 వేల క్యూసెక్కుల వరద నీరు వచ్చి చేరింది. క్రమంగా తగ్గుతు సాయంత్రానికి 18 వేలకు చేరుకుంది. ప్రాజెక్ట్ పూర్తి స్థాయి నీటి మట్టం 1091 (90 టీఎంసీలు) అడుగులు కాగా మంగళవారం సాయంత్రానికి ప్రాజెక్ట్‌లో 1070.50(29.93 టీఎంసీలు) అడుగుల నీరు నిల్వ ఉందని ప్రాజెక్ట్ అధికారులు తెలిపారు.



కిన్నెరసాని వచ్చిందమ్మా..

పారిశ్రామిక, వ్యవసాయ అవసరాలు తీరుస్తున్న ప్రాజెక్టు

భద్రాద్రి కొత్తగూడెం నుంచి తూమాటి భద్రారెడ్డి :

గోదావరి పరీవాహక ప్రాంతం.. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఉన్న కిన్నెరసాని, తాలిపేరు జలాశయాలు సాగునీటి అవసరాలనే కాకుండా పారిశ్రామిక అవసరాలనూ తీరుస్తున్నాయి. గోదావరి దిగువ భాగంలో పాల్వంచ మండలంలో కిన్నెరసాని ప్రాజెక్టు, ఎగువన ఛత్తీస్‌గఢ్ రాష్ట్రానికి సరిహద్దు చర్ల మండలంలోని తాలిపేరు ప్రాజెక్టులు ఈ ప్రాంత అభివృద్ధిలో భాగం పంచుకుంటున్నాయి. అటవీప్రాంతానికి సమీపంలో ఉన్న ఇవి ఎప్పుడూ నిండుగా ఉంటాయి.

పారిశ్రామిక అవసరాల్లో కీలకపాత్ర..

1961లో నిర్మాణం ప్రారంభమైన కిన్నెరసాని 1972లో పూర్తయింది. నీటిపారుదల శాఖ ఆధ్వర్యంలో నిర్మితమైన ఈ ప్రాజెక్టు మొదట్లో కేటీపీఎస్, స్పాంజ్ ఐరన్ పరిశ్రమలకు నీటిని అందించేది. 2009లో దివంగత ముఖ్యమంత్రి రాజశేఖరరెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో పాల్వంచ, బూర్గంపాడు మండలాల్లోని 10వేల ఎకరాలకు సాగు నీరందించడం ప్రారంభించారు. అదేవిధంగా కొత్తగూడెం, పాల్వంచ మున్సిపాలిటీలకు తాగునీరు అందుతోంది. కిన్నెరసాని సామర్థ్యం 8.4 టీఎంసీలు. ఇందులో 6.95 టీఎంసీల (26.34 క్యూసెక్కులు) నీటిని వినియోగిస్తున్నారు. మిగిలిన 1.45 టీఎంసీలు డెడ్‌స్టోరేజ్‌గా 365 అడుగుల వరకు ఉంటుంది.

కిన్నెరసాని నుంచి నీటి కేటాయింపులు

కొత్తగూడెం మున్సిపాలిటీకి	0.473 టీఎంసీలు
(కొత్తగూడెం థర్మల్ పవర్ స్టేషన్) కేటీపీఎస్‌కు	2.712 టీఎంసీలు
పాల్వంచ మున్సిపాలిటీకి	0.200 టీఎంసీలు
నవభారత్ వెంచర్స్ లిమిటెడ్‌కు	0.126 టీఎంసీలు

“ ఇవే కాకుండా నేషనల్ మినరల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (ఎన్‌ఎండీసీ)కు : 0.031 టీఎంసీలు, పాల్వంచ, బూర్గంపాడు మండలాల్లో 10వేల ఎకరాలకు సాగునీరు అందిస్తున్నారు.

గిరిజనుల వరప్రదాయిని.. తాలిపేరు

గోదావరికి ఎగువ భాగంలో తాలిపేరు నదిపై నిర్మించిన తాలిపేరు ప్రాజెక్టు నిర్మాణం 1986లో పూర్తయింది. దీని నుంచి నీటిని చర్ల, దుమ్ముగూడెం మండలాల్లోని గిరిజన



రైతుల పొలాలకు వదులుతారు. ఈ ప్రాజెక్టు సామర్థ్యం 0.75 టీఎంసీలు. దీనికున్న రెండు కాలువల ద్వారా చర్ల, దుమ్ముగూడెం మండలాల్లోని 24,700 ఎకరాలకు సాగునీరు అందుతోంది. అనధికారికంగా మరో 10 వేల ఎకరాలు పారిస్తారు. 70 మీటర్ల లోతు ఉన్న ఈ డ్యామ్ నుంచి ఎప్పటికప్పుడు నీటిని బయటకు వదలాల్సిందే. అదనపు నీటిని 25 గేట్ల ద్వారా గోదావరిలోకి వదులుతారు.

చిట్టా దొరికింది.. రికవరే.. తరువాయి

నిజానికి ఈ ఏడాది ప్రారంభంలోనే అద్దెకార్ల వినియోగంలో అవకతవకలపై ప్రభుత్వం నివేదిక తెప్పించుకుంది. ర్యాండమ్‌గా రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో పరిశీలన చేయగా విస్తుపోయే అంశాలు వెలుగుచూశాయి. అక్రమాలకు పాల్పడిందెవరు?.. ఎంత మేరకు? రికవరీ ఎలా? అనే అంశాలపై దృష్టి పెట్టినట్టు సమాచారం.



అధికార్ల బాగోతం

ఉన్నతాధికారులు కనుసన్నల్లో అద్దె కార్ల వ్యవహారం

ఏళ్లుగా సాగుతున్న అక్రమ దందా

ప్రభుత్వ శాఖల్లో పెద్దఎత్తున అక్రమాలు

ట్యాక్సీ రిజిస్ట్రేషన్ ఉన్న వాహనాలు కాకుండా సొంత వాహనాల వినియోగం

ఆదిలాబాద్ నుంచి గొడిశెల కృష్ణకాంత్ గౌడ్ :

ప్రభుత్వ శాఖల్లో అద్దె వాహనాల వినియోగంపై ఎన్నో ఏళ్లుగా అనేక విమర్శలు వస్తూనే ఉన్నాయి. అయితే ఇన్నాళ్లు చూసీచూడనట్టు వ్యవహరించిన ప్రభుత్వం ఇప్పుడు కన్నెర్ర చేస్తోంది. అసలు ఏ మేరకు అక్రమాలు జరుగుతున్నాయన్న విషయంపై ఆరాతీయగా కళ్లుచెదిరే వాస్తవాలు వెలుగు చూస్తున్నాయి. ఇప్పటికే ఏఏ జిల్లాల్లో ఎటువంటి అక్రమాలు చోటుచేసుకున్నాయన్న విషయం మొత్తం ఉన్నతాధికారుల చెంతకు చేరిపోయింది.

ప్రభుత్వ నిబంధనల ప్రకారం..

ప్రధానంగా ప్రభుత్వ శాఖల్లో కొత్త వాహనాల కొనుగోలుపై నిషేధం నడుస్తోంది. ఈ నేపథ్యంలో ఆయా ప్రభుత్వ శాఖల్లో అత్యవసరమైతేనే వాహనాలను అద్దెకు తీసుకోవాల్సి ఉంది. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ట్యాక్సీ రిజిస్ట్రేషన్ ఉన్న ప్రైవేట్ వాహనాలను మాత్రమే అద్దెకు తీసుకోవాలి. పెట్రోల్, డ్రైవర్ బత్తా, మెయింటెనెన్స్ చార్జీలు, ఇతర చెల్లింపులను ప్రభుత్వం నిర్ణయించిన మేరకు ఇవ్వాల్సి ఉంటుంది. జిల్లాల్లో మండల, డివిజన్, జిల్లాస్థాయి వరకు అధికారులు అద్దె వాహనాలను వినియోగిస్తున్నారు. జిల్లా స్థాయిలో కలెక్టర్లు, ఎస్పీలకు ప్రభుత్వం వాహనాలను సమకూర్చింది.

రూ. 24,000 అద్దె వాహనానికి ఇప్పటి వరకు నెలకు 2,500 కిలో మీటర్లకు రూ. 24,000 చెల్లించే వారు.

రూ. 33,000 జూలై ఒకటి నుంచి నెలకు జిల్లాల్లో రూ.33 వేలకు పెంచారు.

రూ. 34,000 జీహెచ్‌ఎంసీలో పెంచిన మొత్తం

“ బోగస్ బిల్లులపై ఆడిట్ నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. వాహనాల లాగ్ బుక్స్ పరిశీలించాలని, అక్రమాలకు పాల్పడిన అధికారులతోపాటు ఇందులో భాగస్వాములైన వారి నుంచి ఆ మొత్తాన్ని రికవరీ చేసేందుకు సిద్ధమవుతున్నట్టు తెలుస్తోంది. ఇకపై బిల్లులు పాస్‌చేసే ముందు ట్రెజరీ అధికారులు పరిశీలన చేసుకోవాలని ఇప్పటికే మౌఖిక ఆదేశాలు జారీ చేసినట్టు సమాచారం.





ఉదాహరణకు.. ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని వివిధ ప్రభుత్వ శాఖల్లో సుమారు 45 అద్దె వాహనాలను ఉపయోగిస్తున్నారు. జిల్లా అంతటా కలిపితే 120 వాహనాలకు పైబడి ఉన్నాయి. వీటికి సుమారుగా ప్రభుత్వం నుంచి ప్రస్తుతం పెంచిన అద్దె ప్రకారం రూ. 40 లక్షలు ప్రతి నెలా చెల్లించాల్సి వస్తుంది.

రాజధానిలో ఇదీ పరిస్థితి..

అధిక వాహనాలను టెండర్లు లేకుండానే ఎంగేజ్ చేసుకుంటున్నారు. అధికారులు తమ బంధువులు, స్నేహితుల పేర్లపై ఉన్న వాహనాలకు బోగస్‌బిల్లులు పెడుతున్నారు. కొందరు సొంత వాహనాలకూ బిల్లులు పెడుతున్నారు. మరికొందరు అదనపు బాధ్యతలున్న పోస్టులోనూ ఒకే వాహనాన్ని వాడుతూ రెండుచోట్ల బిల్లులను క్లెయిమ్ చేసుకుంటున్నారు.

ర్యాండమ్ పరిశీలనలో అక్రమాలు బహిర్గతం

- ❖ **రంగారెడ్డిలో (వికారాబాద్, మేడ్చల్ కలుపుకొని):** ఈ జిల్లాల్లో కొంత మంది అధికారులు నిర్ణీత అద్దె చార్జీల కంటే అధిక మొత్తాన్ని వెచ్చించి వాహనాలను అద్దెకు తీసుకుంటున్నారు. కొంత మంది అధికారులు తమ సొంత వాహనాలను వాడుకుంటూ బోగస్ బిల్లులతో అద్దె దుర్వినియోగానికి పాల్పడుతున్నారు.
- ❖ **నిజామాబాద్‌లో (కామారెడ్డి కలుపుకొని):** ఈ జిల్లాల్లో నిబంధనల ప్రకారం ప్రైవేటు ట్యాక్సీ వాహనాలు కాకుండా పలువురు అధికారులు తమ సొంత, కుటుంబ సభ్యుల పేర్లమీద ఉన్న వాహనాలపై బిల్లులను పొందుతున్నట్టు తేలింది. కొంత మంది అధికారులు ఏకంగా ఆటోలు, టూ వీలర్ల నంబర్లు పెట్టి బిల్లులను తీసుకుంటున్నట్టు బహిర్గతమైంది. ఏ నంబర్ల మీద అయితే బిల్లులు పొందుతున్నారో వారికి నెలనెలా రూ.1000 ఇచ్చి మిగతా బిల్లును వీరు కాజేస్తున్నారు. ట్రెజరీలో డీటీఓ, ఎస్టీఓలకు లంచమిచ్చి బిల్లుల పరిశీలన లేకుండా అద్దె పొందుతున్నట్టు స్పష్టమైంది.



- ❖ **ఆదిలాబాద్, మెదక్, కరీంనగర్ (ఉమ్మడి జిల్లాల ప్రకారం) :** ఈ జిల్లాల్లో వాహనాలు ఎక్కువ తిరగకపోయినప్పటికీ తిరిగినట్లుగా చూపిస్తూ బిల్లులు పొందుతున్నారు. కొంత మంది అధికారులు తమ సొంత వాహనాలను వాడుతూ అద్దె పొందుతున్నారు.
- ❖ **మహబూబ్‌నగర్ ఉమ్మడి జిల్లాలో :** కొంత మంది అధికారులు తమ సొంత వాహనాలను వాడి బిల్లులు పొందడమే కాకుండా, కాంట్రాక్టర్ల ద్వారా డీజిల్ పోయించుకుంటున్నారని తేలింది.
- ❖ **వరంగల్ ఉమ్మడి జిల్లాలో :** సొంత వాహనాలను ఎంగేజ్ చేసుకుని, బంధువులు, స్నేహితుల పేర్లపై అద్దె తీసుకుంటున్నారు.



వెండితెర



అర్జున్‌రెడ్డి
ప్రియా 70ఎంఎం(కామారెడ్డి)
11.15, 2.15, 6.15, 9.15

ఫిదా
ప్రియాఏసియన్ (కామారెడ్డి)
11.15, 2.15, 6.15, 9.15

జయ జానకి నాయక
దర్శన్ డీలక్స్ (కామారెడ్డి)
11.15, 2.15, 6.15, 9.15

వివేకం
శాంతి (కామారెడ్డి)
11.15, 2.15, 6.15, 9.15

కార్మికులను వేధిస్తున్నారు



డిపో ఎదుట ధర్నా చేస్తున్న ఆర్టీసీ తెలంగాణ మజ్దూర్ యూనియన్ సభ్యులు

కామారెడ్డి క్రైం: ఆర్టీసీ కార్మికులపై అక్రమ చార్జ్‌షీట్లు, అక్రమ సస్పెన్షన్లు, అక్రమ రిమూవల్స్, అక్రమ డెబిట్స్‌లను వెంటనే ఎత్తివేయాలని ఆర్టీసీ కార్మికులు ఆందోళనకు దిగారు. జిల్లా కేంద్రంలోని ఆర్టీసీ డిపో కార్యాలయం ఎదుట తెలంగాణ మజ్దూర్ యూనియన్ ఆధ్వర్యంలో మంగళవారం ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు రంజిత్‌రెడ్డి, నారాయణ మాట్లాడుతు డిపో మేనేజర్ ఏకపక్ష నిర్ణయాలను వ్యతిరేకిస్తున్నట్లు తెలిపారు. నూతనంగా ఏర్పాటు అయిన కామారెడ్డి జిల్లాకు నూతన ఎక్స్‌ప్రెస్ సూపర్ లగ్జరీ బస్సులను ప్రారంభించాలని డిమాండ్ చేశారు. డిపోలో 70 కొత్త టిమ్ మిషన్ల వెంటనే తెప్పించాలన్నారు. డబుల్ డ్యూటీలకు వెళ్లిన కార్మికునికి డ్యూ ఆఫ్‌లు ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ డివిజన్ కార్యదర్శి కృష్ణమూర్తి, డిపో సలహాదారు హరినాథ్, ప్రతినిధులు సీతారాములు, కేసిరెడ్డి, సంగారెడ్డి, ఎల్పీరావు, దేవేందర్, సుభాష్ పాల్గొన్నారు.

అడవి పందుల దాడిలో మక్కపంట ధ్వంసం



ధ్వంసమైన పంటను చూపుతున్న బాధితురాలు

భిక్కనూరు: మండలంలోని తిప్పాపూర్‌లో అడవి పందులు మంగళవారం వేకువజామున మక్కపంటను ధ్వంసం చేశాయి. గ్రామానికి చెందిన రైతు కుంట యశోదకు చెందిన రెండెకరాల మక్కపంటలో అడవి పందులు చొరబడి పూర్తిగా ధ్వంసం చేశాయి. రూ.60వేల పంటనష్టం జరిగిందని బాధిత రైతు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయమై వ్యవసాయ, రెవెన్యూ, అటవీశాఖాధికారులకు ఫిర్యాదు చేసినట్లు చెప్పారు.

ప్రభుత్వ పాఠశాల తనిఖీ



పాఠశాలను తనిఖీ చేస్తున్న ఎంఈవో

దోమకొండ: బీబీపేట మండలంలోని ఇస్సానగర్‌లో ఉన్న ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను మంగళవారం మండల విద్యాధికారి సంజీవ్‌రెడ్డి తనిఖీ చేశారు. ఉపాధ్యాయుల, విద్యార్థుల హాజరు పరిశీలించి సంతృప్తి వ్యక్తంచేశారు. ఆయన వెంట పాఠశాల ఉపాధ్యాయులు నాగభూషణం, రాజేందర్ తదితరులు ఉన్నారు.

కోర్టులో న్యాయవాదుల నిరసన



నిరసన వ్యక్తం చేస్తున్న న్యాయవాదులు

కామారెడ్డి క్రైం : కోర్టుల్లో కొనసాగుతున్న కేసుల విషయంలో హై కోర్టు జారీ చేసిన సర్క్యులర్‌ను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తు మంగళవారం కామారెడ్డి కోర్టు ఆవరణలో నల్లబ్యాడ్జీలను ధరించి న్యాయవాదులు నిరసన తెలిపారు. 2012 సంవత్సరం కంటే ముందుగా నమోదైన కేసులను వచ్చే ఏడాది మార్చి 31 నాటికి పరిష్కరించాలని ఇటీవల హై కోర్టు ఓ సర్క్యులర్ జారీ చేసినట్లు తెలిపారు.

ఇది కక్ష్యిదారులు ప్రయోజనాలకు భంగం కలిగించే విధంగా ఉందన్నారు. కోర్టు తీర్పుల్లో తొందరపాటు వ్యవహారం తగదన్నారు. భోజన విరామ సమయంలో నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో కామారెడ్డి బార్ అసోసియేషన్ అధ్యక్షుడు రత్నాకర్‌రావు, ఉపాధ్యక్షుడు చింతల గోపి, న్యాయవాదులు వీఎల్ నర్సింహారెడ్డి, బి.దామోదర్‌రెడ్డి, ప్రదీప్‌రెడ్డి, నంగునూరి శ్రీధర్, పల్లె చిరంజీవి, కాసర్ల శ్రీనివాస్, స్టీఫెన్ రాజు, శ్రీకాంత్, సీహెచ్.నారాయణ తదితరులు పాల్గొన్నారు.

టీఎన్‌జీవోస్ ఆధ్వర్యంలో పోస్టర్ల ఆవిష్కరణ



పోస్టర్లను ఆవిష్కరిస్తున్న టీఎన్‌జీవోస్ సభ్యులు

కామారెడ్డి క్రైం: పట్టణంలోని టీఎన్‌జీవోస్ జిల్లా కార్యాలయంలో మంగళవారం సీపీఎస్ రద్దు కోసం కార్యచరణ పోస్టర్లను టీఎన్‌జీవోస్ జిల్లా కన్వీనర్ దయానంద్ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో టీఎన్‌జీవోస్ ప్రతినిధులు నాగరాజు, సాయిలు, శ్రీనివాస్, నిరంజన్, వక్తవత్సలం, శ్రీనివాస్‌రెడ్డి, ముక్తార్, నవీన్, భూమయ్య తదితరులు పాల్గొన్నారు.

ఖిలాఫత్ దివస్‌కు తపస్ మద్దతు

సెప్టెంబర్ 1న తలపెట్టిన ధర్నా కార్యక్రమానికి తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర నాయకత్వం సంపూర్ణ మద్దతును ప్రకటించిందని జిల్లా అధ్యక్షుడు ఉప్పు నూతుల రమేశ్‌గౌడ్ తెలిపారు. జిల్లా కేంద్రంలోని తపస్ కార్యాలయంలో మంగళవారం విలేకరులతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో తపస్ రాష్ట్ర కార్యదర్శి బి.రాఘవరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు రాంచంద్రం, కార్యదర్శులు లక్ష్మిపతి, దత్తాచారీ, ఆంజనేయులు, కార్యవర్గ సభ్యులు రాజశేఖర్, గిరి, రమేశ్‌రెడ్డి, సంగమేశ్వర్, శశిధర్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ బూత్‌కమిటీ పత్రాల అందజేత



తాహెర్‌కు పత్రాలను అందజేస్తున్న చంద్రకాంత్‌రెడ్డి

భిక్కనూరు: మండలంలోని అన్ని గ్రామాల్లోని 53 బూత్‌కమిటీలకు సంబంధించి కాంగ్రెస్ సభ్యులకు సంబంధించిన పత్రాలను మండల అధ్యక్షుడు చంద్రకాంత్‌రెడ్డి మంగళవారం కాంగ్రెస్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు తాహెర్‌బిన్‌హుందాన్‌కు అందజేశారు. ఆయన వెంట కాంగ్రెస్ యువజన విభాగం ప్రధాన కార్యదర్శి రాజు, నాయకులు గంగాధర్, పాండు ఉన్నారు.

నేడు టీఆర్ఎస్ నియోజకవర్గ సమావేశం

కామారెడ్డి క్రైం : జిల్లా కేంద్రంలోని రేణుకాదేవి ఫంక్షన్‌హాల్‌లో నేడు టీఆర్ఎస్ నియోజకవర్గ స్థాయి కార్యకర్తల సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు పట్టణ ప్రధాన కార్యదర్శి ఇప్ప శ్రీనివాస్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉదయం 11 గంటల వరకు హాజరు కావాలని కోరారు.

సంక్షిప్తంగా..

రైతుమిత్ర సంఘానికి హార్వెస్టర్ పంపిణీ



హార్వెస్టర్ తాళంచెవిని అందిస్తున్న మంత్రులు జూపల్లి, పోచారం

భిక్కనూరు: మండలం లోని తిప్పాపూర్ గ్రామానికి చెందిన శ్రీ రాజరాజేశ్వర రైతుమిత్ర సం ఘానికి యంత్రలక్ష్మి పథకం కింద ప్రభుత్వం మంజూరు చేసిన రూ. కోటి 50 లక్షల విలువ చేసే చెరుకు హార్వెస్టర్‌ను 3ట్రాక్టర్లను చెరుకును తరలించే ట్రాలీలను పంచాయితీరాజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, మంత్రి పోచారం శ్రీనివాస్‌రెడ్డి, ప్రభుత్వవిప్ గంపగోవర్ధన్ మంగళవారం పంపిణీ చేశారు. రైతుమిత్ర సంఘం అధ్యక్షుడు వంగేటి సాయిరెడ్డికి యంత్రం యొక్క తాళం చెవిలను అందించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ నందరమేశ్, ఎంపీపీ సుదర్శన్, మార్కెట్ కమిటీ చైర్మన్ అమృత్‌రెడ్డి, సీడీసీ డైరెక్టర్ బల్వంత్‌రావు, విండో చైర్మన్ నర్సారెడ్డి, రైతునాయకులు వంగేటి దుర్గారెడ్డి, ఏనుగు వెంకట్‌రెడ్డి, కమలాకర్, రాజయ్య, నర్సారెడ్డి, విఠల్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, ధర్మయ్య పాల్గొన్నారు.

సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ



చెక్కును అందజేస్తున్న జెడ్పీటీసీ

మాచారెడ్డి/రామారెడ్డి(ఎల్లారెడ్డి): మండలంలోని మాచారెడ్డి, రామారెడ్డి మండలాల్లోని పలు గ్రామాల బాధితులకు మంగళవారం కామారెడ్డి ఆర్ అండ్‌బీ అతిథి గృహంలో మాచారెడ్డి జడ్పీటీసీ సభ్యురాలు గ్యార లక్ష్మి పెద్ద సాయిలు చెక్కులను పంపిణీ చేశారు. ఆరెపల్లి గ్రామానికి చెందిన నర్సయ్యకు రూ.39వేలు, రామారెడ్డి మండలం అన్నారం గ్రామానికి చెందిన బాల్‌రాజ్‌కు రూ.60వేలు, ఘన్‌పూర్ బుజ్జికి రూ.లక్ష 25 వేలు, ఎల్లంపేట గ్రామానికి చెందిన బాలయ్యకు రూ.60వేలు, ఫరీదుపేట వెంకట్‌రాములు రూ.19వేల చెక్కులను అందజేశారు. టీఆర్ఎస్ నేతలు కే.బాల్‌రాజ్, యెల్లారెడ్డి, రాజనర్సు, రాజిరెడ్డి పాల్గొన్నారు.

ఇంటర్వ్యూ

చిన్నారెడ్డి
ఎంపీడీవో కామారెడ్డి
అంశం : మరుగుదొడ్ల నిర్మాణం



కామారెడ్డి రూరల్ :

- ● మండలంలో ఎన్ని గ్రామపంచాయతీలు ఉన్నాయి. మరుగుదొడ్ల నిర్మాణం ఎంతవరకు పూర్తయ్యాయి.
- ■ మండలంలోని 17 గ్రామపంచాయితీలు ఉన్నాయి. 9 గ్రామ పంచాయితీల పరిధిలో నిర్మాణాలు పూర్తయ్యాయి.
- ● మిగితా గ్రామాల్లో ఓడీఎఫ్ పనులు ఎలా సాగుతున్నాయి?
- ■ ఓడీఎఫ్ పనులను త్వరితగతిన పూర్తి చేసి లక్ష్యాన్ని చేరుకోవాలని ఎప్పటికప్పుడు అధికారులను ఆదేశిస్తున్నాం. ఈనెలాఖరులోగా పూర్తయ్యేట్లు చూస్తాం.
- ● మరుగుదొడ్ల నిర్మించుకోని వారిపై ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు ?
- ■ ఇది వరకే అలాంటి వారికి నోటీసులు జారీ చేశాం. అక్టోబర్ 2తేదీ వరకల్లా నిర్మాణాలు చేపట్టకపోతే ప్రభుత్వం ద్వారా అందుతున్న సంక్షేమ పథకాలు నిలిపివేస్తాం.
- ● ఓడీఎఫ్ పనుల్లో అధికారుల అలసత్వం కనిపిస్తుందనే విమర్శలు ఉన్నాయి ఏ మాంటారు?
- ■ అలాంటిదేమి లేదు. అధికారులు ఓడీఎఫ్ పనులను ఏ విధంగా చేపడుతున్నారో ఎప్పటికప్పుడు పర్యావేక్షిస్తున్నాం. అలసత్వం కనబరిస్తే శాఖపరమైన చర్యలు తీసుకుంటాం.

తొలి రాజ్యాంగ సవరణ చట్టాన్ని సవాలు చేసిన కేసు?



కొప్పుల మల్లేశం
అసిస్టెంట్ ప్రొఫెసర్,
ప్రభుత్వ కళాశాల.



మాదిరి ప్రశ్నలు

1. స్వాతంత్ర్యానంతరం తొలి భాషాప్రయుక్త రాష్ట్రం ఏ సంవత్సరంలో ఏర్పడింది?
1) 1948 2) 1953
3) 1955 4) 1956

2. భారత్, బ్రిటిష్ రాజ్యాంగాల్లో ఉండే సాధారణ అంశాలు ఏవి?
ఎ) సమన్యాయ పాలన
బి) ఏక పౌరసత్వం
సి) డాక్ట్రిన్ ఆఫ్ ప్లెజర్
డి) తాత్కాలిక సభాధ్యక్షుడు
1) ఎ, బి 2) ఎ, బి, సి
3) ఎ, బి, డి 4) ఎ, బి, సి, డి

3. జమ్ము-కశ్మీర్ రాష్ట్రానికి సంబంధించి కింది వాటిలో సరికానిది ఏది?
1) అసెంబ్లీ పదవీ కాలం ఆరేళ్లు
2) గవర్నర్ కనీస వయసు 30 ఏళ్లు
3) విధాన పరిషత్ సభ్యుల సంఖ్య - 36
4) తొలిసారి రాష్ట్రపతి పాలన - 1984

4. భారతదేశంలో ప్రధానమంత్రి అధికారం కింద పేర్కొన్న ఏ సందర్భంలో బలహీనమవుతుంది?
1) సంకీర్ణ ప్రభుత్వం వల్ల
2) పార్లమెంటరీ ప్రభుత్వం వల్ల
3) ఏక పార్టీ ఆధిపత్యం వల్ల
4) అత్యవసర అధికారాల వల్ల

5. భారత రాజ్యాంగం ప్రకారం, బలహీన వర్గాలకు విద్యా, ఉద్యోగాల్లో రిజర్వేషన్లు అనేవి..?
1) ఆదేశిక సూత్రాలు
2) సంక్షేమ సూత్రాలు
3) ప్రాథమిక హక్కులు
4) పౌరహక్కులు

6. భారతదేశంలో 'నిర్ణయీకరణ'కు అత్యున్నత వేదిక ఏది?
1) సుప్రీంకోర్టు
2) పార్లమెంట్ 3) రాజకీయ పార్టీలు
4) గ్రామసభ

7. భారత పార్లమెంట్‌ను రాష్ట్రపతి 'ప్రోరోగ్' చేస్తారు. దీని అర్థం?
1) లోక్‌సభను రద్దు చేయడం
2) పార్లమెంట్‌ను సమావేశ పరచడం
3) పార్లమెంట్ సమావేశాలను ముగించడం
4) పార్లమెంట్‌ను ఉద్దేశించి రాష్ట్రపతి ప్రసంగించడం

8. రాజ్యాంగంలోని ఏ ఆర్టికల్ ప్రకారం, రాజ్యాంగాన్ని వ్యాఖ్యానించే అధికారం సుప్రీంకోర్టుకు ఉంది?
1) 142 2) 144
3) 146 4) 147

9. భారత రాజ్యాంగంలో 'పీఠిక' అనేది?
1) షెడ్యూళ్లలో అంతర్భాగం
2) భాగాల్లో అంతర్భాగం
3) ఆర్టికళ్లలో అంతర్భాగం
4) రాజ్యాంగంలో ప్రత్యేకంగా ఉండే అంతర్భాగం

10. దేశంలో అతిపెద్ద హైకోర్టు 'అలహాబాద్ హైకోర్టు' ఏ సంవత్సరంలో ఏర్పడింది?
1) 1866 2) 1871
3) 1884 4) 1862

11. రాష్ట్ర స్థాయిలో విధాన సభ ఆమోదించిన సాధారణ బిల్లును విధాన పరిషత్ గరిష్టంగా ఎంతకాలం జాప్యం చేయగలుగుతుంది?
1) ఒక నెల 2) మూడు నెలలు
3) నాలుగు నెలలు 4) ఆరు నెలలు

12. మండల సంఘాలు (జోనల్ కౌన్సిల్స్) అనేవి?
1) రాజ్యాంగబద్ధమైనవి
2) సలహా సంఘాలు
3) కార్య నిర్వాహక సంస్థలు
4) శాసనపర సంస్థలు

13. రాజ్యాంగ సవరణ మొదటగా ఎక్కడ నుంచి ప్రారంభమవుతుంది?
1) రాజ్యసభలో 2) లోక్‌సభలో
3) రాజ్యసభలో లేదా లోక్‌సభలో
4) రాజ్యసభలో, లోక్‌సభలో లేదా రాష్ట్ర శాసనసభలో

14. జాతీయ వేతన సవరణ కమిషన్ మొదటి చైర్మన్ ఎవరు?
1) రవీంద్ర వర్మ
2) వి.టి. కృష్ణమాచారి
3) ఎస్.ఎన్. ముఖర్జీ
4) వరదాచారి అయ్యర్

15. కింది వాటిలో నిర్ణీత కాల పరిమితి లేని పదవి ఏది?
1) అటార్నీ జనరల్
2) యూపీఎస్సీ చైర్మన్
3) కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్
4) ప్రధాన ఎన్నికల కమిషనర్

16. జిల్లా కలెక్టర్ ఏ శాఖ పరిధిలోకి వస్తాడు?
1) రెవెన్యూ 2) ఫైనాన్స్
3) ప్రణాళిక శాఖ
4) సాధారణ పరిపాలన శాఖ

17. కింది వాటిలో ప్రాథమిక హక్కు ఏది?
1) ఎస్సీ, ఎస్టీలకు పదోన్నతుల్లో రిజర్వేషన్లు
2) ఎస్సీ, ఎస్టీలకు లోక్‌సభ, అసెంబ్లీల్లో రిజర్వేషన్లు
3) ఎస్సీ, ఎస్టీలకు స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు
4) పైవన్నీ

18. కేంద్ర, రాష్ట్రాల సంబంధాల పునఃపరిశీలనకు ఎం.ఎం. పూంఛీ కమిషన్‌ను వేసిన ప్రధాని ఎవరు?
1) అటల్ బిహారీ వాజ్‌పేయి
2) మన్మోహన్ సింగ్
3) వి.పి. సింగ్ 4) దేవెగౌడ

19. కింది వారిలో 1966లో తాష్కెంట్ ఒప్పందంపై సంతకాలు చేసిందెవరు?
1) ఎల్.బి. శాస్త్రి, జుల్ఫికర్ అలీభుట్టో
2) ఎల్.బి. శాస్త్రి, ఆయూబ్ ఖాన్
3) ఇందిరాగాంధీ, జుల్ఫికర్ అలీ భుట్టో
4) ఇందిరాగాంధీ, ఆయూబ్ ఖాన్

20. లోక్‌సభకు తొలిసారి 'హంగ్' ఏ సంవత్సరంలో ఏర్పడింది?
1) 1977 2) 1971
3) 1989 4) 1991

21. కింది వాటిలో హైకోర్టు లేని నగరం ఏది?
1) రాంచీ 2) బిలాస్‌పూర్
3) డెహ్రాడూన్ 4) అహ్మదాబాద్

22. 'ఆపరేషన్ విజయ్' ద్వారా భారత్‌లో విలీనమైన రాష్ట్రం?
1) పుదుచ్చేరి 2) సిక్కిం
3) గోవా 4) జమ్ము-కశ్మీర్

23. కింది వారిలో భారత్‌లో వైస్రాయ్, గవర్నర్ జనరల్‌గా పనిచేసిన వారెవరు?
1) లార్డ్ కానింగ్, లార్డ్ రీడింగ్
2) లార్డ్ కానింగ్, మౌంట్ బాటెన్
3) మౌంట్ బాటెన్, లార్డ్ రీడింగ్
4) లార్డ్ వెల్లింగ్టన్, లార్డ్ మెకాలే

24. కొంతమంది విధాన పరిషత్ సభ్యులను విధాన సభ సభ్యులు ఎన్నుకునే విధానాన్ని ఏ దేశ రాజ్యాంగం నుంచి స్వీకరించారు?
1) జర్మనీ 2) దక్షిణాఫ్రికా
3) నార్వే 4) ఫ్రాన్స్

25. రాజ్యాంగాన్ని అధికారికంగా హిందీ, అరబిక్ భాషల్లోకి తర్జుమా చేసిన సంవత్సరాలు వరుసగా?
1) 1987, 2007 2) 1987, 2014
3) 1997, 2014 4) 1997, 2007

26. 1946లో భారతదేశంలో తాత్కాలిక ప్రభుత్వం దేని ప్రకారం ఏర్పడింది?
1) రాజాజీ ఫార్ములా
2) వేవెల్ ప్లాన్
3) కేబినెట్ మిషన్ ప్లాన్
4) మౌంట్ బాటెన్ ప్లాన్

27. "Constitution Government in India" గ్రంథ రచయిత ఎవరు?
1) బార్కర్ 2) గ్రాన్‌విల్ ఆస్టిన్
3) జె.ఆర్. శివాక్ 4) ఎం.వి. పైలీ

28. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సర్వీసు నిబంధనలను తెలిపే ఆర్టికల్ ఏది?
1) 307 2) 309
3) 314 4) 317

29. కొత్తగా ఒక రాష్ట్రాన్ని ఏర్పాటు చేస్తే సవరించాల్సిన షెడ్యూళ్లు ఏవి?
1) 1, 2 2) 1, 3
3) 1, 4 4) 1

30. భారత రాజ్యాంగంలోని ఎనిమిదో షెడ్యూల్‌లో ఉన్న 22 భాషల్లో కింది వాటిలో లేని భాషలు?
1) ఇంగ్లిష్, రాజస్థానీ
2) కశ్మీరీ, ఉర్దూ
3) సంస్కృతం, కొంకణి
4) డోగ్రీ, సంతాలీ

31. భారత రాజ్యాంగంలో అంతర్రాష్ట్ర వ్యాపారం గురించి ఏ భాగంలో పేర్కొన్నారు?
1) 12 2) 13
3) 14 4) 15

32. రాజకీయ పార్టీలు, అవి ఏర్పడిన సంవత్సరాల సరైన వరస క్రమం ఏది?
ఎ) డి.ఎం.కె బి) అకాలీదళ్
సి) శివసేన డి) నేషనల్ కాన్ఫరెన్స్
1) బి, సి, ఎ, డి 2) ఎ, బి, డి, సి
3) బి, డి, ఎ, సి 4) బి, ఎ, సి

33. కింద పేర్కొన్న ఏయే సంవత్సరాల్లో మనదేశం అణు ప్రయోగం నిర్వహించింది?
1) 1974, 1996 2) 1976, 1996
3) 1974, 1998 4) 1976, 1998

34. ఆర్టికళ్లకు సంబంధించి కింది వాటిలో సరికాని జత ఏది?
1) బిరుదుల నిషేధం – ఆర్టికల్ 18
2) బాల కార్మిక వ్యవస్థ నిషేధం – ఆర్టికల్ 23
3) మద్యపాన నిషేధం – ఆర్టికల్ 47
4) వివక్షత నిషేధం – ఆర్టికల్ 15

35. భారత రాష్ట్రపతికి ఏ బిల్లుల విషయంలో నిరపేక్ష వీటో అధికారం ఉంటుంది?
1) పబ్లిక్ బిల్లులు
2) ప్రైవేట్ బిల్లులు 3) సాధారణ బిల్లులు
4) పైవన్నీ

36. 'పోటా' బిల్లు విషయంలో పార్లమెంట్ ఉభయ సభల సంయుక్త సమావేశానికి అధ్యక్షత వహించిన వారెవరు?
1) జి.ఎం.సి. బాలయోగి
2) పి.ఎ. సంగ్మా 3) పి.ఎం. సయీద్
4) మనోహర్ జోషీ

37. ఆర్టికల్ 360 ప్రకారం, రాష్ట్రపతి విధించే ఆర్థిక అత్యవసర పరిస్థితి గరిష్ట కాల పరిమితి?
1) ఏడాది 2) రెండేళ్లు
3) మూడేళ్లు 4) అనిశ్చితం

38. అతి ఎక్కువ వయసులో భారత ప్రధాని అయిన వ్యక్తి?
1) చరణ్‌సింగ్ 2) మొరార్జీ దేశాయ్
3) అటల్ బిహారీ వాజ్‌పేయి
4) చంద్రశేఖర్

39. "A Foreign Policy of India" పుస్తక రచయిత ఎవరు?
1) ఐ.కె. గుజ్రాల్ 2) వి.పి. సింగ్
3) జవహర్ లాల్ నెహ్రూ
4) దేవెగౌడ

40. మైనారిటీ ప్రభుత్వం అంటే?
1) మైనారిటీలకు ప్రాధాన్యం ఇచ్చేది
2) మైనారిటీలు అధికారం చేపట్టడం
3) సాధారణ మెజారిటీ కూడా లేని ప్రభుత్వం
4) సంకీర్ణ ప్రభుత్వానికి మరోపేరు

41. కింది వాటిలో ఇప్పటి వరకు తెలుగువారు చేపట్టని పదవులు ఏవి?
ఎ) లోక్‌సభ స్పీకర్
బి) సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి
సి) ఉపరాష్ట్రపతి
డి) ఉప ప్రధానమంత్రి
1) బి, డి 2) ఎ, బి
3) ఎ, డి 4) డి

42. పార్లమెంట్‌లో నిర్వహించే 'జీరో అవర్'ను ఏ సంవత్సరం నుంచి ప్రత్యక్ష ప్రసారం చేస్తున్నారు?
1) 1994 2) 2004
3) 2008 4) 2010

43. పండిట్ గోవింద్ వల్లభ్ పంత్ పేరుతో ఇచ్చే 'ఉత్తమ పార్లమెంటేరియన్ అవార్డు' పొందిన ఏకైక మహిళ ఎవరు?
1) ఇందిరాగాంధీ 2) మీరాకుమార్
3) సుమిత్రా మహాజన్
4) సుష్మా స్వరాజ్

44. ప్రత్యేక సెలవుతో కూడుకున్న వివాదాల (SLP) గురించి తెలిపే ఆర్టికల్ ఏది?
1) 134 2) 136
3) 137 4) 138

45. తొలి రాజ్యాంగ సవరణ చట్టాన్ని సవాల్ చేసిన కేసు?
1) చంపకం దొరై రాజన్ కేసు
2) ఎ.కె. గోపాలన్ కేసు
3) బెలా బెనర్జీ కేసు
4) శంకరీ ప్రసాద్ కేసు

46. 'మంత్రాలయం' అని ఏ రాష్ట్ర సచివాలయ భవనాన్ని పిలుస్తారు?
1) మధ్యప్రదేశ్ 2) మహారాష్ట్ర
3) కర్ణాటక 4) ఉత్తరప్రదేశ్

47. 'ఉన్నత విద్యా పరిశోధన' ఏ జాబితాలోని అంశం?
1) కేంద్ర జాబితా 2) రాష్ట్ర జాబితా
3) ఉమ్మడి జాబితా 4) అవశిష్ట అంశం

48. కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్(కాగ్) నివేదిక 'శవపరీక్ష' లాంటిదని విమర్శించిన వారెవరు?
1) వి.కె. షుంగ్లూ 2) పాల్ ఆపిల్ బీ
3) సి.జి. సోమయ్య
4) ఎం.పి. శర్మ

49. స్థానిక సంస్థల్లో మహిళలకు 50% రిజర్వేషన్లు కల్పించిన తొలి రాష్ట్రం ఏది?
1) రాజస్థాన్ 2) మధ్యప్రదేశ్
3) కేరళ 4) బిహార్

50. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ ఏ సంవత్సరంలో అమల్లోకి వచ్చింది?
1) 2010 2) 2011
3) 2012 4) 2013

సమాధానాలు

1) 2	2) 2	3) 4	4) 1	5) 3
6) 2	7) 3	8) 4	9) 4	10) 1
11) 3	12) 2	13) 3	14) 4	15) 1
16) 4	17) 1	18) 2	19) 2	20) 3
21) 3	22) 3	23) 2	24) 3	25) 2
26) 3	27) 4	28) 2	29) 3	30) 1
31) 2	32) 3	33) 3	34) 2	35) 2
36) 3	37) 4	38) 2	39) 1	40) 3
41) 4	42) 2	43) 4	44) 2	45) 4
46) 2	47) 1	48) 2	49) 4	50) 3



N. Vijayender Reddy

GENERAL AWARENESS

1. Union Home Minister Rajnath Singh attended a meeting of the Shanghai Cooperation Organization (SCO) on disaster prevention and relief held in August 2017 in Cholpon Ata, a resort town in:
1) Kazakhstan 2) Tajikistan
3) Kyrgyzstan 4) Uzbekistan
5) None of these

2. Who was sworn in as the 45th Chief Justice of India on August 28, 2017?
(He succeeded Justice J.S. Khehar)
1) Justice Deepak Gupta
2) Justice Dipak Misra
3) Justice Arun Mishra
4) Justice Ranjan Gogoi
5) Justice Kurian Joseph

3. Who won the 2017 Mark Twain Prize for American Humor?
(It is awarded by the John F. Kennedy Center for the Performing Arts)
1) Bill Murray
2) Eddie Murphy
3) David Letterman
4) Neil Simon
5) None of these

4. Where was the 2017 Global Platform for Disaster Risk Reduction held?
1) Geneva, Switzerland
2) New York, USA
3) Cancun, Mexico
4) Havana, Cuba
5) Nairobi, Kenya

5. Prime Minister Narendra Modi laid the foundation stone of the Indian Agricultural Research Institute (IARI) on May 26, 2017 at Gogamukh in:
1) Bihar
2) Odisha 3) West Bengal
4) Assam
5) Arunachal Pradesh

6. Who was the winner of the first ever genderless award at the MTV Movie & TV Awards in May 2017?
1) Emma Stone
2) Megan Fox
3) Emma Watson
4) Anne Hathaway
5) Natalie Portman

7. Who is the first Bollywood actor to speak at the TED Talks?
(TED stands for Technology, Entertainment and Design)
1) Akshay Kumar
2) Shah Rukh Khan
3) Aamir Khan
4) Amitabh Bachchan
5) None of these

8. The Organization of American States (OAS) is headquartered in:
1) Ottawa 2) Santiago
3) Mexico City
4) Washington, D.C.
5) Buenos Aires

9. Which country announced its intention to withdraw from the Organization of American States in April 2017?
1) Bolivia 2) Cuba
3) Venezuela 4) Costa Rica
5) Ecuador

10. Donald Trump became the first sitting US President to visit the Western Wall in May 2017. It is a holy site located in:
1) Israel 2) Vatican
3) Saudi Arabia
4) Germany 5) Italy

11. S. Ramassamy passed away on May 15, 2017. He was the former Chief Minister of:
1) Kerala 2) Puducherry
3) Tamil Nadu 4) Goa
5) Karnataka

12. The United Nations Organization has established a medal in recognition and commemoration of those who have lost their lives as a result of UN peacekeeping operations. It is named after which of the following Secretaries-General of the UNO?
1) Trygve Lie
2) Dag Hammarskjold
3) U Thant
4) Kurt Waldheim
5) Boutros Boutros-Ghali

13. The International Day of United Nations Peacekeepers is celebrated on:
1) March 29 2) April 29
3) May 29 4) June 29
5) July 29

14. Jonathan Demme passed away recently. He won the Academy Award for Best Director in 1991 for which of the following films?
1) Philadelphia
2) Beloved
3) A Master Builder
4) The Silence of the Lambs
5) Rachel Getting Married

15. Who became the first woman to climb Mount Everest eight times in May 2017?
1) Maya Gurung
2) Pema Diki Sherpa
3) Lhakpa Sherpa
4) Nimdoma Sherpa
5) Pujan Acharya

16. Which is the first country to have national plan for disaster risk reduction?
1) Australia 2) Canada
3) UK 4) India
5) Mexico



BANK POs, Clerks & Groups

17. Who has been appointed as the Director General of the Indo-Tibetan Border Police (ITBP)?
1) R.K. Pachnanda
2) Rajiv Jain
3) K. Durga Prasad
4) Anil Dasmana
5) Rajiv Rai Bhatnagar

18. Which former Union Minister is the author of the book "Hope in a Challenged Democracy: An Indian Narrative"?
1) Natwar Singh
2) Jairam Ramesh
3) P. Chidambaram
4) Ashwani Kumar
5) Jaswant Singh

19. The 15th edition of Indo-French naval exercise was held in April 2017. It is known as:
1) Indra 2) Yudh Abhyas
3) Varuna 4) Sampreeti
5) Konkan

20. Which of the following days was celebrated on April 22, 2017?
1) Science Day
2) Earth Day
3) Technology Day
4) Diabetes Day
5) None of these

21. Who received the P.C. Chandra Puraskar in April 2017?
1) Kailash Satyarthi
2) Gulzar
3) Sourav Ganguly 4) Rekha
5) Hema Malini

22. Which of the following countries currently has an Indian-Origin Prime Minister?
1) Canada 2) Ireland
3) Poland 4) Australia
5) New Zealand

23. Which State government has signed a Memorandum Of Understanding (MOU) with IIT Khargpur for the development of a Happiness Index?
1) Punjab 2) Haryana
3) Madhya Pradesh
4) Andhra Pradesh
5) West Bengal

24. Hubert Minnis was elected as the new Prime Minister of which of the following countries in May 2017?
1) Haiti 2) Cuba
3) Panama 4) Bahamas
5) Dominican Republic

25. Kumarakom Bird Sanctuary is situated in which of the following States?
1) Tamil Nadu
2) Kerala 3) Goa
4) Karnataka
5) Rajasthan

26. Who was crowned Miss teen Universe 2017 in Managua, the capital city of Nicaragua?
1) Samantha Pierre (Canada)
2) Ary Trava (Mexico)
3) Srishti Kaur (India)
4) Nicole Obando (Costa Rica)
5) None of these

27. Who is the Present Prime Minister of France?
1) Emmanuel Macron
2) Edouard Philippe
3) Bernard Cazeneuve
4) Manuel Valls
5) Francois Hollande

28. Who was conferred with the first Bhairon Singh Shekhawat Lifetime Achievement Honor in Public Service in May 2017?
1) Vasudhara Raje
2) Mamata Banerjee
3) Manik Sarkar
4) Pawan Kumar Chamling
5) Naveen Patnaik

29. Which private bank has launched a new trading platform called "Selfie" for its customers?
1) Yes Bank
2) Axis Bank
3) Federal Bank
4) Kotak Mahindra Bank
5) South Indian Bank

30. According to a recently released survey, which railway station is the dirtiest among 75 busiest stations in India?
1) Bhopal 2) Indore
3) Darbhanga 4) Beas
5) Jammu

31. Which of the following micro finance institutions became a commercial bank?
1) Disha 2) Janalakshmi
3) Ujjivan 4) Bandhan
5) Equitas

32. In which country is the International Criminal Court (ICC) located?
1) Italy 2) Netherlands
3) France 4) Switzerland
5) Russia

33. Which of the following regulates commodities market?
1) FCI 2) IRDAI
3) SEBI 4) RBI
5) PFRDA

34. Vinay Mohan Kwatra has been appointed as India's Ambassador to?
1) Russia 2) Germany
3) Ukraine 4) France
5) Spain

35. "SIMBEX-17" is the bilateral naval exercise between India and:
1) South Korea
2) Sudan 3) Singapore
4) Seychelles
5) Slovakia

36. Which football team won the prestigious I-League title in April 2017?
1) Mohan Bagan
2) Minerva Punjab
3) Aizawl 4) East Bengal
5) Shillong Lajong

37. Valtteri Bottas Won the Russian Formula One Grand Prix title recently. He belongs to?
1) Russia 2) Finland
3) Australia 4) Argentina
5) Germany

38. Who won the Italian Open tennis title in Rome in May 2017?
1) Novak Djokovic
2) Rafael Nadal
3) Dominic Thiem
4) Alexander Zverev
5) Carlos Moya

39. Who won the Reykjavik Open Chess tournament in Iceland in April 2017?
1) Anish Giri
2) Abhijeet Gupta
3) Gata Kamsky
4) John Pigott
5) None of these


40. Which Indian won the Women's title in the Asian Continental Blitz Chess championship in Chengdu, China in May 2017?
1) Padmini Rout
2) Dronavalli Harika
3) Mary Ann Gomes
4) R. Vaishali
5) Soumya Swaminathan

KEY

1) 3	2) 2	3) 3	4) 3
5) 4	6) 3	7) 2	8) 4
9) 3	10) 1	11) 2	12) 2
13) 3	14) 4	15) 3	16) 4
17) 1	18) 4	19) 3	20) 2
21) 1	22) 2	23) 3	24) 4
25) 2	26) 3	27) 2	28) 4
29) 3	30) 3	31) 4	32) 2
33) 3	34) 4	35) 3	36) 3
37) 2	38) 4	39) 1	40) 4

నీడను గుర్తించండి

పక్కన ఇచ్చిన 4 నీడల్లో రంగులలో ఉన్న కుందేలు నీడ ఏదో గుర్తించండి



గుర్తించండి

కింద ఇచ్చిన బొమ్మల పేర్లు పజిల్‌లో ఎక్కడ ఉన్నాయో గుర్తించండి

car	h	o	m	e	a	b
lip	m	y	p	p	r	q
worm	r	o	i	a	s	y
yoyo	o	y	l	n	s	u
home	w	o	t	d	u	i
panda	c	a	r	a	e	f

దారి కనుక్కోండి

మధ్యలో ఉన్న వంకాయ, ఉల్లిగడ్డ, బీరకాయ దగ్గరికి బయటి నుంచి టమాటా వెళ్లాలి. వెళ్లే దారి చూపండి.



నాన్నా చెప్పవా?

పేరుపెట్టి పిలిస్తే పందులు స్పందిస్తాయా?



మనుషులను పక్కన పెడితే, మిగతా జంతువులలోకి చింపాంజీలు చాలా తెలివైనవి. ఇక ఆ తరువాత మూడు స్థానాలనూ వరుసగా డాల్ఫిన్లు, ఏనుగులు, పందులు ఆక్రమిస్తాయి. అంటే తెలివైన జంతువుల్లో పందులది నాలుగో స్థానమన్న మాట. మనం పెంచుకునే జంతువులకు గాని, మనకు తరచూ ఎదురయ్యే జంతువులకిగానీ మనం ఏదన్నా పేరు పెట్టి పిలవడం మొదలుపెడితే దానిని అర్థం చేసుకోడానికి, అంటే అది 'తన పేరే' అని తెలుసుకోవడానికి ఒక్కో జంతువుకీ ఒక్కో సమయం పడుతుంది. ఆవులు, గేదెలు, మేకలు, ఎలుకలు, కుక్కలు, పిల్లులు, గుర్రాల వంటి ఎన్నో జంతువులు ...మనమేదైనా పేరు పెట్టి పిలిస్తే చక్కగా స్పందిస్తాయి. ఆఖరికి కొన్ని పక్షులు కూడా తమకుపెట్టిన పేరుని అర్థం చేసుకోగల్గుతాయి. అయితే దీనిని గుర్తించడానికి కొన్ని జంతువులు కేవలం కొన్ని వారాల సమయమే తీసుకుంటే మరికొన్ని జంతువులు కొన్ని నెలల సమయాన్ని తీసుకుంటాయి. అంతే తేడా. మనం పెంచుకునే పందికి గాని, రోజూ మన ఇంటి ముందు నుంచి పోయే పందికిగాని ఓ పేరుని పెట్టి పిలవడం మొదలు పెడితే కేవలం రెండు–మూడు వారాలలోనే దానికి ఆ విషయం అర్థమవుతుంది. మన పిలుపుకి, మాటలకి తగినట్లుగా అది స్పందించడం కూడా మొదలుపెడుతుంది. కుక్కలు తమ 'పేరుని' గుర్తించడానికి సాధారణంగా నెల రోజులకుపైగా సమయాన్ని తీసుకుంటాయి. వాటితో పోలిస్తే ఈ విషయంలో పందులు చాలా తెలివైనవని చెప్పవచ్చు. అన్నట్లు మనుషులకు ఎంతో అవసరమైన ఇన్సులిన్‌తో సహా, 40 రకాలకు పైగా మందుల తయారీకి పందులు ఉపయోగపడుతున్నాయి. ఆఖరికి, పాడైన మనిషి గుండె తాలూకు కవాటాలకు బదులుగా పందుల గుండె కవాటాలను అమర్చేందుకూ వీలవుతుంది.

మీకు తెలుసా?



మోటార్ సైకిల్ హెల్మెట్‌ను ఒక న్యూరోసర్జన్ కనుగొన్నాడు



ఇండోనేషియాలో నీలిరంగు లావాను వెదజల్లే అగ్నిపర్వతం ఉంది

హోండా 1949లో తన మొదటి మోటార్ సైకిల్‌ను ఉత్పత్తి చేసింది. 15 సంవత్సరాలకే ఉత్పత్తుల్లో ప్రపంచ నెం.1 స్థాయికి చేరుకుంది




కింది రెండు బొమ్మల మధ్య ఉన్న 6 తేడాలను గుర్తించండి





కనుక్కోండి

పక్కన ఉన్న బొమ్మల్లో ఒకేలా ఉన్న రెండు బొమ్మలను కనుక్కోండి.




రంగులు వేయండి





కింద ఇచ్చిన కోతి బొమ్మను పక్కన ఉన్న ఖాళీ గళ్లలో గీసి రంగులు వేయండి



స్వచ్ఛభారత్ అందరి బాధ్యత

- హామీలు నెరవేర్చడమే సీఎం కేసీఆర్ ధ్యేయం
- పంచాయతీరాజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు



పాఠశాల గదులకు శంకుస్థాపన చేస్తున్న మంత్రి జూపల్లి

భిక్కనూరు(కామారెడ్డి): స్వాతంత్య్రం వచ్చి 70ఏళ్ల పూర్తయినా ప్రజలు అభివృద్ధి చెందకపోవడానికి కాంగ్రెస్, టీడీపీ ప్రభుత్వాలే కారణమని రాష్ట్ర పంచాయతీరాజ్‌శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. ఆయన మంగళవారం భిక్కనూరు మండలంలోని బస్వాపూర్ గ్రామంలో పాఠశాల అదనపు గదులు, శంకుస్థాపన, భిక్కనూరు గ్రామపంచాయతీ భవనం ప్రారంభం అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ ప్రతిఒక్కరూ స్వచ్ఛభారత్ కోసం కృషి చేయాలన్నారు. ఇచ్చిన హామీలను నెరవేర్చేందుకు కేసీఆర్ అహోరాత్రులు కృషి చేస్తున్నారన్నారు. ప్రతి ఏడాది 3 లక్షల ఎకరాలకు సరిపడే నీరు సముద్రం పాలవుతుందని దీనిని బీడు భూములకు మళ్లించేందుకే కాళేశ్వరం పథకాన్ని సీఎం రూపొందించడన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీ బీబీపాటిల్, ప్రభుత్వవిప్ గంపగోవర్ధన్, జడ్పీ చైర్మన్ దఫేదర్‌రాజు, కలెక్టర్ సత్యనారాయణ, డీసీఎంఎస్ చైర్మన్ ముజీబొద్దీన్, జడ్పీటీసీలు నందరమేశ్, గంగ్ర మధుసూదన్, ఎంపీపీ సుదర్శన్, సర్పంచ్‌ల సంఘం మండల అధ్యక్షుడు నర్సింహారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ అమృత్‌రెడ్డి, సర్పంచ్‌లు రవీందర్ రెడ్డి, పద్మ, భూమయ్య, రేణుకారాజ్, ఎంపిటిసిలు బాపురెడ్డి, ప్రేమలత, మాధవి, పుష్ప, లలిత, కవిత, మున్సిపల్ చైర్పర్సన్ పిప్పిరి సుష్మ, వేణుగోపాల్‌రావు పాల్గొన్నారు.

పల్లెలు బాగుంటేనే బంగారు తెలంగాణ

కామారెడ్డి రూరల్ (కామారెడ్డి): గ్రామీణ ప్రాంతాలు అభివృద్ధి చెందితేనే బంగారు తెలంగాణ సాధ్యమని పంచాయతీరాజ్‌శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు తెలిపారు. కామారెడ్డి మండల పరిషత్ నూతన భవనాన్ని ఆయన మంగళవారం ప్రారంభించారు. ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్ మాట్లాడుతూ కాళేశ్వరం ప్రాజెక్టును, అలాగే మిషన్ భగీరథ పథకం ద్వారా ఇంటింటికి నల్లా బిగించి రక్షిత నీటిని అందిస్తామన్నా రు. కామారెడ్డి ఏరియా ఆసుపత్రిలో డెలవరీలకోసం అదనం గా 50 పడకల ఆసుపత్రి నిర్మాణం కోసం 7 కోట్లు మంజూరయ్యాయన్నారు. దీని కోసం 2 ఎకరాల భూమని కేటాయించాలని కలెక్టర్‌ను కోరారు. నియోజక వర్గంలో 79కి.మీ మేర బీటీ రోడ్లు వేశామన్నారు. 21 కోట్లతో సీసీ రోడ్లు నిర్మించామని, 3 బ్రిడ్జిల కోసం 9 కోట్లు మంజూరు చేయాలన్నారు. 10 కోట్లు సీసీ రోడ్లకు మంజూరు చేయాలన్నారు. ఎంపీ బీబీ పాటిల్, కలెక్టర్ సత్యనారాయణ, జీసీ సత్తయ్య, ఎంపీపీ లద్దూరి మంగమ్మ , వైస్ ఎంపీపీపోలీస్ కృష్ణాజీరావు, జడ్పీచైర్మన్ దఫేదర్ రాజు, డీసీఎంఎస్ చైర్మన్ ఎంకే ముజీబొద్దీన్ ఉన్నారు.

రెవెన్యూ రికార్డుల ప్రక్షాళన

మంత్రి పోచారం శ్రీనివాస్‌రెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి పోచారం

భిక్కనూరు(కామారెడ్డి): ఎప్పుడో తాతముత్తాతల నాటి భూముల రికార్డులతో రోజు పంచాయితీలు జరుగుతున్నాయి. దీంతో రెవెన్యూ రికార్డులను ప్రక్షాళన చేయాలని సీఎం సంకల్పించాడని మంత్రి పోచారం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. మంగళవారం భిక్కనూరు మండల కేంద్రంలో గ్రామ పంచాయతీ నూతన భవనాన్ని ప్రారంభించిన అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. సెప్టెంబర్ 15 నుంచి డిసెంబర్ 15 వరకు అన్ని గ్రామాల్లో రెవెన్యూ రికార్డులను పరిశీలించి ప్రతి ఒక్కరికి ఎంత భూమి ఉంది అన్న విషయాన్ని బహిరంగ పర్చడం జరుగుతుందన్నారు. రైతుల సంక్షేమం కోసం రాష్ట్ర రైతు సమన్వయ సంఘంను రూ.500 కోట్ల కార్పస్ ఫండ్‌తో ప్రారంభించామన్నారు. దేశంలో తెలంగాణలో తప్ప ఎక్కడా కూడా రైతులకు యేడాదికి ఎకరాకు రూ.8వేలు ఇచ్చే పథకం, కేసీఆర్ అమ్మ ఒడి పథకం ఏ రాష్ట్రంలో లేదన్నారు. ఏ రాష్ట్రంలో లేని విధంగా వ్యవసాయ బడ్జెట్‌ను అసెంబ్లీలో ప్రవేశపెడ్తామన్నారు. ప్రభుత్వవిప్ గంపగోవర్ధన్, జడ్పీ చైర్మన్ దఫేదర్‌రాజు, కలెక్టర్ సత్యనారాయణ, జడ్పీటీసీలు నందరమేశ్, గంగ్ర మధుసూదన్, ఎంపీపీ సుదర్శన్, సర్పంచ్‌ల సంఘం మండల అధ్యక్షుడు నర్సింహారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ అమృత్‌రెడ్డి, సర్పంచ్‌లు పాల్గొన్నారు.

స్థానిక సంస్థలకు నిధులు కేటాయించాలి



మంత్రి జూపల్లికి వినతిపత్రం అందజేస్తున్న జెడ్పీ చైర్మన్, జెడ్పీటీసీ సభ్యులు

సాక్షి, కామారెడ్డి/సుభాష్‌నగర్ (నిజామాబాద్ అర్బన్): జిల్లా పర్యటనకు వచ్చిన రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి జూపల్లి క్రిష్ణారావ్‌కు జిల్లా పరిషత్ చైర్మన్ దఫేదర్ రాజుతో పాటు జడ్పీటీసీ సభ్యులు స్థానిక సంస్థలకు నిధులు కేటాయించాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. జిల్లా పరిషత్, మండల పరిషత్‌లకు సీనరీ చార్జీలు, ఎస్ఎఫ్‌సీ, స్టాంప్ డ్యూటీ, ఉపాధి హామీ నిధులు కేటాయించాలని కోరారు. మంత్రిని కలిసిన వారిలో జడ్పీ చైర్మన్ దఫేదర్ రాజు, జడ్పీటీసీ సభ్యులు తా నాజీరావ్, రాజేశ్వర్‌రావ్, నంద రమేశ్, గంగ్ర మధుసూదన్‌రావ్‌లు ఉన్నారు. ఎంపీ బీబీ పాటిల్, ప్రభుత్వ విప్ గంపగోవర్ధన్ ఉన్నారు.

ఆలోచింపజేసిన సంభాషణ

మహిళలు మరింత చైతన్యవంతం కావాలని మంత్రి జూపల్లి సూచించారు. కామారెడ్డిలో మండలపరిషత్ కార్యాలయాన్ని ప్రారంభించిన అనంతరం మహిళతో స్టేజిపై ఏర్పాటు చేసిన సంభాషణ ఆసక్తిగా సాగింది.

సాక్షి కామారెడ్డి
బుధవారం | ఆగస్టు | 30 | 2017
మన బాన్సువాడ





మద్నూర్: మండల కేంద్రంలో ట్రాన్స్‌కో అధికారులు నిద్రమత్తు వీడక సబ్ స్టేషన్ల చుట్టూ ప్రహరీలను ఏర్పాటు చేయలేదు. దీంతో అనేక ప్రమాదాలు జరుగుతున్నాయి. సబ్‌స్టేషన్ ఏర్పాటు చేసి ఏళ్లు గడుస్తున్నాయి. సబ్‌స్టేషన్ పంట పొలాల మధ్య ఉంది. చుట్టూ కంచె లేక మేతకు వెళ్తున్న మూగజీవాలు ప్రమాదాల బారిన పడుతున్నాయి. అధికారులు స్పందించి కంచెను ఏర్పాటు చేయాలి. ఫొటో పంపిన వారు: పండరి దేవ్‌కత్తేవార్, మద్నూర్

వాట్సప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నెంబర్ : 9951907862 9705346578

గణనాథుడికి ఘనమైన పూజలు



బస్టాండ్ వద్ద వినాయకుడికి పూజలు చేస్తున్న యువకులు



బాన్సువాడ మండలం తిర్మలాపూర్‌లో..





బిచ్కుంద: కొలువుదీరిన గణనాథుడు, **బాన్సువాడ**లో మట్టి గణపతి

బాన్సువాడ/బాన్సువాడ టౌన్, బిచ్కుంద : బాన్సువాడ పట్టణంతోపాటు వాడవాడలా ప్రతిష్టించిన గణనాథుడికి ఘనమైన పూజలందుతున్నాయి. మంగళవారం భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. సాయంత్రం వేళల్లో వినాయ మండపాల వద్ద భక్తుల సందడి నెలకొంది. ఎస్‌ఆర్‌ఎన్‌కే డిగ్రీ కళాశాలలో, కాకతీయ స్కూల్ వినాయక విగ్రహాలకు మంగళవారం నిమజ్జనం చేశారు. కాకతీయ పాఠశాలలో ప్రతిష్టించిన వినాయకుడి విగ్రహాన్ని బస్ డిపో వద్ద నిమజ్జనం చేశారు. విద్యార్థులు నృత్యాలు చేస్తూ శోభాయాత్ర నిర్వహించారు. డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ రామసుబ్బారెడ్డి, పోచారం సురేందర్‌రెడ్డిలు కొబ్బరికాయలు కొట్టి శోభాయాత్రను ప్రారంభించారు.

న్యూస్ బాక్స్

ధ్యాన్‌చంద్‌ను స్ఫూర్తిగా తీసుకోవాలి



ప్రతిభావంతులను సన్మానిస్తున్న సమితి సభ్యులు

బాన్సువాడ టౌన్: క్రీడాకారులు ధ్యాన్ చంద్‌ను స్ఫూర్తిగా తీసుకోవాలని ఆర్డీవో రాజేశ్వర్ అన్నారు. వర్ని మండలం చింత కుంట స్వచ్ఛంద సేవా సమితి ఆధ్వర్యంలో మంగళవారం బాన్సువాడ మీనా గార్డెన్‌లో జాతీయ క్రీడా దినోత్సవాన్ని నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన ఆర్డీవో మాట్లాడారు. 1928, 1932, 1936 సంవత్సరాల్లో భారత్ తరుపున ఒలింపిక్ గేమ్స్‌లో ఆడి బంగారు పతకాలను సాధించిన ధ్యాన్‌చంద్ సేవలు మరువలేనివన్నారు. ఆయనను స్ఫూర్తిగా తీసుకుని ప్రతి క్రీడాకారుడు రాష్ట్ర, జాతీయస్థాయికి ఎదగాలని ఆయన ఆకాంక్షించారు. ఆయన పుట్టిన రోజును క్రీడా దినోత్సవంగా జరుపుతారని ఆయన పేర్కొన్నారు. వివిధ క్రీడల్లో ప్రతిభ చూపిన క్రీడాకారులకు, కళాకారులకు చింతకుంట స్వచ్ఛంద సేవాసమితి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఏఎస్ఐ విఠల్, సేవాసమితి సభ్యులు పాల్గొన్నారు.

4న కార్పొరేషన్ రుణాలకు ఇంటర్వ్యూలు

బిచ్కుంద: నిరుద్యోగులకు ఎస్సీ కార్పొరేషన్ ద్వారా అందిస్తున్న రుణాల ఇంటర్వ్యూ వచ్చే నెల 4న నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో సాయిబాబా తెలిపారు. 30న నిర్వహించాల్సిన ఇంటర్వ్యూలు వాయిదా వేసినట్లు ఆయన పేర్కొన్నారు. రుణాల కోసం దరఖాస్తులు చేసుకున్నవారు ఇంటర్వ్యూలకు హాజరుకాలని కోరారు.

మరిన్ని జోన్ వార్తలు 12వ పేజీలో

ఖిలాఫత్ దివస్‌ను విజయవంతం చేస్తాం





బీర్కూర్: నస్రుల్లాబాద్ తహసీల్దార్‌కు సెలవుపత్రాలిందిస్తున్న ఉద్యోగులు, పిట్లం : వాల్‌పోస్టర్లను ఆవిష్కరణలో టీఎన్‌జీవో నాయకులు..

బీర్కూర్: సీపీఎస్‌ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలనే డిమాండ్‌తో సెప్టెంబర్ ఒకటిన నిర్వహించే ఖిలాఫత్ దివస్‌లో తాము పాల్గొని విజయవంతం చేస్తామని నస్రుల్లాబాద్ మండల వీఆర్వోలు, సిబ్బంది పేర్కొన్నారు. మంగళవారం వారు నస్రుల్లాబాద్ తహసీల్దార్ సంజీవ్‌రావుకు సామూహిక సెలవు పత్రాలను అందించి మాట్లాడారు. సీపీఎస్‌తో 2004 తర్వాత ఉద్యోగాలకు ఎంపికైన వారు తీవ్రంగా నష్ట పోతున్నారన్నారు. పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ ఉమాలత, గిర్దావర్‌లు వసీమ్, విజయ్‌కుమార్, వీఆర్వోలు హన్మాండ్లు, సాయిలు, ఉమా, సిబ్బంది పాల్గొన్నారు.

సీపీఎస్ రద్దు నిరసన వాల్‌పోస్టర్ల ఆవిష్కరణ

బాన్సువాడ టౌన్: సీపీఎస్‌ను రద్దు చేయాలని టీఎన్‌జీవో బాన్సువాడ డివిజన్ అధ్యక్షుడు వెంకట్ అన్నారు. మంగళవారం ఆర్డీవో కార్యాలయం వద్ద నిరసన వాల్‌పోస్టర్లను ఆవిష్కరించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల పెన్షన్ హక్కును కాలరాస్తూ కేంద్రం ప్రవేశపెట్టిన సీపీఎస్‌ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అందుకు టీఎన్‌జీవో ఆధ్వర్యంలో 30న డివిజన్, మండల కార్యాలయాల్లో నిరసనలు, ర్యాలీలు, వచ్చే నెల ఒకటిన నల్లబ్యాడ్జీలు ధరించి భోజన విరామ సమయంలో నిరసనలు చేపట్టనున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఉద్యోగ, గెజిటెడ్ అధికారులు, ఉపాధ్యాయులు, కార్మికులు, పెన్షనర్లు పాల్గొంటారన్నారు. బాన్సువాడ ఆర్డీవో రాజేశ్వర్, తహసీల్దార్ గోపి, ఎస్‌టీవో జగదీశ్వర్, టీఎన్‌జీవో కార్యదర్శి అనిల్, డీటీ నారాయణ, అధికారులు నారాయణ, సాయిబాబా, దత్తాత్రి పాల్గొన్నారు.

పిట్లంలో..

పిట్లం: సీపీఎస్‌ను రద్దు చేయాలని కోరుతూ మంగళవారం టీఎన్‌జీవో ఆధ్వర్యంలో పోస్టర్లను విడుదల చేశారు. తహసీల్ కార్యాలయం ఎదుట టీఎన్‌జీవోల నాయకులు మాట్లాడుతూ ఉద్యోగులకు నూతనంగా అమలు చేస్తున్న సీపీఎస్‌ను రద్దు చేసి ఓపీసీ అమలు పర్చాలని డిమాండ్ చేశారు. కొత్త విధానంతో ఉద్యోగ కుటుంబానికి భరోసా లేకుండా పోతుందన్నారు. ఓపీఎస్‌ను పునరుద్ధరించాలని కోరుతూ సెప్టెంబరు 1న కలెక్టర్‌రేట్‌లో నిరసన చేపడుతామన్నారు. నాయకులు సంగమేశ్వర్, సాయిలు, సుధాకర్, గోపాల్, బస్వంత్, శీతల్, లావణ్య, వీణ, శివరాం, శంకర్, వీరారెడ్డి ఉన్నారు.

విద్యార్థులకు దుస్తుల పంపిణీ


బీర్కూర్: నస్రుల్లాబాద్ మండలంలోని దుర్కి గ్రామ జెడ్పీ హైస్కూల్‌లో మంగళవారం ప్రభుత్వం మంజూరు చేసిన యూనిఫాంలను విద్యార్థులకు పంపిణీ చేశారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల్లో ఏ బేధాలు కన్పించకుండా ఉండేందుకు అందరికీ ఒకే విధమైన దుస్తులను ప్రభుత్వం పంపిణీ చేస్తోందని ఎస్ఎంసీ చైర్మన్ అంజాగౌడ్ అన్నారు. విద్యార్థులు చక్కగా చదివి తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు,



గ్రామానికి మంచిపేరు తేవాలని కోరారు. హెచ్ఎం చందర్, ఉపాధ్యాయులు శ్రీనివాస్, భూమయ్య పాల్గొన్నారు.

లోకల్ వాయిస్

భయపడుతున్నాం..



మద్నూర్: శిథిలావస్థలో ఉన్న గ్రంథాలయానికి వెళ్లి చదువుకోవాలంటే భవనం ఎప్పుడు కూలుతుందో తెలియని పరిస్థితి. అధికారులు స్పందించి పక్కా భవనం ఏర్పాటు చేయాలి. గ్రంథాలయంలో పుస్తకాలకు భద్రత, రక్షణ లేక చెదలు పడుతున్నాయి. వర్షాకాలంలో పుస్తకాలు తడిసి ముద్దవుతున్నా పట్టించుకునే వారు లేరు. విలువైన పుస్తకాలు ఉన్నా భవనం ఊర్వడంతో అవి తడిసిపోతున్నాయి. ఉన్నతాధికారులు స్పందించి గ్రంథాలయ భవనానికి మోక్షం కలిగించాలి.

–పద్మజ, మద్నూర్

రైతు సర్వే వేగవంతం చేయాలి



సర్వే రికార్డులు పరిశీలిస్తున్న తహసీల్దార్

బిచ్కుంద: రైతు సమగ్ర సర్వేను వీఆర్వోలు వేగవంతంగా చేయాలని తహసీల్దార్ గోవర్ధన్ అన్నారు. కందర్‌పల్లిలో కొనసాగుతున్న రైతు సమగ్ర సర్వేను మంగళవారం పరిశీలించారు. అవసరమైతే రైతుల ఇళ్లకు వెళ్లి పూర్తి వివరాలు సేకరించాలని వీఆర్వోలను ఆదేశించారు. కొత్త పహాణీలు, పాస్‌బుక్‌లో భూమి వివరాల్లో తేడాలు ఉంటే పాత పహాణీలు పరిశీలించి సర్వేఫాంలో సరిచేయాలన్నారు. రైతులు సర్వేపై ఎలాంటి అపోహాలు పెట్టుకోవద్దని రైతులు పూర్తి వివరాలు అందించాలని కోరారు. 29 గ్రామాలకు 14 గ్రామాల్లో సర్వే పూర్తి చేశామన్నారు. రైతులు లేకుంటే ఇబ్బందులు వస్తున్నాయని ఇతర గ్రామాల్లో నివసిస్తున్న రైతులు ఇక్కడ భూమి కొనుగోలు చేశారని రైతు చిరునామా దొరకక చాలా ఇబ్బందులు పడుతున్నామని కొందరు వలస వెళ్లారని వీఆర్వోలు తహసీల్దార్ వద్ద వాపోయారు. వందశాతం సర్వేకు ప్రయత్నాలు చేయాలని తహసీల్దార్ సూచించారు.

‘భోజనం’ రుచికరంగా వడ్డించాలి

మండలంలోని కందర్‌పల్లిలో మంగళవారం తహసీల్దార్ గోవర్ధన్ పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. మెనూ ప్రకారం భోజనం పెట్టాలని ఉపాధ్యాయులకు సూచించారు. పప్పుచారు చాలా పలుచగా ఉందని రుచికరమైన భోజనం పెట్టాలని సూచించారు. అనంతరం అంగన్‌వాడీ కేంద్రాన్ని సందర్శించి రికార్డులను పరిశీలించారు. 17 మంది చిన్నారులు ఉన్నట్లు అటెండెన్స్ రిజిస్టర్‌లో ఉండగా కేంద్రంలో మాత్రం ఎనిమిదిమంది చిన్నారులు ఉన్నారు. రెండురోజుల అటెండెన్స్ ఎందుకు వేయలేదని ఇంత నిర్లక్ష్యం వహించరాదని అంగన్‌వాడీ టీచర్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆయా ఏడాదిగా రావడం లేదని, అన్ని పనులు తానే చూస్తున్నానని, దీంతో రికార్డు రాయలేదని టీచర్ సమాధానం ఇచ్చారు. ఆయాను నియమించాలని కోరినా అధికారులు పట్టించుకోవాడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.

పంట తెగుళ్లను పరిశీలించిన ఏవో

పిట్లం: మండల కేంద్రంలో మంగళవారం వ్యవసాయాధికారి కిషన్ వరి పంట తెగుళ్లను పరిశీలించారు. రైతులు పంట సాగు చేసే సమయంలో ఎరువులు సరైన సమయానికి వేయాలని సూచించారు. పంటలకు తెగుళ్ల వస్తే వెంటనే తమకు తెలియజేయాలని రైతులను కోరారు. ఈ సందర్భంగా రైతులకు పంట తెగుళ్ల.. నివారణపై సలహాలు, సూచనలు చేశారు. ఆయన వెంట ఏఈవో ప్రదీప్ ఉన్నారు.

రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

ఎమ్మెల్యే హన్మంత్ సింధే

పిట్లం: రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే హన్మంత్ సింధే అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని రాజరాజేశ్వర గార్డెన్‌లో నియోజకవర్గ టీఆర్ఎస్ కార్యకర్తలతో ఎమ్మెల్యే సమావేశమయ్యారు. ఆయన మాట్లాడుతూ సంక్షేమం కోసం ప్రభుత్వం రైతు సమన్వయ కమిటీలు ఏర్పాటు చేసి రైతులే ధరను నిర్ణయించేలా చర్యలు తీసుకుంటుందన్నారు. దళారుల వద్ద రైతులు మోసపోకుండా రైతులు నిర్ణయించిన ధరకే ప్రభుత్వం కొనుగోలు చేసేలా కమిటీలు ఏర్పాటు చేస్తుందన్నారు. నియోజకవర్గంలో మిషన్ భగీరథలో భాగంగా ప్రతి ఇంటికి తాగునీరు, మిషన్ కాకతీయలో అన్ని గ్రామాల్లో చెరువుల పునరుద్ధరణ, సుమారు రూ.500 కోట్లతో అభివృద్ధి పనులు సాగుతున్నాయన్నారు. సీఎం రైతు బాంధవుడని అన్నారు. కార్యక్రమంలో డీసీసీబీ జిల్లా అధ్యక్షుడు గంగాధర్‌రావుపట్వారి, ఎంపీపీ రజనికాంత్‌రెడ్డి, జెడ్పీటీసీ ప్రతాప్‌రెడ్డి, వైస్ ఎంపీపీ నర్సాగౌడ్, ఏఎంసీ వైస్ చైర్మన్ వెంకట్రాంరెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు వాసరి రమేష్, కోఆప్షన్ శేక్ కరీం, జగదీశ్, విజయ్, లక్ష్మణ్, శ్రీనివాస్‌రెడ్డి, బాబుసింగ్, లక్ష్మారెడ్డి, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, సొసైటీల చైర్మన్‌లు, కార్యకర్తలు పాల్గొన్నారు.



గ్రామ పంచాయతీ భవనాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే సింధే

అభివృద్ధి పనులు ప్రారంభం..

మండల కేంద్రంలో మంగళవారం ఎమ్మెల్యే హన్మంత్ సింధే పలు అభివృద్ధి పనులను ప్రారంభించారు. మండల కేంద్రంలో నూతనంగా రూ.పది లక్షలతో నిర్మించిన గ్రామ పంచాయతీ భవనాన్ని ప్రారంభించారు. గ్రామ పాలన ప్రతిష్టాత్మకంగా ఉండేలా అన్ని జీపీలకు నూతన భవనాలు నిర్మిస్తున్నామన్నారు. పశువైద్యశాల, సహకార సంఘ గోదాంను ఎమ్మెల్యే ప్రారంభించారు. సర్పంచ్ గంగారాం, సొసైటీ చైర్మన్ గోపాల్‌రావ్ పాల్గొన్నారు.

పండుగలను శాంతియుతంగా జరుపుకోవాలి

బీర్కూర్: గణేష్ నవరాత్రి ఉత్సవాలతో పాటు బక్రీద్ పండుగను ప్రజలు శాంతియుతంగా అనందోత్సాహాల మధ్య జరుపుకోవాలని బాన్సువాడ రూరల్ సీఐ శ్రీనివాస్‌రావు సూచించారు. మంగళవారం ఆయన నస్రుల్లాబాద్ మండలంలోని దుర్కి గ్రామంలో ఎస్ఐ గోపితో కలిసి గ్రామసభ నిర్వహించి మాట్లాడారు. గణేష్ శోభాయాత్ర సందర్భంగా తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. అల్లర్లకు పాల్పడితే కఠినమైన సెక్షన్ల కింద పోలీసు కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ఒకరి మనోభావాలను మరొకరు పరస్పరం గౌరవించుకోవాలన్నారు. అనంతరం గణేష్ విగ్రహాలను నిమజ్జనం చేసే చెరువును పరిశీలించారు. రోడ్డుకు మరమ్మతులు చేయించాలని ప్రజాప్రతనిధులకు సూచించారు. కార్యక్రమంలో గ్రామపెద్దలు, గణేష్ మండపాల నిర్వాహకులు, ప్రజలు పాల్గొన్నారు.

బొమ్మన్‌దేవుపల్లిలో పోలీసుల పల్లెనిద్ర

నస్రుల్లాబాద్ మండలంలోని బొమ్మన్‌దేవుపల్లి గ్రామంలో సోమవారం రాత్రి ఎస్ఐ గోపి, గ్రామ పోలీస్ అధికారి బస్వంత్‌ల ఆధ్వర్యంలో పల్లెనిద్ర కార్యక్రమం చేపట్టారు. రాత్రి గ్రామస్తులతో సమావేశమై సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. ఏటీఎం పిన్ నంబర్‌ను రహస్యంగా ఉంచుకోవాలని అపరిచిత వ్యక్తులు ఫోన్ చేస్తే తెలుపరాదన్నారు. గ్రామంలో అందరు కులమతాలకు అతీతంగా శాంతియుతంగా జీవించాలన్నారు. ఇటీవల గ్రామంలో జరిగిన నేరాలపై చర్చించారు. కార్యక్రమంలో గ్రామపెద్దలు, యువకులు పాల్గొన్నారు.



దుర్కిలో గ్రామస్తులతో మాట్లాడుతున్న సీఐ శ్రీనివాస్‌రావు

అర్ధనగ్నంగా మోకాళ్లపై ఆర్టీసీ కార్మికుల నిరసన

బాన్సువాడ టౌన్: పట్టణంలోని డిపో కండక్టర్లకు, డ్రైవర్లకు పని భారం తగ్గించాలని డిమాండ్ చేస్తూ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో చేపట్టిన దీక్ష మంగళవారంతో రోజుకు చేరింది. దీక్షలో కార్మికులు అర్ధనంగ్నంగా మోకాళ్లపై నిలబడి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా టీఎంయూ డిపో కార్యదర్శి గిరిధర్ మాట్లాడారు. బాన్సువాడ–నిజామాబాద్ రూట్‌లో డ్యూటీ చేసే కార్మికులకు గతంలో మాదిరిగానే స్పెషల్ లీవ్‌లు ఇవ్వాలన్నారు. దీక్ష చేస్తున్న కార్మికులకు బీజేపీ మండల అధ్యక్షుడు శంకర్‌గౌడ్ మద్దతు తెలిపారు. దీక్షలో కార్మిక సంఘం నాయకులు మల్లయ్య, నారాయణ, హుస్సేన్, కార్మికులు చంద్రకాంత్, కుమార్, జీఆర్.గౌడ్, అంబాజీ, శంకర్, గంగారాం, మారుతి, కాశయ్య పాల్గొన్నారు.



బస్ డిపో వద్ద నిరసన వ్యక్తం చేస్తున్న ఆర్టీసీ కార్మికులు

సమ్మెలో అకౌంటెంట్లు, ఆపరేటర్లు

నిజాంసాగర్: ఐకేపీ కార్యాలయాల్లో విధులు నిర్వర్తిస్తున్న అకౌంటెంట్లు, కంప్యూటర్ ఆపరేటర్లు సమ్మె బాట పట్టారు. తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ 14 రోజుల నుంచి వారు సమ్మె చేస్తుండటంతో ఐకేపీ కార్యాలయాలు సకాలంలో తెరుచుకోవడం లేదు. తమ సెర్ప్ హెచ్ఆర్ పాలసీ వర్తింపజేయాలని, కనీస వేతనం నెలనెలా అందించాలన్నారు. ఆరోగ్య భద్రత, ఆరోగ్యబీమా కల్పించాలని, హెల్త్ కార్డులను అందించాలని వారు డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం కామారెడ్డి జిల్లా కేంద్రంలో రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావ్‌కు వినతి పత్రం అందించినట్లు ఐకేపీ ఉద్యోగుల సంఘం నాయకుడు సాయిలు తెలిపారు.



తెరుచుకోని ఐకేపీ కార్యాలయం

సంక్షిప్త సమాచారం

తెలుగు భాషను అందరూ పరిరక్షించాలి

బాన్సువాడ టౌన్: తెలుగు భాషను పరిరక్షించుకోవాల్సిన బాధ్యత అందరిదని ఎస్ఆర్ఎన్‌కే డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ రామసుబ్బారెడ్డి అన్నారు. మంగళవారం కళాశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. మారుతున్న కాలానికి, శాస్త్ర సాంకేతికతకు అనుకూలమైన పదజాలాన్ని సృష్టించేందుకు తెలుగు భాషను కాపాడుకోవచ్చునన్నారు. తెలుగు మాధ్యమంలో చదివినవారికి ఉద్యోగవకాశాల్లో వెయిటేజీ ఇవ్వాలని అన్నారు. మాతృభాషలో విద్యను అభ్యసించడం ద్వారా భావవ్యక్తీకరణ స్పష్టంగా ఉంటుందన్నారు. సమావేశంలో అధ్యాపకులు వామనమూర్తి, యాదయ్య, ఉపేంద్ర, అర్జున్, విఠల్, చంద్రశేఖర్ పాల్గొన్నారు.

అడపిల్లలకు ధీమాగా ప్రభుత్వ పథకాలు



చెక్కును అందిస్తున్న నాయకులు, అధికారులు

నిజాంసాగర్: రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలు అడపిల్లలు ఉన్న కుటుంబాలకు ధీమాగా ఉన్నాయని పెద్దకొడప్‌గల్ సర్పంచ్ మౌనిక అన్నారు. మంగళవారం పెద్దకొడప్‌గల్ మండల కేంద్రంలోని తహసీల్ కార్యాలయంలో కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. ఆమె మాట్లాడుతూ ఆడపిల్లల వివాహాలకు తల్లిదండ్రులు అధైర్యపడకుండా ప్రభుత్వం రూ.70 వేలను అందిస్తుందన్నారు. ప్రభుత్వ పరంగా పంపిణీ చేస్తున్న పథకాలను అర్హులైనవారు సద్విని యోగం చేసుకోవాలన్నారు. బిచ్కుంద ఎంపీపీ లలిత, సొసైటీ చైర్మన్ ప్రతాప్‌రెడ్డి, బిచ్కుంద మార్కెట్ కమిటీ చైర్మన్ రాజు, తహసీల్దార్ గణేశ్, నాయకులు చెన్నారెడ్డి, వెంకట్‌రావ్ దేశాయ్ తదితరులు ఉన్నారు.

ఇంటర్వ్యూ

అశోక్‌కుమార్, ఏఎస్ఐ, పోలీస్

ఫోన్ నం.9493932274

అంశం : శాంతిభద్రతలు

జుక్కల్:

- శాంతి భద్రతలపై ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు?
- ప్రస్తుతం గణపతి ఉత్సవాలతో రాత్రివేళల్లో పూర్తి బందోబస్తును నిర్వహిస్తున్నాం. మండపాళ్ల వద్ద ప్రత్యేకంగా నిర్వాహకులు ఉండేలా సూచించాం.
- మండలంలో ఎన్ని గణపతులు ప్రతిష్టించారు?
- మండలంలోని గ్రామాల్లో 87 గణపతులను ప్రతిష్టంచారు.
- సరిహద్దు గ్రామాలపై ఎలాంటి నిఘా ఏర్పాటు చేశారు?
- మండలం నుంచి కర్ణాటక, మహారాష్ట్రకు వెళ్లె సరిహద్దులో ప్రత్యేక గస్తీ ఏర్పాటు చేశాం. ప్రతిరోజు రాత్రివేళల్లో ప్రత్యేకంగా పెట్రోలింగ్ చేపడతున్నాం.
- మండపాల నిర్వాహకులకు మీ సలహాలు, సూచనలు?
- మండపాల వద్ద ప్రత్యేకంగా నిర్వాహకులు రోజువారీగా జాగరణ చేపట్టాలి. నిర్లక్ష్యంగా వదిలేస్తే రాత్రివేళల్లో అనర్థాలు జరిగే అవకాశాలున్నాయి. మండపాల వద్ద పేకాట ఆడితే కఠిన చర్యలు తీసుకుంటాం.
- శాంతి భద్రతలపై ప్రజలకు సూచనలు?
- గ్రామాల్లో ప్రజలకు ఇబ్బందికి గురయ్యేలా ఏ పనులు చేయ్యరాదు. శాంతిభద్రతలకు భంగం కలిగిస్తే వారిపై చట్టరిత్యా చర్యలు తీసుకుంటాం.



గణనాథుడికి పూజలు



లింగంపేట: నిమజ్జన ఉత్సవాల్లో తహసీల్దార్, వీఆర్వోలు, వీఆర్ఏలు



గాంధారిలో పూజలు నిర్వహిస్తున్న భక్తులు

సదాశివనగర్: మండల కేంద్రంతో పాటు ధర్మారావ్‌పేట్, అడ్లూర్‌ఎల్లారెడ్డి, కుప్రియాల్, మర్కల్, తిర్మన్‌పల్లి, పద్మాజివాడి, భూంపల్లి, లింగంపల్లి తదితర గ్రామాల్లో ఏర్పాటు చేసిన గణేశ్ మండపాల వద్ద ప్రత్యేక పూజలతో అలరిస్తున్నాయి. సదాశివనగర్‌లో రెడ్డియూత్ గణేశ్ మండపం వద్ద సోమవారం రాత్రి స్థానిక భజన మండలి సభ్యులు భజన కీర్తనలు ఆలపించారు. ధర్మారావ్‌పేట్‌లో రెడ్డి పరివార్ సంఘం ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు. వజ్జపల్లి గ్రామంలో గణేశ్ శోభాయాత్ర నిర్వహించారు.

గాంధారి: మండల కేంద్రంతో పాటు మండల పరిదిలోని గ్రామాల్లో వినాయక నవరాత్రులు ఘనంగా జరుగుతున్నాయి. మండల కేంద్రంలో శ్రీరామ్‌నగర్ కాలనీ ప్రతిష్టించిన స్వేచ్ఛాయూత గణేష్ మండలి వద్ద బాల్‌రెడ్డి మేస్త్రీ అన్నదానం కార్యక్రమం నిర్వహించారు.

తాడ్వాయి: మండల కేంద్రంలోని రెడ్డి సంఘం ఆధ్వర్యంలో మంగళవారం అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. గ్రామం నుంచి భక్తులు తరలి వచ్చి గణేష్ విగ్రహం వద్ద పూజలు నిర్వహించారు. సంఘం సభ్యులు పాల్గొన్నారు.

ఘనంగా వినాయక నిమజ్జనం

ఎల్లారెడ్డి: పట్టణంలోని సాంఘీక సంక్షేమ బాలుర గురుకుల పాఠశాల విద్యార్థులు వినాయకుని నిమజ్జన శోభాయాత్ర నిర్వహించారు. అనంతరం వినాయకుడిని పెద్ద చెరువులో నిమజ్జనం చేశారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

లింగంపేట: తహసీల్దార్ కార్యాలయంలో వీఆర్ఏలు ప్రతిష్ఠించిన వినాయకుడి నిమజ్జనం నిర్వహించారు. ఊరేగింపు ఉత్సవాల్లో తహసీల్దార్ మోతిసింగ్, ఉపతహసీల్దార్ గంగాధర్, ఆర్ఐ గణేష్, వీఆర్వోలు, వీఆర్ఏలు పాల్గొన్నారు.



సదాశివనగర్ : రెడ్డి యూత్ గణేశ్ మండపం వద్ద భజన..



ధర్మారావ్‌పేట్‌లో..



రామారెడ్డి : మండల కేంద్రంలో శివారు నుంచి కామారెడ్డికి వెళ్లే దారిలో గంగమ్మ వాగు వంతెనకు రక్షణ గోడ కూలిపోయింది. అనేక సార్లు ప్రమాదం జరిగి వాహనదారులు వాగుతో పడి పోతున్నారు. అధికారులు స్పదించి వంతెనకు గోడ నిర్మించాలని స్థానికులు కోరుతున్నారు.

వాట్సప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నెంబర్ : 9705346576

మరిన్ని జోన్ వార్తలు 12వ పేజీలో

చెరువు కట్టపై మొరం పోశారు

సదాశివనగర్: నియోజకవర్గంలోని ఆయా మండలాల్లో చెరువుల వద్ద వినాయక నిమజ్జనోత్సవాలకు ఏర్పాట్లు చేయడం లేదంటూ 'నిమజ్జన ఏర్పాట్లపై నిర్లక్ష్యం' అనే శీర్షికన ఈ నెల 28న సాక్షి దినపత్రికలో కథనం ప్రచురితమైంది. కథనానికి అధికారులు స్పందించారు. మంగళవారం సదాశివనగర్ మండలంలోని ధర్మారావ్‌పేట్ చెరువు కట్టపై మొరం పోసి రోడ్డును చదును చేశారు. సందర్భంగా కట్టపై రోడ్డు బాగుకు కృషి చేసిన 'సాక్షి'కి గణేశ్ మండపాల నిర్వాహహకులు, గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.



ధర్మారావ్‌పేట్ చెరువు కట్టపై పోస్తున్న మొరం

శిఖం భూమిని స్వాధీనం చేసుకోవాలి

ఎల్లారెడ్డి: మండలంలోని మౌళాన్‌ఖేడ్ గ్రామంలో చెరువు శిఖం భూమి కబ్జాకు గురవుతోందని కబ్జాను అరికట్టాలని కోరుతూ గ్రామస్తులు ఆర్డీవో దేవేందర్‌రెడ్డి, ఇన్‌చార్జి తహసీల్దార్ వరలక్ష్మికి మంగళవారం ఫిర్యాదు చేశారు. గ్రామ శివారులోని నాగులపల్లి చెరువు కింద గల శిఖం భూమిని గ్రామానికి చెందిన మరాఠా పోచయ్య నాలుగెకరాల 20 గుంటల భూమిని కబ్జా చేశాడని వారు ఫిర్యాదు చేశారు. కబ్జాకు గురైన భూమిని స్వాధీనం చేసుకోవాలని గంగయ్య, కుశలకంటి పర్వయ్య, గుట్టమీది కాశీరాం కోరారు.



తహసీల్దార్‌కు ఫిర్యాదు చేస్తున్న గ్రామస్తులు

లోకల్ వాయిస్

ఏటీఎంలలో డబ్బులు ఉండడం లేదు



రామారెడ్డి: స్వైపింగ్‌లో సర్వీస్ చార్జీలను బ్యాంకులు తగ్గించాలి. ఏటీఎంలలో డబ్బులు లేకపోవడం బాగా ఇబ్బందిగా ఉంది. ఇప్పటికైనా బ్యాంకు అధికారులు స్పందించి ఏటీఎంలలో డబ్బులు ఉండేలా చర్యలు తీసుకోవాలి.

- ప్రవీణ్, మద్దికుంట

రైతులకు పంట రుణాలు ఇవ్వాలి



బ్యాంకులు రైతులకు పంట రుణాలు త్వరగా ఇవ్వాలి. పదే పదే బ్యాంకుల చుట్టూ తిప్పుకుంటున్నారు. అప్పు చేసి పంటలకు పెట్టుబడులు పెట్టాం. అధికారులు స్పందించి త్వరగా రుణలు ఇవ్వాలి.

- కందూరి లింబద్రి, ఇసన్నపల్లి

మన ఎల్లారెడ్డి
సాక్షి కామారెడ్డి
బుధవారం । ఆగస్టు । 30 । 2017



వెండితెర



ఎల్లారెడ్డి
లక్ష్మి టాకీస్:
నేనేరాజు నేనే మంత్రి
11.00, 2.00, 6.00, 9.00

బురదమయం



ఒకటో వార్డులో బురదమయంగా మారిన రోడ్డు

తాడ్వాయి: మండల కేంద్రంలోని మొదటి వార్డులో అధ్వానంగా తయారైన రోడ్డును బాగు చేయాలని కాలనీవాసులు కోరుతున్నారు. డ్రైనేజీ వ్యవస్థ సరిగా లేక వర్షం నీరు రోడ్డు పై నిలుస్తోంది. ఇళ్ల నుంచి ప్రజలు బయటకు వెళ్లాలంటే ఇబ్బందిగా ఉందని స్థానికుల అంటున్నారు. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు, అధికారులు వెంటనే చొరవ తీసుకొని సీసీ రోడ్డు నిర్మించాలని కోరుతున్నారు.

Zone Guide

నేడు ఫీల్డ్ అసిస్టెంట్ల సమావేశం

తాడ్వాయి: మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం ఫీల్డ్ అసిస్టెంట్ల సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపీడీవో లక్ష్మి తెలిపారు. మధ్యాహ్నం రెండు గంటలకు సమావేశం ప్రారంభమవుతుందన్నారు. ఏపీవో తోపాటు, ఈసీ మండలంలోని అన్ని గ్రామాలకు చెందిన ఫీల్డ్ అసిస్టెంటులు, టెక్నికల్ అసిస్టెంటులు ఉపాధిహామీ పనులకు సంబంధించిన రికార్డులతో సకాలంలో హాజరు కావాలని ఆమె సూచించారు. హాజరు కాని వారిపై శాఖ పరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

కార్యాలయం పైకప్పు నుంచి ఊడి పడుతున్న పెచ్చులు



పెచ్చులూడిన కార్యాలయం పైకప్పు

ఎల్లారెడ్డిరూరల్: తహసీల్దార్ కార్యాలయంలో పెచ్చులూడి పడుతున్నాయని స్థానికులు ఆవేదన చెందుతున్నారు. తహసీల్దార్ కార్యాలయానికి వచ్చిన పలువురు కార్యాలయం లోకి వెళ్తుండగా పెచ్చులూడి పడ్డాయని వారు తెలిపారు. అధికారులు కార్యాలయానికి మరమ్మతులు చేయించాలని స్థానికులు కోరుతున్నారు.

ఎంఆర్ వ్యాక్సినేషన్ పరిశీలన



నాగిరెడ్డిపేట: మండలంలోని గోపాల్‌పేట, ఆత్మకూర్, తాడూర్, పోచారం గ్రామాల్లో గల పాఠశాలల్లో, అంగన్‌వాడి కేంద్రాల్లో మంగళవారం చేపట్టిన ఎంఆర్ వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని ఎక్స్‌టర్నల్ మానిటరింగ్ అధికారి శశిధర్‌శర్మ పరిశీలించారు. వ్యాక్సిన్ వివరాలను డాక్టర్ తిరుమలేష్‌ను అడిగి ఆయన తెలుసుకున్నారు. పిహెచ్‌సిలో ప్రతిరోజు ఉదయం 9గంటల నుండి 2గంటల వరకు ఎంఆర్ వ్యాక్సిన్ వేసేందుకు ఏర్పాట్లు చేయాలన్నారు.

గాంధారి: మండల పరిధిలోని పలు గ్రామాల్లో మంగళవారం ఎమ్మార్ వ్యాక్సినేషన్ చేసినట్లు మండల వైద్యాధికారి వీరేందర్ తెలిపారు. దుర్గం జీపీ పరిధిలోని జెమిని తండా, డప్పు తండా, కొత్తాబాది తండా, లొంకతండా, చిన్న గుజ్జుల్ తండా, పెద్ద గుజ్జుల్ తండా, బూర్గుల్ జీపీ కేంద్రంతో పాటు జీపీ పరిధిలో 647 మంది పిల్లలకు వ్యాక్సినేషన్ చేసినట్లు తెలిపారు.

'సామూహిక సెలవు ఇవ్వండి'



ఎంఈవోకు వినతి పత్రం ఇస్తున్న ఉపాధ్యాయులు



తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న సిబ్బంది

నాగిరెడ్డిపేట: సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలనే డిమాండ్‌తో సామూహిక సెలవు ఇవ్వాలని కోరుతూ స్థానిక తహసీల్ కార్యాలయంలోని సిబ్బంది మంగళవారం తహసీల్దార్ మంత్రునాయక్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. యూనియన్ ఆదేశాల మేరకు తాము సెప్టెంబర్ 1న సెలవు పెట్టనున్నట్లు వారు చెప్పారు. తహసీల్ కార్యాలయ సిబ్బంది నవాజ్, శ్రీవాణి, హరీష్, సంగమేశ్వర్‌రెడ్డి, గణేష్, లక్ష్మణ్, శేఖర్ పాల్గొన్నారు.

రామారెడ్డి: సీపీఎస్ పెన్షన్ విధానానికి నిరసనగా వచ్చే నెల 1న సామూహికంగా ఉపాధ్యాయులందరి సెలవు మంజూరు చేయాలని కోరుతూ గిద్ద గ్రామంలో పని చేస్తున్న ఉపాధ్యాయులు మండల విద్యాధికారి యోసెఫ్‌కు వినతి పత్రం అందించారు.

గాంధారి: సెప్టెంబర్ ఒకటిన సామూహిక సెలవు ఇవ్వాలంటూ మంగళవారం వీఆర్వోలు తహసీల్దార్ ఎస్వీ లక్ష్మణ్‌కు వినతి పత్రం ఇచ్చారు. మండల వీఆర్వోల సంఘం అధ్యక్షుడు అహ్మద్, వీఆర్వోలు పాల్గొన్నారు.

ధ్యాన్‌చంద్‌కు నివాళి



రామారెడ్డి: ప్రముఖ క్రీడాకారుడు ధ్యాన్‌చంద్ జయంతిని మంగళవారం గిద్ద స్కూల్‌లో నిర్వహించారు. ఎంఈవో యోసెఫ్ ధ్యాన్‌చంద్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ముందుకు సాగని విచారణ

సదాశివనగర్: మండలంలోని కుప్రియాల్ గ్రామ పంచాయతీలో ఇటీవల పంచాయితీ కమిటీ సభ్యులు తీర్మానం లేకుండా రూ.2లక్షల 27వేల 837 దుర్వినియోగం అయిన కేసు ముందుకు సాగడం లేదు. సర్పంచ్ నిధులు దుర్వినియోగం చేశారని గతంలో ఉప సర్పంచ్‌తో పాటు వార్డు సభ్యులు సైతం జిల్లా పంచాయతీ అధికారికి, ప్రజావాణిలో ఎనిమిది సార్లు ఫిర్యాదు చేశారు. మూడు నెలల క్రితం జిల్లా పంచాయితీ అధికారి ఆదేశాల మేరకు విచారణ నిమిత్తం గ్రామ పంచాయితీ రికార్డులు తీసుకెళ్లారు. అనంతరం నిధులు దుర్వినియోగం అయ్యాయని నిర్ధారించారు. నిధుల రికవరి విషయంలో అధికారులు ఎందుకు పట్టించుకోవడం లేదని ప్రజలు సంశయాన్ని వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయంపై జిల్లా పంచాయితీ అధికారి రాములును 'సాక్షి' సంప్రదించేందుకు ప్రయత్నించగా ఫోన్ లిఫ్ట్ చేయలేదు.

వీల్‌చైర్‌ల పంపిణీ

లింగంపేట: ఎమ్మార్సీ కార్యాలయంలో మంగళవారం దివ్యాంగులకు వీల్‌చైర్లు ఎంపీపీ ఆసియా మోహిద్ పంపిణీ చేశారు. మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన ఆరుగురు చిన్నారులకు ప్రభుత్వం సరఫరా చేసిన వీల్‌చైర్లు అందజేశారు. ఒకరికి ఎమ్మార్ కిట్టు అందజేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ మోతీసింగ్, ఎంపీడీవో శంకర్‌రెడ్డి, జెడ్పీటీసీ శ్రీలత, సర్పంచ్ అఫ్రోజ్, ఎంఈవో రామస్వామి, హెచ్ఎం జవహర్ లాల్‌కుమార్, ఎస్ఎంసీ చైర్మన్ ఇమామ్, ఐకేఆర్‌టీ శ్యామల, సీఆర్పీలు సత్యం, సంగాగౌడ్, సంజీవ్, రాజు పాల్గొన్నారు.



వీల్‌చైర్‌లు పంపిణీ చేస్తున్న ఎంపీపీ

ఇంటర్వ్యూ



పశుపతి, సదాశివనగర్ మండల కోఆర్డినేటర్
అంశం : సాక్షర భారత్ సెంటర్ల నిర్వహణ

రామారెడ్డి:

- మండలంలో ఎంత మంది సాక్షరభారత్ గ్రామ కోఆర్డినేటర్లు పని చేస్తున్నారు?
- మండలంలోని 24 గ్రామపంచాయితీల పరిధిలో 28 మంది గ్రామ కోఆర్డినేటర్లు పని చేస్తున్నారు.
- గ్రామాల్లో సెంటర్ల నిర్వహణ ఎలా ఉంది?
- గ్రామాలలో ఉదయం, సాయంత్రం సెంటర్లను నిర్వహిస్తున్నారు. చదువు రాని వయోజనులను అక్షరాస్యులు చేయడమే లక్ష్యంగా పని చేస్తున్నాం.
- గ్రామాలలో సెంటర్లను తెరవడం లేదన్న ఆరోపణలున్నాయి కదా?
- అలాంటిదేమీ లేదు. గ్రామాలలో ప్రతి రోజు ఉదయం, సాయంత్రం పూట ఖచ్చితంగా సెంటర్లను తెరిచి ఉంచుతున్నారు. ఎవరైనా సెంటర్లను మూసి ఉంచితే చర్యలు తీసుకుంటాం.
- సాక్షరభారత్ పథకం ఇంక ఎప్పటి వరకు కొనసాగుతుంది?
- 2017 మార్చితో పథకం ముగిసింది. ప్రభుత్వం మళ్లీ ఆరు నెలల పాటు పొడిగించింది. సెప్టెంబర్‌లో పథకం ముగుస్తుంది. మళ్లీ పొడిగిస్తారో లేదో తెలియదు.

విద్యార్థులు క్రీడల్లో పాల్గొనాలి

లింగంపేట: మండల కేంద్రంలోని ఎమ్మార్సీ కార్యాలయంలో మంగళవారం ఉన్నత, ప్రాథమికోన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయుల సమావేశం ఏర్పాటు చేసినట్లు ఎంఈవో రామస్వామి తెలిపారు. మండల స్థాయి క్రీడల నిర్వాహణ కోసం పలు అంశాలపై చర్చించినట్లు తెలిపారు. మండలంలోని ఉన్నత, ప్రాథమికోన్నత పాఠశాలల విద్యార్థులు తప్పనిసరిగా క్రీడల్లో పాల్గొనాలని సూచించారు. కబడ్డీ, వాలీబాల్, ఖో–ఖో క్రీడలు నిర్వహిస్తామన్నారు. రెండు రోజుల్లో క్రీడల నిర్వాహణ తేదీలు ప్రకటిస్తామన్నారు.

చెక్కు అందజేత

లింగంపేట: మండల కేంద్రానికి చెందిన ఖాజా బాబాకు మంగళవారం జెడ్పీటీసీ సభ్యురాలు శ్రీలత సీఎం సహాయనిధి చెక్కును పంపిణీ చేశారు. అనారోగ్యంతో పలు ఆసుపత్రుల్లో చికిత్సలు చేయించుకొని ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతుండడంతో నిధికి దరఖాస్తు చేసుకోగా రూ. 32500 మంజూరైనట్లు తెలిపారు. ఎంపీపీ ఆసియామోహిద్, సర్పంచి అఫ్రోజ్, పార్టీ మండల అధ్యక్షుడు ఎల్లమయ్య, క్రిష్టారెడ్డి, శంకర్‌గౌడ్, నారాగౌడ్, నాగులూరి సాయిలు, అశోక్, ఏదుల్, ఫారూక్ తదితరులు పాల్గొన్నారు.

బుధవారం | ఆగస్టు | 30 | 2017 సాక్షి



ప్రయోగానికి ఊతం

- ప్రభుత్వ పాఠశాలల్లో ప్రయోగశాలల నిర్వహణకు కేంద్రం నిధులు
- 'అటల్ థింకరింగ్' ద్వారా ఒక్కో పాఠశాలకు రూ.10 లక్షలు
- నీతి ఆయోగ్ పర్యవేక్షణ • దరఖాస్తుకు ఈనెల 31 చివరి తేది

ప్రభుత్వ పాఠశాలల్లో ప్రయోగశాలల నిర్వహణకు నిధులు కేటాయించడం ద్వారా విద్యార్థుల్లో సైన్స్‌పై మక్కువ పెంచేందుకు కేంద్రప్రభుత్వం అటల్ థింకరింగ్ పథకాన్ని ప్రవేశపెట్టింది. ఈ పథకం ద్వారా అర్హత ఉన్న ఉన్నత పాఠశాలలకు రూ.10 లక్షల నిధులు అందజేయనుంది. నీతిఆయోగ్ పర్యవేక్షణలో పాఠశాలల ఎంపిక ఉంటుంది. ప్రయోగశాలల నిర్వహణకు అనువైన వసతులున్న ఉన్నత పాఠశాలలు ఈనెల 31వ తేదీలోగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చు.

బిచ్కుంద(జుక్కల్) : కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన అటల్ థింకరింగ్ ల్యాబ్ పథకం ప్రభుత్వ విద్యార్థులకు వరం కానుంది. ఈ పథకం ద్వారా పాఠశాలల్లో ల్యాబ్‌ల నిర్వహణ కోసం కేంద్రం రూ.10 లక్షల నిధులు మంజూరు చేయనుంది. రాష్ట్ర ప్రభుత్వ పరిధిలోని ఉన్నత పాఠశాలలు ఈ పథకం కోసం ఈనెల 31వ తేదీలోగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి. గ్రామీణ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు చిన్నప్పటి నుంచే ప్రయోగాలపై ఆసక్తి పెంచాలనే ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం ఈ పథకాన్ని ప్రవేశపెట్టింది. చదువుపై శ్రద్ధ, సైన్స్‌పై మక్కువ, క్రమం తప్పకుండా పాఠశాలకు రావాలనే తపన ఏర్పడేలా విద్యార్థులను తీర్చిదిద్దడానికి ఈ పథకం ఉపయోగపడనుంది. 10 వేల గజాల విస్తీర్ణం కలిగి, అన్ని వసతులున్న పాఠశాలలు ఈ పథకానికి దరఖాస్తు చేసుకోవచ్చు. దరఖాస్తు చేసుకున్న తర్వాత అటల్ థింకరింగ్ ల్యాబ్ పథకం కింద పాఠశాల ఎంపిక కోసం సంబంధిత శాఖా అధికారులు పాఠశాలలను పరిశీలిస్తారు.

ఎంపికైతే రూ.10 లక్షల విలువైన పరికరాలు..

కేంద్రం ప్రభుత్వం సూచించిన నిబంధనల ప్రకారం ఉన్న ప్రభుత్వ ఉన్నత పాఠశాలలకు రూ.10 లక్షల విలువైన ల్యాబ్ పరికరాలు మంజూరు అవుతాయి. 6–10వ తరగతి వరకు సైన్స్ అధ్యయనానికి అవసరమైన ప్రయోగాలను ప్రభుత్వం ఏర్పాటు చేస్తుంది. సొంతంగా ప్రయోగాలు చేయడానికి ప్రయోగశాల పరికరాలు, రసాయనాలు, ముడిసరుకులు అందుబాటులో ఉంటాయి. ఆన్‌లైన్ ద్వారా అందిన దరఖాస్తులను ప్రభుత్వం పరిశీలిస్తుంది. 30 రోజుల్లో కేంద్రం నియమించిన పరిశీలన బృందం పాఠశాలను సందర్శించి ప్రభుత్వం సూచించిన మౌలిక సదుపాయాలు, విశాలమైన పాఠశాల ఆవరణ, సౌకర్యాలను ప్రాథమికంగా పరిశీలిస్తారు. ప్రభుత్వానికి నివేదికలు అందించిన అనంతరం నీతిఆయోగ్ అధికారులు మరోసారి పాఠశాలను పరిశీలించి 20 రోజుల తర్వాత పాఠశాల ఎంపిక సమాచారం అందిస్తారు.

దరఖాస్తు విధానం...

డబ్ల్యూడబ్ల్యూడబ్ల్యూ.ఎన్ఐటీఐ.జీఓవీ.ఇన్ (www.niti.gov.in) అనే వెబ్‌సైట్ ఓపెన్ చేసిన తర్వాత అటల్ ఇన్నోవేషన్ మిషన్ సైట్‌లో అటల్ థింకరింగ్ ల్యాబ్ ఆప్షన్ క్లిక్ చేయాలి. మరో పేజీలో కింది భాగంలో అప్లయ్ ఆన్‌లైన్ అని ఎర్ర రంగులో ఉంటుంది. క్లిక్ చేసిన అనంతరం దరఖాస్తు ఫారం వివరాలు ఉంటాయి. ఈనెల 31వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవడానికి అవకాశం ఉంది.

పథకంపై అవగాహన లేదు..



కేంద్ర ప్రభుత్వం ఇలాంటి ప్రయోగశాలలను ఏర్పాటు చేస్తే పాఠశాలలు బలోపేతంతో పాటు విద్యార్థులకు ప్రయోజనం చేకూరుతుంది. ఈ పథకం ఉన్నట్లు తెలియదు. పై అధికారులు అవగాహన కల్పించలేదు. పాఠశాలలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటే బాగుంటుంది.

– బాబూరావు, ఎంఈవో, బిచ్కుంద

సీపీఎస్ పెన్షన్ టెన్షన్

- సీపీఎస్‌ను వ్యతిరేకిస్తున్న ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులు
- నిరసన తెలిపేందుకు సెప్టెంబర్ 1న సామూహిక సెలవులు
- పాత పెన్షన్ విధానం కోసం డిమాండ్
- మండల కేంద్రాల్లో నిరసన కార్యక్రమాలకు పిలుపు

"సీపీఎస్ వద్దు.. పాత పెన్షన్ విధానాన్నే కొనసాగించాలి".. అనే డిమాండ్‌తో ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలు సామూహిక సెలవు ద్వారా నిరసన తెలిపేందుకు సిద్ధమయ్యాయి. కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం (సీపీఎస్)ను రద్దు చేసి పాత పెన్షన్ విధానం అమలు చేయాలని ఉద్యోగులు, ఉపాధ్యాయులు కోరుతున్నారు. ఈ మేరకు వారి డిమాండ్ సాధనకు సెప్టెంబర్ 1వ తేదీన సామూహిక సెలవు పెట్టి, నిరసన కార్యక్రమాలు చేపట్టేందుకు నిర్ణయించారు. జిల్లాలో ఇప్పటికే ఉద్యోగులు, ఉపాధ్యాయులు తమ పైస్థాయి అధికారులకు సెలవుపత్రాలు అందజేశారు. ఒకేసారి వేలాదిమంది ఉద్యోగులు సెలవు పెడుతుండడంతో ఈ అంశం ప్రధాన చర్చనీయాంశంగా మారింది. ఈ నేపథ్యంలో సీపీఎస్ అంటే ఏమిటి..? ఉద్యోగులు ఎందుకు ఈ విధానాన్ని వ్యతిరేకిస్తున్నారు.. అనే అంశంపై 'సాక్షి' ప్రత్యేక కథనం..

దోమకొండ (కామారెడ్డి)/రామారెడ్డి (ఎల్లారెడ్డి)/నిజామాబాద్ అర్బన్ :

ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో సీపీఎస్ ఉద్యోగులు సీపీఎస్ (కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం) రద్దు చేయాలనే డిమాండ్‌తో సెప్టెంబర్ 1వ తేదీన సామూహిక సెలవు తీసుకోవాలని నిర్ణయించారు. దీంతో సీపీఎస్ రద్దుకు మరో ఉద్యమం తెరలేచింది. సీపీఎస్‌ను రద్దుచేసి, పాత పెన్షన్ విధానం అమలు చేయలని వారు కోరుతున్నారు. ఇందులో భాగంగా ఉద్యోగులు, ఉపాధ్యాయులు మూకుమ్మడిగా మాస్ క్యాజ్‌వల్ లీవ్ (సీఎల్) పెట్టి మండల కేంద్రాల్లో నిరసన కార్యక్రమాలు చేపట్టాలని సంఘం నాయకులు సూచించారు. జిల్లాలో ఇప్పటికే పలువురు ఉద్యోగులు, ఉపాధ్యాయులు పై స్థాయి అధికారులకు సెలవు పత్రాలను అందజేయగా, ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలు ఈ ఆందోళనకు మద్దతు పలికాయి.

సీపీఎస్‌తో ఇబ్బంది..



సీపీఎస్ విధానంతో ఉద్యోగులకు ఇబ్బందులు తలెత్తుతాయి. రిటైర్మెంట్ తర్వాత వారికి చాలా సమస్యలు, ఇబ్బందులు ఉంటాయి. నెలనెలా చేతికి డబ్బులు వచ్చే పరిస్థితి ఉండదు.

– సురేష్, సీపీఎస్ ఎంప్లాయిూస్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి, కామారెడ్డి

సీపీఎస్‌తో అయోమయం..



సీపీఎస్ విధానం అంతా గందరగోళంగా ఉంది. ఉద్యోగులకు రిటైర్మెంట్ తర్వాత నెలనెలా డబ్బులు రాకుంటే పరిస్థితి కష్టంగా ఉంటుంది.

– దుబాషి మాణిక్యం, వీఆర్‌వోల సంఘం డివిజన్ అధ్యక్షుడు, కామారెడ్డి

రద్దు చేసేవరకు ఆందోళన..



ప్రభుత్వం సీపీఎస్ విధానం రద్దు చేసేవరకు ఆందోళనలు కొనసాగిస్తాం. ఈ విధానంతో ఉద్యోగులకు నష్టం వాటిల్లే అవకాశం ఉంది. పాత పెన్షన్ విధానం అమలు చేయాలి.

– ఎల్లారెడ్డి, సీపీఎస్ ఎంప్లాయీస్ యూనియన్ జిల్లా కార్యదర్శి

సీపీఎస్‌లో శ్రమదోపిడీ..



సీపీఎస్ విధానంలో ఉద్యోగి శ్రమ దోపిడీకి గురవుతున్నాడు. పదవీ విరమణ అనంతరం వృద్ధాప్యంలో భరోసా ఉండదు. పెన్షన్ ప్రతి ఉద్యోగి హక్కు. పాత పెన్షన్ విధానాన్నే కొనసాగించాలి.

– బాల్‌రాజ్, పీఆర్‌టీయూ నాయకుడు, ఎల్లారెడ్డి

పాతవిధానం కొనసాగించాలి..



సీపీఎస్ విధానంలో ఉద్యోగుల భద్రతకు భరోసా ఉండదు. పాత పెన్షన్ విధానంతోనే ఉద్యోగులకు భరోసా ఉంటుంది. పాత విధానాన్నే కొనసాగించాలి.

– బాలయ్య, హెచ్‌ఎం, ఇసన్నపల్లి

పాత పెన్షన్ విధానం..

పాత పెన్షన్ విధానంలో ఉద్యోగ విరమణ రోజున తీసుకునే వేతనాన్ని పరిగణలోకి తీసుకుని జీవితాంతం పెన్షన్ చెల్లిస్తారు. పెన్షన్ దారుడు మరణిస్తే అతడిపై ఆధారపడిన కుటుంబసభ్యులకు పెన్షన్ చెల్లించే అవకాశం పాత విధానంలో ఉంది. పాత పెన్షన్ విధానంలో ఉద్యోగ విరమణ అనంతనం ఉద్యోగికి గరిష్టంగా రూ.12లక్షల వరకు గ్రాట్యుటీ చెల్లిస్తారు. సీపీఎస్ విధానంలో గ్రాట్యుటీ వర్తించదు. పాత పెన్షన్ విధానంలో ఉన్న ఉద్యోగులకు గృహ నిర్మాణం, వైద్యఖర్చులు, పిల్లల చదువులకు పీఎఫ్ ఖాతా నుంచి మూడింట రెండింతలు తీసుకునే అవకాశం ఉంది. అయితే ఈ విధానంతో ప్రభుత్వానికి ఆర్థికంగా భారమని భావించిన కేంద్ర ప్రభుత్వం సాధారణ పెన్షన్‌కు స్వస్తి పలికి, 2004, సెప్టెంబర్ 1నుంచి సీపీఎస్‌ను తెరపైకి తెచ్చింది. ఉద్యోగులు, ఉపాధ్యాయులు పాత పెన్షన్ విధానాన్నే కొనసాగించాలని డిమాండ్ చేస్తున్నారు.

సీపీఎస్‌పై వ్యతిరేకతకు కారణం..

సీపీఎస్ విధానంలో ఉద్యోగుల జీతం నుంచి ప్రతినెలా పది శాతం కోత విధించి మళ్లీ అంతే మొత్తాన్ని ప్రభుత్వం మ్యాచింగ్ గ్రాంట్‌గా సమకూర్చి ఏడాది చివరలో ఉద్యోగుల సీపీఎస్ ఖాతాల్లో జమచేస్తుంది. ఇలా జమ చేసిన మొత్తం సొమ్ములో 60 శాతం ఉద్యోగ విరమణ అనంతరం చెల్లిస్తారు. మిగిలిన 40 శాతం ఎల్ఐసీ లాంటి బీమా కంపెనీల్లో, ఇతర కార్పొరేట్ సంస్థల్లో జమ చేస్తారు. ఆ సంస్థలు ఈ మొత్తాన్ని షేర్ మార్కెట్‌లో పెట్టుబడి పెట్టి లాభనష్టాలకు అనుగుణంగా ఉద్యోగ విరమణ అనంతరం వాటిని పెన్షన్‌ల రూపంలో ఉద్యోగులకు చెల్లిస్తాయి. కానీ సీపీఎస్ విధానంలో ఉద్యోగి సర్వీస్‌లో చేరగానే అతడికి పర్మినెంట్ అకౌంట్ నెంబర్(ప్రాన్) కేటాయిస్తారు. ఈ ఖాతా నిర్వహణ ముంబయి కేంద్రంగా పనిచేసే ఎస్ఎల్‌డీఎల్ అనే సంస్థ నిర్వహిస్తుంది. అందువల్ల ఉద్యోగులు ఎలాంటి సమస్యలు వచ్చినా ముంబయి వెళ్లి నివృత్తి చేసుకోవాల్సి ఉంటుంది. ఇది ఉద్యోగులకు ఇబ్బందిగా మారుతుంది. అంతేకాకుండా తమ వేతనంలో కోత విధించిన 10శాతం డబ్బులు తమ ఖాతాల్లో జమ అవుతున్నాయా లేదా అనే విషయంపై ఉద్యోగులకు ఎలాంటి సమాచారం అందడం లేదు. దీంతో ఉద్యోగులు సీపీఎస్ విధానంపై అనుమానాలను వ్యక్తం చేస్తున్నారు.

నిరసనకు టీటీజేఏసీ మద్దతు



మాట్లాడుతున్న టీటీజేఏసీ జిల్లా కన్వీనర్ కమలాకర్‌రావు

నిజామాబాద్‌అర్బన్ : సెప్టెంబర్ 1న సీపీఎస్‌కు నిరసనగా ఉద్యోగుల సామూహిక సెలవుకు టీటీజేఏసీ సంపూర్ణ మద్దతు ప్రకటించినట్లు టీటీజేఏసీ జిల్లా కన్వీనర్ బీరెల్లి కమలాకర్‌రావు పేర్కొన్నారు. మంగళవారం పీఆర్‌టీయూ జిల్లా కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సీపీఎస్ అమలులోకి వచ్చిన సెప్టెంబర్ 1న టీచర్లందరూ సామూహిక సెలవు పెట్టడం సమంజసమేనని, టీటీజేఏసీ ఈ నిరసనకు పూర్తి మద్దతు తెలుపుతుందన్నారు. పాతపెన్షన్ విధానం అమలుచేయాలని డిమాండ్ చేశారు. పీఆర్‌టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి మోహన్‌రెడ్డి, ప్రధానోపాధ్యాయుల సంఘం జిల్లా అధ్యక్షుడు రాజుగంగారెడ్డి, కృపాల్ సింగ్, వినోద్, సాయరెడ్డి, సుదర్శన్, ప్రవీన్‌కుమార్, స్వామి నాయక్, సురేష్‌రెడ్డి, ఆశోక్‌కుమార్, సుశీల్‌కుమార్ పాల్గొన్నారు.


నేడు కలెక్టరేట్ వద్ద ధర్నా..

సుభాష్‌నగర్(నిజామాబాద్ అర్బన్): సీపీఎస్‌ను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ బుధవారం జిల్లాకేంద్రంలోని కలెక్టరేట్ వద్ద తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం ఆధ్వర్యంలో ధర్నా చేస్తున్నట్లు సంఘం జిల్లా అధ్యక్షుడు బాబూరాం మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉద్యోగులకు పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. జిల్లాలోని అన్ని శాఖల గెజిటెడ్ ఉద్యోగులు ధర్నాకు హాజరై విజయవంతం చేయాలని ఆయన కోరారు.

రెండు జేఏసీలుగా ఉపాధ్యాయ సంఘాలు..

నిజామాబాద్ అర్బన్ : సీపీఎస్ నిరసనలో భాగంగా ఉపాధ్యాయ సంఘాలు రెండు జేఏసీలుగా ఏర్పాటయ్యాయి. టీటీజేఏసీలో ప్రధాన సంఘం పీఆర్‌టీయూతో పాటు తపస్, గెజిటెడ్, ఉపాధ్యాయ, పండిత్ పరిషత్, ఎస్సీ, ఎస్టీ సంఘాలతో పాటు 21 యూనియన్లు ఉన్నాయి. జాక్టోలో 13 ఉపాధ్యాయ సంఘాలు ఉన్నాయి. ఆయా జేఏసీలు నిరసనలు కొనసాగిస్తున్నాయి. జాక్టో వారు సామూహిక సెలవులు పెట్టాలని గత నెల రోజులుగా నిరసనలు సాగిస్తే, టీటీ జేఏసీ కూడా నల్లబ్యాడ్జీలతో నిరసన తెలపాలని తొలుత భావించారు. ఆ నిర్ణయం మార్చుకొని సామూహిక సెలవులు పెడుతామంటూ మంగళవారం ప్రకటించారు. జిల్లాలో 6,500 మంది ఉపాధ్యాయులు ఉండగా, 90 శాతం మంది సెలవుపై వెళ్లే అవకాశం ఉంది.

సెలవుతో నిరసన..



నిజామాబాద్ అర్బన్ : సీపీఎస్ నిరసనలో భాగంగా సెప్టెంబర్ 1న సామూహిక సెలవులు పెట్టాలని నిర్ణయించాం. ఇదివరకే ఆయా పాఠశాలల్లో ఉపాధ్యాయులతో కలిసి నిరసన తెలిపాం.

– మోహన్‌రెడ్డి, పీఆర్‌టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి

రాష్ట్ర ప్రభుత్వానిదే బాధ్యత



నిజామాబాద్ అర్బన్ : రాష్ట్ర ప్రభుత్వం సీపీఎస్‌ను రద్దు చేయాలి. ఉపాధ్యాయులు, ఉద్యోగులు నిరసనలు చేస్తున్నా ప్రభుత్వాలు స్పందించడం లేదు. సెప్టెంబర్ 1న సామూహిక సెలవు విజయవంతం చేస్తాం.

– సురేష్, టీపీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు

సీపీఎస్‌తో నష్టం..



నిజామాబాద్ అర్బన్ : సీపీఎస్ విధానంతో ఉపాధ్యాయులకు ఎంతో నష్టం కలుగుతుంది. ప్రభుత్వం పునరాలోచించాలి.

– వినోద్‌కుమార్, బీసీ ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షుడు


విఘ్నరాజం.. విభిన్న రూపం..

గణేశ్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా నిజామాబాద్ నగరంలో కొలువుదీరిన గణనాథుడి విగ్రహాలు భక్తులను విశేషంగా ఆకట్టుకుంటున్నాయి. విభిన్న రూపాల్లో కొలువైన లంబోదరుడిని చూసేందుకు జనాలు తరలి వస్తున్నారు. చెట్లను నరకకుండా గణనాథుడు అడ్డుకున్నట్లు, పార్వతి ఒడిలో ఆడుతున్నట్లు, బాహుబలి అవతారంలో, బాల కృష్ణుడి రూపంలో గణనాథుడు భక్తులకు దర్శనమిస్తున్నాడు.


– సాక్షి ఫొటోగ్రాఫర్, నిజామాబాద్



కోటగల్లిలో.. బాహుబలి అవతారంలో..



కసాబ్‌గల్లిలో.. చెట్టును నరకవద్దంటూ..



జెండాగల్లిలో.. తల్లి పార్వతి ఒడిలో ఆడుకుంటూ..

చంద్రశేఖర్ నగర్ కాలనీలో కాణిపాకం గణేశుడి రూపంలో..







పెద్ద రాంమందిర్ వద్ద చిన్ని కృష్ణుడి అవతారంలో..



ముదిరాజ్ వీధిలో.. గొడుగు పట్టుకుని..



గౌతంనగర్‌లో.. కండల వినాయకుడు



వర్ని చౌరస్తాలో కొబ్బరికాయలతో..